ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు fb.com/vaartha
PUBLISHED FROM KURNOOL VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, , KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-11-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 288, పేజీలు : 8+4 వెల : 6.50

ఇక ఎల్‌పిజి సిలిండర్లకు క్యూఆర్ కోడ్
కువైట్‌లో ఏడుగురికి సామూహిక మరణశిక్ష 5లో

# 'నవరత్న' సంక్షేమం నిరంతరం

## ● ఖర్చుకు వెనుకంజ వేసేది లేదు.. ● పట్టణాల్లో తక్కువ ధరకు ఇళ్లు ● మూడు కేటగిరీల్లో ప్లాట్ల కేటాయింపు ● రైతులకు తోడుగా ఆర్బీకేలు: సిఎం జగన్



**విజయవాడ.నవంబరు17, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు విషయంలో ఆర్థికంగా ఎంతటి వ్యయాన్ని చేయడానికైనా ప్రభుత్వం వెనకడుగు వేయదని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.నవరత్నాల పథకాల పరిధిలోని అన్ని సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా జరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సూచించారు. ప్రయోజనంకోసం అర్జీలు దాఖలు చేసుకున్న వారికి అర్హత ఉంటే నిర్దిష్ట వ్యవధిలో లబ్దికలిగించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలోను రైతులకు అంతంత దగ్గరగా ఈ వ్యవస్థ ఉంటూ విత్తనం వేసే దగ్గర నుంచి పంటను అమ్ముకునేంత వరకు ప్రతి అడుగులోను రైతులకు తోడుగా ఉండే విధంగా ఆర్బీకెలు తీర్చిదిద్దబడ్డాయన్నారు.

ప్రస్తుతం అన్ని గ్రామాల్లోను రైతు భరోసా కేంద్రాలన్ని పని చేస్తున్నాయన్నారు.రైతులందరికి శాశ్వతంగా ఆర్డీకెల ద్వారా ప్రయోజనం కలిగే ఈ విధంగా వాటి నిర్వహణ కోసం సొంత భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు.ఈ నిర్మాణాలు నిర్దిష్టవ్యవధిలో పూర్తయ్యే విధంగా ఒక ప్రణాళికను అనుసరించి చేపడుతున్నట్లు వివరించారు.రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు. సూచనలు ఇస్తునే ఆర్డీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు. విత్తనాల దగ్గరనుంచి పురుగు మందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు.నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు.అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత్తనంగాని, ఎరువుగాని,పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి,గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు.తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు.ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయసహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు.ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు, సాగునుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు.ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ≫2

# అన్నీ తీరుస్తాం

## ఆందోళన వద్దు : ఉద్యోగులకు సూచించిన మంత్రి బొత్స

## ఉద్యోగులను రాజకీయాలకు వాడుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదు : సజ్జల

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వానికి ఉద్యోగులంటే క్రియాశీలక బాధ్యత ఉందని విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఉద్యోగుల సమస్యలన్నింటిని ప్రయత్నించే దిశలో ప్రభుత్వం ముందడుగులు వేస్తోందన్నారు. ఇదే సందర్భంలో వారి సమస్యలకన్నా రాష్ట్రంలోని కోట్ల మంది ప్రజల సమస్యలే ముఖ్యమన్నారు. సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతాంశాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారుగా చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారన్నారు.ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారుల సజ్జల రామకృష్ణారెడ్డి ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఉద్యోగులకు జీతాల రూపంలో ప్రభుత్వం రూ.80వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. పీఆర్సీ వల్ల ఉద్యోగులకు నష్టం జరిగిందంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు. ఉద్యోగుల సమస్యలు ఎప్పుడూ ఉంటాయన్నారు. వారికి తీరే కోరికలు ఉంటే మంచిదని వ్యాఖ్యానించారు. ఉద్యోగుల సమస్య లను ఆర్థికంశాలకు లోబడి పరిష్కరిస్తాం దన్నారు.12వ పీఆర్సీ వేయమని కోరడం తప్పు లేదన్నారు. ఉద్యోగుల సమస్యలన్నింటిని సీఎం జగన్ సానుకూల రీతిలో తీసుకుంటారన్నారు. అయితే ప్రభుత్వాన్ని అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవడానికి, పరిష్కారం చేయడానికి అవకాశం ఇవ్వాలన్నారు. ఉద్యోగులు కొన్ని అంశాలపై కోర్టులకు వెళ్లటంవలన ప్రభుత్వానికి ≫2



రోడ్డు షోలో మాట్లాడుతున్న మాజీ సిఎం చంద్రబాబునాయుడు

# సంపద సృష్టించే పార్టీ 'తెలుగుదేశ'మే

## ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసింది నేనే..... కానీ అది కనుమరుగైంది

## 'బాదుడేబాదుడు' రోడ్ షో కార్యక్రమంలో మాజీ సిఎం చంద్రబాబు

**ఆదోనిలీగల్ / ఎమ్మిగనూర్ నవంబరు17, ప్రభాత వార్త ;** సంపదను సృష్టించేపార్టీ తెలుగుదేశం పార్టీయేనని, నాకు డబ్బు సంపాదించేమార్గం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంబాగాతెలుసునని టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. 'బాదుడేబాదుడు' కార్యక్రమంలో భాగంగా ఆదోని, ఎమ్మిగనూర్ రోడ్ షో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గురువారం పట్టణంలోని చేకూరి ఫంక్షన్‌హాల్‌లో ఉదయం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సంప్రదించారు. నియోజకవర్గ ఇన్‌చార్జిలు కె.మీనాక్షినాయుడు, జయనాగేశ్వరరెడ్డి, తిక్కారెడ్డి, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు బాబు వెంట ఉన్నారన్నారు. స్థానిక పోలీస్ కంట్రోల్ రూం (వైజీఆర్ సర్కిల్)నందు భారీ జన సందోహం మధ్యలో చంద్రబాబునాయుడు ప్రసంగించారు. ఆదోనిలో భారీగా కర్నాటక మద్యం, ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని విమర్శించారు. అధికార పార్టి నేతలు ఇంత అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఆదోని అన్ని విధాలుగా వెనకబడి ఉందని వైఎస్సార్సీ పాలనలో ప్రజలకు కష్టాలు అధికమయ్యాయన్నారు. డీజిల్, పెట్రోల్, నిత్యావసర ధరలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. అలాగే ఆస్తి పన్ను,నీటి పన్నులతో పాటు చెత్తపై కూడా పన్నులు విధించే ఇలాంటి చెత్త సిఎంతో ప్రజలు విసుగు చెందారన్నారు.

హైదరాబాద్‌లో ఐటీరంగాన్ని అభివృద్ధి చేసింది తానేనని, అలాంటి ఐటీరంగంలో ఎందరికో ఉపాధి లభించిందన్నారు. యువత ఉపాధి లేక కష్టాలు పడుతున్నారన్నారు. వైఎస్సార్సీ పాలన గుండాలు, రౌడీల పాలనగా మారిందని, ≫2

# జనసేనతో కలిసి పోటీ

## ◆ టిడిపితో పొత్తు ఉండదు.. ◆ జనసేన ఆ పార్టీతో కలవదు.. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ (జెఎస్పీ)తో కలిసే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని బిజెపి ఎపి అధ్యక్షుడు సోము వీర్రాజు స్పష్టం చేసారు.తెలుగుదేశం వారసత్వపు పార్టీ అని,టిడిపితో తాము కలిసి మున్ముందుకు వెళ్లే ప్రసక్తే లేదన్నారు.పవన్ తమతో ఉంటారని తమ పార్టీ అధిష్టానం తెల్చిచెప్పిందని వివరించారు.ఆ మేరకు మీడియాతో ఆయన మాట్లాడారు.ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు, అభ్యంతరాలకు తావులేదని స్పష్టంచేసారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు గతనెల నుంచి విశాఖ కేంద్రంగా కొనసాగుతుంది. జోరున వాన కురుస్తున్నా ఆ నగరంలో గత నెల15 విశాఖ గర్జన జరిగింది.ఈ గర్జనపై ఆయా రాజకీయ పార్టీలు బిన్న భాష్యాలు చెప్పినా, అధికార పార్టీ కార్యక్రమం విజయవంతమైనట్లు సంతోషాన్ని వ్యక్తం చేసింది.అదే రోజు రాత్రి జనసేన కార్యకర్తలు విశాఖ విమానాశ్రయంకు వస్తున్న అధికారపార్టీనేతలు.మంత్రుల వాహనాలపై దాడులు చేసారు. మంత్రి రోజా స్వల్పంగా గాయపడ్డారు. వీరంతా గర్జనలో తమ నాయకునిపై వైకాంగ్రెస్ నాయకులు విమర్శలు చేసారు.

ఆ సందర్భంలో పోలీసులు జనసేనాని పవన్‌ను తమ అదుపులోకి తీసుకుని ఓహోటల్ తరలించారు. ఇది పెద్దవివాదంగా మారింది.అధికార పార్టీ నేతలపై జరిగిన దాడిలో జెఎస్పీ కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేసారు.న్యాయస్థానం జోక్యంతో ఈ కేసుల పరిధిలో నిందితులకు బెయిల్ మంజూరైంది. కొన్ని సెక్షన్లలో మార్పులు జరిగాయి. ఆ తరువాత జెఎస్పీ నేత జనవాణి కార్యక్రమాన్ని రద్దు చేసుకున్న పరిస్థితి.ఆయన విశాఖ నుంచి విజయవాడ వచ్చి నోవాటెల్‌లో బస చేసిన సందర్భంలో టిడిపి నేత చంద్రబాబు ఆయనను కలిసారు.ఉభయ నాయకులు రాజకీయ పొత్తులు ఎలా ఉన్నా,అధికార పార్టీపై కలిసి పోరాటం చేస్తామని ప్రకటించారు.ఈ ప్రకటనలో ఏపీ రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది.

నిజానికి ఈ ప్రకటను ముందే విశాఖ పరిణామాలపై పవన్ బిజెపినేత సోము వీర్రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, సత్యకుమార్‌లు తీవ్రంగానే స్పందించారు. వీర్రాజు పవన్‌ను నేరుగా కలిసి ఆయనను పరామర్శిం చారు. ఇది జరిగిన తరువాత కుడా మంగళగిరి జెఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో తన మిత్రపార్టీపై విమర్శలు చేసారు.మోడీ అంటే గౌరవం ఉందంటునే బిజెపి వ్యవహారంలో ఆలోచన చేస్తామన్నట్లు అన్యాపదేశంగా మాట్లాడారు.అయితే పవన్ విశాఖలో ఇటీవల ప్రధాని పర్యటనల్లో భాగంగా ఆయనను విశాఖలో కలిసి 20 నిమిషాలకు పైగా జరిగిన ఈ సమావేశంలో పవన్ వ్యవహారసరళిపై ప్రధాని మోడీ పలు సూచనలు చేసినట్లు సమాచారం.తమ పార్టీ అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా అడుగులు వేస్తోందని మోడీ పవన్ సూటిగా ≫2




# తొలి ప్రైవేటు రాకెట్ నేడు ప్రయోగం

## 'షార్'లో అంతా సిద్ధం

**శ్రీహరికోట (తడ), నవంబరు 17 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్‌కు శుక్రవారం ఒక కీలక మలుపు. ఆరు దశాబ్దాల పరిశోధనా యజ్ఞంలో పూర్తిస్థాయిలో ప్రైవేటు వారు ఒక రాకెట్‌ను తయారు చేసి ప్రయోగిస్తున్నారు. ప్రపంచంలో మేటి ప్రైవేటు సంస్థలు స్పేస్‌ఎక్స్ తదితర అంతరిక్ష పరిశోధన దిగ్గజాల సరసన మన స్కై రూట్ చేరనుంది. ఎక్కడికక్కడ విద్యార్థులు అంతరిక్ష పరిశోధన పాఠాలు నేర్చుకొని రాకెట్ల తయారీకి ముందుకు రావడం తథ్యమని శాస్త్రవేత్తలే అంటున్నారు. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి విక్రమ్-ఎస్ పేరుతో భారతీయ మొట్టమొదటి ప్రైవేటు రాకెట్ అంతరిక్షానికి దూసుకెళ్లనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ≫2



# మంత్రి ఉషాశ్రీచరణ్‌కు నాన్‌బెయిలబుల్ వారంట్

**అనంతపురం, నవంబరు 17 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి ఉషాశ్రీ చరణ్‌పై కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ కోర్టు బుధవారం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఇందులో భాగంగా వివరాల్లో వెళ్లే 2017లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ర్యాలీ నిర్వహించడంతోపాటు నియమావలి ఉల్లంఘన కింద బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్‌లో అప్పటి తహశీల్దారు డివి సుబ్రహ్మణ్యంఫిర్యాదు చేయడంతో పోలీసులు సెక్షన్ 188 కింద కేసు నమోదు చేశారు. విచారణకు పదే పదే గైర్హాజరు కావడంతో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు తెలిసింది

# ● లిక్కర్ కుంభకోణం శరత్, బినయ్‌కి మరో 4 రోజులు కస్టడీ

## బుచ్చిబాబు, అరుళ్‌పిళ్లైనికూడా విచారణ జరుపుతాం: సిబిఐ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు17:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో శరత్ చంద్రారెడ్డి, వినయ్‌బాబులకు ఈడీ కస్టడీ గడువును మరో నాలుగు రోజులకు పొడిగిస్తూ సిబిఐ స్పెషల్‌కోర్టు తీర్పు ఇచ్చింది. శరత్ చంద్రారెడ్డి, బినయ్‌బాబు ఇన్వెస్టిగేషన్‌కి సహకరించట్లేదని, మరో వారం పాటు కస్టడీకి ఇవ్వాలని ఈడీ వాదనలు వినిపించింది. విచారణ సందర్భంగా అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయని ఈడీ తరఫు లాయర్ వెల్లడించారు. బినయ్‌బాబు విచారణలో వెల్లడైన విషయాలు ఆధారంగా కొన్ని సోదాలు నిర్వహించి, కొన్ని డిజిటల్ ఆధారాలు సేకరించినట్లు ఈడీ కోర్టుకు తెలిపింది. సేకరించిన ఆధారాల ద్వారా తదుపరి విచారణ కోసం శరత్ చంద్రారెడ్డి,బినయ్‌బాబు కస్టడీకి పొడిగించాలని కోరింది. ఈడీ దర్యాప్తునకు శరత్ చంద్రారెడ్డి సహకరించడం లేదని కోర్టుకు ఈడీ తెలిపింది. అదే కేసులో బుచ్చిబాబు,అరుణ్ పిళ్లైలనుకూడా విచారించాల్సిన అవసరంఉందని పేర్కొంది. వీరి ద్వారా మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని కోర్టుకి విన్నవించింది. శుక్రవారంనాడు విచారణకు రావాలని వారికి సమన్లు ఇచ్చామని కోర్టుకు వివరించారు. బుచ్చిబాబు, అరుణ్ పిళ్లై ఇచ్చే స్టేట్మెంట్ ఆధారంగా కేసులో అనేక విషయాలు బయటు వచ్చే అవకాశం ఉందని, ఈ సమయంలో ఇద్దరికీ బెయిల్ ఇస్తే వారిని ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు.

శరత్ చంద్రారెడ్డి తరఫు లాయర్ వాదనలు వినిపిస్తూ,, 'కస్టడీలో ఎలాంటి విషయాలు ఈడీకి దొరకలేదు. కావాల్సిన సమాచారం మొత్తం ఈడీకి ఇప్పటికే శరత్ చంద్రారెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లోని శరత్ కార్యాలయంలో సోదాలు నిర్వహించినా ఏమీ దొరకలేదు. శరత్ చంద్రారెడ్డికి సంబంధించిన కంపెనీ ఉద్యోగులను కూడా ఈడీ అధికారులు వేధిస్తున్నారు. రెండు ≫2





మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

## ప్రత్యేక హోదా విభజన హామీల కోసం

# 26న ఢిల్లీలో ధర్నా

### డిసెంబర్ 5న జగనన్న ఇళ్లపై రాష్ట్ర వ్యాప్త ధర్నాలు

### 9న స్టీలు ప్లాంట్ కోసం పాదయాత్ర

### 12న రైతాంగ సమస్యలపై నిరసనలు

**విజయవాడ, నవంబరు 16, ప్రభాతవార్త :** రాష్ట్రానికి ప్రజలకు అడుగడుగునా నిర్లక్ష్యం, ప్రత్యేక హోదా, విభజన అంశాలు అమలు చేయకుండా మోడీ చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ 26న ఢిల్లీలో ఏపి ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో జరుగనున్న ధర్నాకు సిపిఐ తరపున సంపూర్ణ మద్దతిస్తున్నామని, ప్రత్యక్షంగా పాల్గొంటామని, ఈ ధర్నాకు సిపిఐ జాతీయ నేతలను ఆహ్వానిస్తామని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వెల్లడించారు. విజయవాడ దాసరి భవన్‌లో బుధవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులతో కలిసి ఆయన విలేకరుల నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పదేపదే రాష్ట్రానికి మోసం చేస్తోందని, దీనిని వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీలు, మేధావులు, విద్యార్థి, ప్రజా నేతలు అందరు స్పందిస్తూ ఢిల్లీకి తరలిరావాలని కోరారు. ఇటీవల ప్రధాని మోడీ రాష్ట్రానికి వస్తే, సిఎం జగన్ వైఎస్సార్సీ ప్రభుత్వం మోడీకి రెడ్ కార్పెట్ వేసి విశాఖలో మూడులక్షల మందితో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసిం దన్నారు. ఆ సభలో రాష్ట్రానికి సంబంధించిన ఏ ఒక్క అంశంపైన మోడీ స్పష్టత ఇవ్వలేదన్నారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన జరుగుతుంటే దానిపై సిఎం జగన్ గాని, మోడీ గాని సభావేదికగా ఎలాంటి హామీ ఇవ్వలేదన్నారు.కడప స్టీలు ఫ్యాక్టరికి సిఎం జగన్ ముచ్చటగా మూడోసారి భూమి పూజ చేసినా ఒక అంగుళం ముందుకు జరగలేదని, దీనిని నిరసిస్తూ డిసెంబర్ 9 నుండి అయిదు రోజుల పాటు స్టీలుప్లాంటు భూమి పూజ ప్రాంతం నుండి కడప కలెక్టరేట్ వరకు పాదయాత్రలో సిపిఐ రాష్ట్ర స్థానిక నాయకత్వం పాల్గొంటుందన్నారు. ప్రభుత్వం జగనన్నకాలనీలు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చిం దని, ఇళ్లకు స్థలాలు ఇచ్చేటపుడు తాము రెండు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తే, ఆ ఇళ్లను ప్రభుత్వమే కట్టిస్తుందని ప్రకటించి, ఇవాళ లబ్దిదారులే కట్టుకోవాలని నిబంధనలు విధించడంతో జగనన్న కాలనీలు పునాదులకే పరిమితమయ్యాయన్నారు.అనంతపురంలో గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి సమీక్ష సమయంలో సాక్షాతు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, అధికారులు సైతం ఇసుక కొరత ఉందని కట్టుకున్న వారికి బిల్లుల జాప్యం జరుగుతోందనంటూ వాపోయారని చెప్పారు. ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలసి సిపిఐ సమావేశంలో చర్చించామన్నారు. అందుకు డిసెంబర్ 5న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు చేపట్టామన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు పంట నష్టపోతే, భీమా సౌకర్యం కల్పిస్తామని సిఎం జగన్ గతంలో ఇచ్చిన హామీ మేరకు లక్షలాది రైతులు దరఖాస్తు చేసుకుంటే వాటిని నిలిపేశారని, డిసెంబర్ 12న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాకు పిలుపునిచ్చామని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# భారత్‌కు జి20 పగ్గాలు

ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని వెంటనే ముగించాలని రష్యాకు విజ్ఞప్తి చేశారు. 'అణు బెదిరింపులు ఏమాత్రం ఆమోదయోగ్యంకాదు. చర్చల ద్వారా సంక్షోభాన్ని పరిష్కరించుకోవాలి. ఇది యుద్ధాల యుగం కాదు అని ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్‌లో షాంఘై కో ఆపరేషన్ సదస్సుకు హాజరైన సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోడీ సమావేశమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో 'ఇది యుద్ధాల యుగం కాదని' పుతిన్‌కు మోడీ సూచించారు. యుద్ధాన్ని ముగించేందుకు తమవంతు కృషి చేస్తామని మోడీకి పుతిన్ హామీ ఇచ్చారు. మోడీ సూచనను ఆ సందర్భంగా పాశ్చాత్య మీడియా ప్రముఖంగా ప్రస్తావించడం గమనార్హం.

జి 20 సదస్సులో ప్రధాని తాజాగా చేసిన ప్రసంగంలోనూ..ఉక్రెయిన్..రష్యా మధ్య జరుగుతున్న యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలని సూచించారు. ప్రపంచ శాంతి కోసం అందరం కృషి చేద్దామని జి 20 దేశాల అధినేతలకు పిలుపునిచ్చారు. కాల్పుల విరమణపాటించి దౌత్య మార్గంలో పరిష్కారాన్నిఅన్వేషించాలని యుద్ధంలో ఉన్న ఆ రెండు దేశాలకూ సూచించారు. శాంతి కోసం అందరూ చొరవ చూపాలన్నారు. న్యూ వరల్డ్ ఆర్డర్‌ను సృష్టించే బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. శాంతి, సామరస్యం, భద్రత కోసం సమిష్టిగా కృషి చేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. యుద్ధ సమయంలో ఇంధన దిగుమతుల విషయంలో భారత్‌పై ఎలాంటి ఆంక్షలు విధించొద్దని పాశ్చాత్య దేశాలకు సూచించారు. ఆంక్షలను వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు.

వాతావరణంలో మార్పులు, కొవిడ్ 19, ఉక్రెయిన్..రష్యా యుద్ధంవల్ల ప్రపంచం అతలాకుతలం అయిందన్నారు. ప్రపంచ సరఫరా గొలుసు దెబ్బతిన్నదని, దాంతో పలు దేశాలు ఇంధనం, నిత్యావసరాల విషయంలో ఇబ్బందులు పడ్డాయని గుర్తు చేశారు.

# దిక్సూచి 'శ్రీబాగ్'

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ అభివృద్ధికి శ్రీభాగ్ ఒప్పందం ఓ దిక్సూచిఅని అన్నారు. ఈ ఒప్పందం ఎందుకు జరిగింది.? దానిఆవశ్యకత, రాయలసీమకు ఏం కావాలో వివరించారు. గతంలో మనమంతా మద్రాస్ ప్రెసిడెన్సీలో ఉండేవాల్లమని శ్రీకాకుళం నుంచి కర్నూలు వరకు, ఇప్పటి కర్ణాటకలో ఉన్న బళ్లారి ప్రాంతాలు సైతం తమిళనాడు రాష్ట్రంలో ఉండేవన్నారు. తమిళుల వివక్షకు గురవుతుండటంతో వారి నుంచి వేరుపడాలన్న ఆలోచన వచ్చిందన్నారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలంటే రాయలసీమ వాసులను కలుపుకుని పోవాల్సిన పరిస్థితుల్లో కోస్తా నాయకులు, రాయలసీమ నేతలు కలిసి కాశీనాథుని నాగేశ్వరరావు నివాసమైన శ్రీబాగ్‌లో సమావేశమై చేసుకున్న ఒప్పందమే శ్రీబాగ్‌ఒడంబడిక అనితెలిపారు. శ్రీభాగ్ ఒప్పందం జరిగి 85 ఏళ్ల అవుతున్నా ఇప్పటికీ రాయలసీమకు సరైన న్యాయంజరగలేదని చెప్పారు. నదీ జలాలు, రాజధాని, హైకోర్టు విషయంలో రాయలసీమకు అత్యధిక ప్రాధాన్యతఇవ్వాలని శ్రీబాగ్ ఒప్పందంలో ఉందన్నారు. శ్రీభాగ్ఒప్పందం తర్వాత తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్షచేసి అమరుడయ్యాక కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. మళ్లీ 1956లో హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. అప్పటి నుంచి కూడా శ్రీభాగ్ఒప్పందంవిషయంలో రాయలసీమకు అన్యాయం జరుగుతోందని అనేక పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. 2014లో మరోసారి రాష్ట్ర విభజన జరిగిందన్నారు. విభజన తర్వాత టీడీపీ, బిజెపి కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని, జనసేన మద్దతుగా ఉందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీబాగ్ ఒప్పందాన్ని పట్టించుకోకుండా రాజధాని,హైకోర్టును అమరావతి లోనే పెట్టారన్నారు.వీటన్నింటినీ గమనించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వికేంద్రీకరణ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. అందులో భాగంగా పరిపాలన రాజధానిగా విశాఖ పట్నం, శాసనరాజధానిగా అమరావతి, న్యాయ రాజధానిగా కర్నూలును చేయాలని ముందుకు సాగుతున్నారన్నారు.ఇలాంటి తరుణంలో రాయలసీమ వాసులుగా మన తక్షణ కర్తవ్యం ఏమిటి..? అనే ప్రశ్న అందరిలో వస్తోందని, ఇందులో భాగంగానే మన ప్రాంత ప్రయోజనాల కోసం పార్టీలకు అతీతంగా పోరాడాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. రాయలసీమకు, మరీ ముఖ్యంగా అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాకు కూడా ఏం కావాలో ఆలోచించి సాధించుకుందామని పిలుపునిచ్చారు. మన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దామన్నారు. గతంలో కర్నూలుకు హైకోర్టు కావాలని చెప్పిన నాయకుల నోర్లు ఇప్పుడు ఎందుకు మూగబోయాయని ప్రశ్నించారు. సత్యాగ్రహ దీక్షలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షులు కెవి.రమణ, ఉమ్మడి జిల్లా జేఏసీ కన్వీనర్ రామిరెడ్డి, ఎల్‌కెపి అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య, జేఏసీ సభ్యుడు కెపి కుమార్, పాణ్యం సుబ్రహ్మణ్యం, పలు ప్రజా సంఘాల నేతలు, న్యాయవాదులు పాల్గొన్నారు.



కృష్ణ భౌతికకాయాన్ని సందర్శించడానికి బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని పద్మాలయ స్టూడియోస్ వద్ద వెల్లువెత్తిన అభిమానులు

# కన్నీటి వీడ్కోలు

స్వగృహం నుంచి కృష్ణ పార్థివదేహాన్ని పద్మాలయా స్టూడియోకు తీసుకువచ్చారు. ఈసందర్భంగా తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందరరాజన్, ఏపి సిఎం జగన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, హీరో బాలకృష్ణ దంపతులు, ఏపీ మంత్రి రోజా, ఎంపి రఘురామ కృష్ణంరాజు, మాజీ మంత్రి సుజనాచౌదరి, ఎమ్మెల్యే దానం నాగేందర్, డైరెక్టర్ శేఖర్ కమ్ముల, కోటశ్రీనివాసరావు, మ్యూజిక్ డైరెక్టర్ మణిశర్మ, తారకరత్న, అలీ, పరుచూరి గోపాలకృష్ణ, దిల్‌రాజులతోపాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కృష్ణ పార్థివ దేహానికి నివాళ్లు అర్పించారు.

కృష్ణ పార్థీవదేహాన్ని అభిమానుల సందర్శనార్థం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జూబ్లీహిల్స్ లోని పద్మాలయా స్టూడియోలో ఉంచారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అభిమానులు పెద్దఎత్తున తరలిరావడంలో స్టూడియో పరిసర ప్రాంత మంతా కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అభిమానులు నివాళ్లు అర్పించేందుకు అవకాశం కల్పించారు. అలాగే కృష్ణ స్వగ్రామం బుర్రిపాలెం నుంచి కూడా పెద్దఎత్తున గ్రామస్తులు, అభిమానులు తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. కృష్ణ ఫోటోలతో కూడిన జెండాలు, ప్లకార్డులుతో అభిమానులు సూపర్‌స్టార్ కృష్ణ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.

**అశేష అభిమానుల మధ్య అంతిమయాత్ర..**

పద్మాలయా స్టూడియో నుంచి మహాప్రస్థానానికి అంతిమయాత్ర మధ్యాహ్నం 2.30గంటలకు ప్రారంభమైంది. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం అంతిమయాత్రకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో కృష్ణ పార్థివదేహాన్ని ఉంచారు. అంతియయాత్ర ప్రారంభానికి ముందు స్టూడియో వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.అనంతరం బాణాసంచా కాల్చి అశేష అభిమానుల మధ్య అంతిమయాత్ర ప్రారంభం కాగా ..కుటుంబసభ్యులు ప్రత్యేక వాహనంలో మహాప్రస్థానంకు చేరుకున్నారు.

**అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు ..**

కుటుంబసభ్యులు, సినీప్రముఖుల మధ్య ప్రభుత్వం అధికారిక లాంచనాలతో కృష్ణ అంత్యక్రియలు నిర్వహించింది.మహాప్రస్థానంలో మాదాపూర్ డిసిపి శిల్పవల్లి ఆధ్వర్యంలో పోలీసులు గాల్లోకి మూడురౌండ్ల కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. బావ ఎంపి గల్లాజయదేవ్ ఆయన వెంటరాగా .. మహేష్ బాబు తన తండ్రి కృష్ణ చితికి నిప్పంటించి అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.

## వారం - వర్జ్యం

**17-11-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
నవమి తె.05-23; మఖ సా.06-22
శేష వర్జ్యం ఉ.07-00
తిరిగి వర్జ్యం రా.02-58 ల 04-41
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:16/11/22

DAY - SINGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 269481
2nd Prize Rs.7000/- 55340
3rd Prize Rs.3500/-
03348 15824 15890 34060 44379 52816 80371 88729 92313 98038
4th Prize Rs.200/-
1629 2336 2840 3611 3961 4677 6674 6896 8799 9956
5th Prize Rs.100/-
0243 0515 1059 2088 2787 2809 3133 4276 4283 9452
6th Prize Rs.50/-
0009 1815 3071 4574 6149 7056 8976
0277 1887 3103 4636 6204 7139 9077
0317 1960 3189 4679 6304 7389 9437
0429 2061 3343 4717 6339 7495 9457
0501 2240 3401 4775 6367 7736 9498
0804 2256 3491 4827 6443 7772 9515
0866 2302 3718 4833 6489 7931 9569
1052 2372 3758 5014 6660 7977 9697
1111 2376 3798 5039 6774 8237 9808
1260 2468 3957 5377 6803 8452 9928
1326 2510 4100 5630 6843 8538
1333 2730 4226 5778 6850 8685
1378 2783 4456 5919 6901 8771
1473 2838 4484 5920 6946 8826
1542 3046 4542 6077 6980 8933

DAY - KUIL SERIES Dr No:161
1st Prize Rs.100000/- 458536
2nd Prize Rs.7000/- 21569
3rd Prize Rs.3500/-
09567 24995 27010 40559 50707 54143 66082 74203 83224 89731
4th Prize Rs.200/-
0156 0820 3529 4219 5378 6264 7565 7844 8812 9447
5th Prize Rs.100/-
0638 2916 2929 3678 3798 3930 4880 5516 7941 8094
6th Prize Rs.50/-
0018 1954 3737 5372 6804 8404 9612
0223 2138 3791 5493 6885 8433 9665
0274 2546 3883 5595 6985 8461 9690
0319 2576 3952 5811 7236 8510 9705
0415 2823 3997 5812 7275 8676 9722
0717 2983 4127 5828 7471 8759 9723
0725 3003 4268 5911 7481 8866 9766
0822 3046 4300 5919 7497 8995 9942
1081 3064 4354 6074 7537 9082 9986
1182 3089 4420 6248 7632 9092 9989
1250 3428 4895 6476 7755 9368
1399 3454 4927 6554 7828 9455
1595 3556 5036 6626 7829 9462
1764 3583 5251 6700 8178 9532
1848 3672 5361 6714 8310 9536

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:16/11/22

DAY - THANGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 719238
2nd Prize Rs.7000/- 30463
3rd Prize Rs.3500/-
06072 11336 19004 43498 48922 66693 73640 91748 95589 97407
4th Prize Rs.200/-
0363 4060 4062 4331 4531 4855 5353 8139 8804 8923
5th Prize Rs.100/-
0855 1488 2429 3124 5649 6026 6716 6905 7215 8751
6th Prize Rs.50/-
0031 1392 2749 4311 6057 7563 9125
0094 1571 2801 4486 6135 7708 9172
0307 1708 2814 4540 6174 7737 9173
0376 1718 2941 4903 6457 7772 9179
0548 1775 3136 5034 6641 7803 9381
0619 1799 3187 5195 6687 8238 9622
0775 1821 3241 5284 6867 8244 9656
0790 1912 3263 5291 7195 8443 9855
0834 2263 3499 5364 7262 8453 9887
0968 2339 3556 5476 7306 8473 9911
1152 2557 3666 5503 7329 8534
1220 2676 3864 5517 7355 8670
1322 2682 3887 5539 7382 8780
1354 2702 3906 5583 7499 8910
1380 2744 3976 5623 7543 8952

DAY - VAIRAM SERIES Dr No:20
1st Prize Rs.50000/- 534862
2nd Prize Rs.7000/- 44412
3rd Prize Rs.3500/-
00714 05924 14019 39206 40127 44660 48172 55349 72564 83690
4th Prize Rs.200/-
0644 3673 4352 4462 6104 7127 7393 8169 8883 9729
5th Prize Rs.100/-
2162 3013 3968 4265 5061 6018 6860 8419 9298 9664
6th Prize Rs.50/-
0030 1420 2625 4544 5703 7210 8467
0307 1435 2711 4590 5706 7238 8555
0477 1455 2773 4613 5823 7311 8575
0552 1564 3097 4843 6065 7404 8652
0642 1673 3355 5178 6276 7504 8932
0729 1693 3403 5184 6302 7756 9195
0837 1823 3525 5280 6614 7793 9668
0957 1851 3687 5389 6656 7808 9686
1010 2092 3813 5419 6720 7901 9793
1125 2113 3850 5483 6730 7936 9945
1136 2212 3931 5508 6787 8064
1184 2312 3943 5533 6793 8204
1247 2325 4021 5603 6875 8272
1273 2414 4085 5630 6969 8289
1380 2580 4239 5631 7018 8450

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:16/11/22

DAY - KUMARAN SERIES Dr No:161
1st Prize Rs.50000/- 232453
2nd Prize Rs.7000/- 44715
3rd Prize Rs.3500/-
11697 22341 30359 39100 53876 61810 72800 88007 93527 93853
4th Prize Rs.200/-
0156 1083 1478 1823 2140 2717 3092 3521 3676 6457
5th Prize Rs.100/-
0486 0871 1124 1357 1490 1717 2973 4025 7555 9842
6th Prize Rs.50/-
0152 2631 4376 5734 6993 8077 9375
0686 2646 4576 5756 7018 8142 9394
0792 2806 4585 5762 7025 8330 9439
0851 3081 4769 5913 7224 8362 9636
1046 3191 4873 6036 7311 8382 9645
1138 3207 4951 6091 7322 8508 9684
1207 3328 4964 6128 7395 8520 9702
1570 3353 5076 6192 7613 8575 9795
2258 3446 5090 6289 7831 8732 9851
2299 3784 5304 6418 7841 8734 9944
2390 3839 5473 6445 7852 8745
2565 3860 5643 6473 7873 8971
2569 3940 5649 6623 7877 9168
2603 4191 5669 6707 7910 9171
2606 4292 5728 6936 8010 9260

DAY - VISHNU SERIES Dr No:161
1st Prize Rs.50000/- 134756
2nd Prize Rs.7000/- 54213
3rd Prize Rs.3500/-
02172 20655 21947 29400 29545 48974 77070 80879 96398 99082
4th Prize Rs.200/-
0246 1516 1782 2237 2387 5338 8130 9511 9898 9913
5th Prize Rs.100/-
0386 1224 2099 3930 4085 4493 4818 4960 6867 9940
6th Prize Rs.50/-
0182 1793 3019 4628 6432 7814 9134
0291 1799 3083 4644 6537 8011 9141
0401 1854 3194 5015 6568 8222 9181
0442 1862 3366 5139 6603 8236 9227
0456 2011 3685 5187 6606 8242 9285
0539 2212 3963 5194 6624 8581 9546
0553 2411 4007 5254 6772 8628 9689
0599 2506 4041 5446 6920 8678 9711
0667 2638 4057 5450 7343 8694 9876
0753 2781 4122 5457 7409 8822 9895
0778 2860 4129 5542 7541 8897
0968 2880 4209 5600 7593 8923
1138 2909 4377 5841 7694 8943
1554 2924 4400 5899 7763 8963
1655 2963 4405 5934 7804 9041

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:16/11/22

DAY - ROSA SERIES Dr No:161
1st Prize Rs.100000/- 893405
2nd Prize Rs.7000/- 29460
3rd Prize Rs.3500/-
06606 24214 37434 57484 58346 67060 69126 85708 92015 99493
4th Prize Rs.200/-
0446 0887 1146 1160 3021 7012 7460 8329 9890 9926
5th Prize Rs.100/-
0822 1473 3161 3665 4243 5050 8869 9438 9506 9798
6th Prize Rs.50/-
0188 1993 3719 4973 6864 7891 9054
0359 2026 3735 5216 6969 8028 9090
0435 2204 3800 5438 6988 8038 9203
0440 2401 3926 5618 7244 8062 9249
0555 2462 3959 5706 7261 8238 9390
0600 2618 4086 5730 7306 8269 9523
0607 2624 4224 5834 7465 8578 9592
0925 2775 4281 5883 7513 8637 9685
0930 2801 4474 5929 7533 8753 9816
1037 2951 4532 6126 7579 8814 9828
1231 3037 4545 6195 7591 8863
1322 3283 4604 6203 7649 8942
1553 3437 4869 6292 7691 8945
1658 3485 4945 6421 7759 8959
1757 3710 4964 6840 7796 8988

DAY - DEER SERIES Dr No:161
1st Prize Rs.100000/- 169649
2nd Prize Rs.7000/- 36461
3rd Prize Rs.3500/-
06124 07321 10786 11756 18634 21810 35686 44696 50085 94211
4th Prize Rs.200/-
2279 3538 3870 4082 5403 5770 6210 7033 9437 9751
5th Prize Rs.100/-
1000 3546 3919 3956 4181 6520 7373 7436 8114 8769
6th Prize Rs.50/-
0302 1235 2401 3224 5162 6979 8901
0347 1300 2425 3605 5222 7303 9158
0402 1386 2469 3692 5283 7477 9250
0423 1475 2685 3885 5315 7697 9285
0454 1525 2699 3998 5467 7717 9376
0554 1808 2731 4151 5484 7837 9390
0563 1889 2732 4165 5498 7973 9602
0616 1952 2765 4194 5728 7997 9669
0617 2129 2772 4265 5800 8028 9678
0624 2194 2834 4490 6260 8183 9956
0713 2239 2855 4556 6378 8264
0830 2260 2883 4640 6413 8277
0899 2330 2943 4720 6636 8415
0981 2370 2970 4747 6681 8424
1176 2393 3175 5104 6960 8712

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:16/11/22

DAY - NALLANERAM SERIES Dr No:161
1st Prize Rs.50000/- 538992
2nd Prize Rs.7000/- 17392
3rd Prize Rs.3500/-
08133 09278 10773 14789 18081 46910 69327 71321 73355 75997
4th Prize Rs.200/-
0885 1080 1189 1956 2566 3449 5471 7292 8270 9694
5th Prize Rs.100/-
0202 0258 0638 0880 2198 5162 7653 8004 9024 9807
6th Prize Rs.50/-
0088 1181 2449 4294 6022 7844 9407
0098 1267 2697 4386 6033 7910 9552
0416 1293 2927 4516 6260 7915 9571
0455 1308 2962 4579 6294 7922 9672
0560 1371 3223 4652 6363 8129 9678
0590 1479 3320 4759 6398 8171 9686
0609 1631 3423 4816 6681 8552 9754
0704 1694 3451 4969 6741 8564 9782
0720 1725 3808 5381 6834 8654 9802
0814 1785 3919 5453 6839 8790 9995
0830 1970 3936 5486 6871 8827
0842 1994 4104 5642 6892 8847
0943 2038 4218 5666 7126 8917
0977 2143 4247 5764 7394 8975
1034 2209 4289 5781 7481 9279

DAY - MANI SERIES Dr No:20
1st Prize Rs.50000/- 924130
2nd Prize Rs.7000/- 31879
3rd Prize Rs.3500/-
04966 20456 25822 42323 47569 70067 71245 79288 80639 82138
4th Prize Rs.200/-
1646 2397 2657 3324 4440 5455 5459 8343 8418 9523
5th Prize Rs.100/-
1980 3120 3752 4683 5772 6437 7278 7922 7931 9540
6th Prize Rs.50/-
0055 1019 2527 4319 5427 7031 8697
0223 1119 2662 4377 5503 7232 8744
0290 1200 2667 4520 5649 7395 8781
0328 1352 2815 4540 5676 7423 8951
0334 1428 2818 4704 5782 7456 9255
0342 1643 2946 4756 5943 7862 9411
0377 1656 2967 4863 5946 7868 9451
0544 2009 3155 4975 6011 7944 9543
0565 2053 3294 5038 6037 8364 9622
0582 2068 3334 5046 6196 8507 9828
0591 2088 3338 5145 6482 8538
0696 2256 3416 5177 6499 8556
0697 2267 3451 5198 6514 8574
0767 2317 4013 5218 6662 8626
0915 2354 4156 5382 6808 8629

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:16/11/22

SWARNALAXMI SERIES Dr No:161
1st Prize Rs.50000/- 241602
2nd Prize Rs.7000/- 74792
3rd Prize Rs.3500/-
17530 28772 39166 39795 41409 52202 63216 74650 85815 96200
4th Prize Rs.200/-
0858 1887 2798 4053 5780 5992 6977 9194 9698 9707
5th Prize Rs.100/-
1171 1304 4228 4842 5097 7754 8091 9188 9600 9656
6th Prize Rs.50/-
0039 0713 2191 3735 5302 7394 9125
0044 0882 2221 3835 5369 7445 9264
0050 1208 2494 3840 5388 7551 9334
0135 1222 2827 3921 5811 7602 9405
0136 1232 2871 3933 5849 7790 9411
0227 1362 2928 4372 5886 7996 9479
0262 1461 3008 4642 6043 8018 9758
0280 1475 3014 4676 6551 8330 9805
0349 1492 3024 4742 6599 8421 9988
0383 1641 3037 4981 6967 8590 9993
0388 1681 3164 5008 7015 8595
0417 1750 3330 5040 7116 8616
0515 1921 3492 5154 7143 8839
0565 2020 3568 5289 7248 8957
0626 2175 3619 5293 7341 9014

DAY - LION SERIES Dr No:20
1st Prize Rs.50000/- 638139
2nd Prize Rs.7000/- 51598
3rd Prize Rs.3500/-
16531 27433 38203 38818 49103 51257 62589 73533 84599 95301
4th Prize Rs.200/-
0457 0783 0841 2250 4065 4331 6176 6583 7323 9311
5th Prize Rs.100/-
0514 0908 1249 1989 2588 3007 7120 7453 7590 7667
6th Prize Rs.50/-
0056 1162 2909 4227 5770 7407 8419
0165 1564 3171 4304 6173 7436 8679
0356 1615 3179 4366 6243 7614 8697
0452 1673 3190 4535 6492 7778 8786
0472 2027 3267 4609 6510 7781 8905
0502 2294 3343 4657 6513 7785 8949
0531 2336 3400 4812 6521 7896 9019
0663 2337 3450 4937 6587 7951 9302
0664 2383 3671 4976 6608 8008 9392
0758 2428 3873 5028 6662 8042 9803
0814 2558 3944 5175 6778 8072
0867 2563 4066 5384 6922 8083
0960 2848 4109 5610 6927 8106
1113 2887 4127 5617 7097 8120
1147 2891 4206 5682 7402 8276

# హీరో కృష్ణకు సిఎం జగన్ అంతిమనివాళి

**విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** హీరో కృష్ణ ఆకస్మిక మరణం వ్యక్తిగతంగా తమ కుటుంబాన్ని తీరని లోటని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు.సూపర్ స్టార్ కృష్ణ పార్ధివ దేహానికి నివాళులర్పించేందుకు ఏపీ సీఎం జగన్ బుధవారం ఉదయం హైదారాబాద్ చేరుకున్నారు.పద్మాలయ స్టూడియోలో కృష్ణ పార్ధివ దేహానికి పుష్పాంజలి ఘటించారు.తమ కుటుంబానికి,తన తండ్రిగారికి కృష్ణతో ఉన్న అనుబంధం మరువలేనిదన్నారు. కృష్ణకు నివాళిని అర్పించే సందర్భంలో సీఎం జగన్ ఆయన కుమారుడు మహేష్‌బాబును పరామర్శించారు. తాను, ప్రభుత్వం ఎప్పుడు కృష్ణ కుటుంబానికి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలన్నారు,కృష్ణ చలన చిత్ర రంగానికి చేసిన సేవలకు తమ ప్రభుత్వం సముచిత గుర్తింపును ఇస్తుందని తెలిపారు.తమకు కృష్ణగారు అత్యంత ఆప్తులని,ఆయన అనేక సందర్భాల్లో అప్పట్లో దివంగత సీఎం రాజశేఖరరెడ్డికి అందించిన సహకారాన్ని జగన్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఒకే ఏడాది తండ్రిని, తల్లిని, అన్నను కొల్పోవడం దురదృష్టకరమన్నారు. కృష్ణ లాంటి ఉన్నత వ్యక్తిత్వం ఎవ్వరికి రాదన్నారు.కృష్ణ అల్లుడు,ఎంపీ గల్లా జయదేవ్,కుమార్తె పద్మావతి దంపతులు,సుదీర్‌బాబు,ప్రియదర్శిని దంపతులు, మంజులా,సంజయ్ స్వరూప్ దంపతులు, నమ్రత,గౌతమ్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులను ఆయన పేరు,పేరునా పలకరించారు.వారందరిని ధైర్యంగా ఉండాలని కోరారు.కృష్ణ సోదరుడు ఆదినారాయణరావును సిఎం జగన్ పరామర్శించారు.జగన్ కృష్ణ భౌతికకాయానికి నివాళిని అర్పించే సందర్భంలో అక్కడే ఉన్న హిందుపురం ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణను,తెలంగాణా సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను పలుకరించారు.వారికి ఆయన నమస్కారం చేసారు.వారాయనకు ప్రతి నమస్కారం చేసారు.సినిమాటోగ్రఫీ జగన్ కార్యక్రమాల వ్యవహారకర్త ఎంఎల్‌సీ తలశిల రఘురామ్, ఎంఎల్‌సీ మొండితోక అరుణ్ కుమార్ సీఎం జగన్‌ను అనుసరించి ఉన్నారు.కృష్ణకు తుది వీడ్కోలు పలికిన అనంతరం సీఎం జగన్ హైదారాబాద్‌నుంచి బయలుదేరి విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్నారు.అక్కడ నుంచి తాడేపల్లిలోని తన నివాసగృహానికి చేరుకున్నారు.

# ఉమ్మడి సర్వే లేదు..

ధర్ బ్యాక్ వాటర్ ప్రభావం కారణంగా భద్రాది - కొత్తగూడెం జిల్లాలో ముంపు ఉంటుందని వాదించారు. దీనిపై స్వతంత్ర సంస్థతో సమగ్ర అధ్యయం చేయాలని డిమాండ్ చేసారు.827 ఎకరాలకుపైగా భూమి మునిగిపోతుందని,తెలంగాణా నిపుణుల కమిటీ నివేదికనుఇచ్చినట్లు ఆయన సమావేశంలో ప్రస్తావించారు. అయితే ఏపీఈఎన్సీ శశిభూషణ్ తెలంగాణా అభ్యంతరాలను తీవ్రంగా ఖండించారు.ఇది పూర్తిగా పోలవరం ప్రాజెక్టుకు ఇబ్బంది కలిగించేందుకు జరుగుతున్న ప్రయత్నంగా తెలిపారు.రెండు రాష్ట్రాల పరిధిలో ముంపు అంశాలకు సంబంధించి సర్వే నిర్వహించిన విషయం సమావేశంలో చర్చకు వచ్చింది.వీటన్నిటి నడుమ పోలవరం నిర్వాసితులకు ఏపీ కల్పిస్తున్న పునరావాసం తదితరంశాలను ఎపి జలవనరుల శాఖ కమీషనర్ శశిభూషణ్ వివరించారు.ఈ సమావేశం గురించిఏపీఈఎన్సీ నారాయణరెడ్డి,కృష్ణాగోదావరి భవన్‌లో పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ బేటీలో 15 అంశాలపై చర్చించినట్లు ఏపీఈఎన్సీనారాయణరెడ్డి తెలిపారు.వరదలతో ప్రాజెక్టు పనుల్లో జాప్యం జరిగిందన్నారు.2023 జూన్‌లోపు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు.ప్రాజెక్ట్ కాపర్ డ్యామ్ పనులు జనవరి చివరి నాటికి పూర్తవుతాయన్నారు.2023 డిసెంబర్ నాటి పోలవరం పనులు కొలిక్కి వస్తాయనిఇ తెలిపారు.పోలవరం బ్యాక్ వాటర్‌పై ఉమ్మడి సర్వే అనేది ఉండదన్నారు.అన్ని అంశాలపై ఆమోదం వచ్చిన తరువాతనే కేంద్రం.సీడబ్ల్యూసీ ప్రాజెక్టు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు.ఇప్పుడు అభ్యంతరాలు పెట్టడం సరికాదన్నారు.

# టాటా వ్యాన్

మండలాలు తదితర ప్రాంతాలకు చెందిన కాళికాదేవీ వేషాలు వేసే కళాకారులు కాగా, అనకాపల్లి జిల్లా కసింకోటలో జరిగే పరమటమ్మ దేవత ఉత్సవాల్లో పాల్గొనేందుకు మ్యాజిక్ వ్యాన్‌పై వెళ్తుండగా మంగళవారం అర్థరాత్రి 12గంటల నుండి 1గంట సమయం మధ్యలో డ్రైవర్ వేగంగా ముందుకు వెళ్తున్న లారీని తప్పించే ప్రయత్నంలో ఎడమ వైపు నుండి వెళ్లేందుకు ప్రయత్నించగా అప్పటికే రోడ్డు పక్కనే ట్రాలీ ఆగి ఉండటంతో దాని వెనుక నుండి ఢీకొట్టాడు.

దీంతో అప్పటికే గాఢ నిద్రలో ఉన్న కళాకారులు హాహాకారాలు చేస్తూ అరుపులు పెట్టడంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులు పోలీసులకు సమాచారం తెలపడంతో హుటాహుటీన గండేపల్లి ఎస్సై గణేష్‌కుమార్ తన సిబ్బందితో వచ్చి వ్యాన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను బయటకు తీసి ఆరు అంబులెన్స్‌లలో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉంగుటూరు మండలం నారాయణ పురంకు చెందిన దుబాకుల ప్రసాద్ (47) అక్కడికక్కడే మృతిచెందగా, ఉండ్రాజవరం మండలం చివటంకు చెందిన గారపాటి మహేష్ (20), నల్లజర్ల మండలం నబాపేటకు చెందిన పెనుమాక మంగమ్మ (30) నల్లజర్లకు చెందిన నల్లకాసుల వెంకట్రావు అనే కొండబాబు డ్రైవర్ రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు.

నల్లజర్లకు చెందిన బాజీనరాజు, చేబ్రోలు కైకారంకు చెందిన చింత కింద మహేష్, చిట్టినపాడుకు చెందిన పూర్ణనాగ రాజు, దేవదాసు ఆశీర్వాదం, కుమారదేవంకు చెందిన చిడిపి నాగేంద్రబాబు, నర్సంపేటకు చెందిన గణిపాక హారతి, భీమడోలుకు చెందిన ఏసుపోగుల మణికంఠలకు తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇద్దరు గొల్లపల్లి విష్ణు, ఎంపండులకు ఎటువంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు. సంఘటన స్థలాన్ని పెద్దాపురం డిఎస్పి సుంకర మురళీ మోహన్, జగ్గంపేట సిఐ సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్సై గణేష్ కుమార్, కిర్లంపూడి ఎస్సై తిరుపతిరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ బాధ్యతలు అధికం. ముఖ్యమైన పనులు పూర్తి అవుతాయి.

**వృషభం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. దేశాంతర ప్రయాణ సూచన.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. క్రయ-విక్రయాలు లాభం.

**కర్కాటకం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. బ్యాంకు రుణాలు మంజూరు.

**సింహం:** సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. గృహ ప్రాప్తి.

**కన్య:** అనుకోని ధన లాభ సూచన. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**తుల:** శుభ వార్తలు వింటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**వృశ్చికం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం. వృత్తి వ్యాపారులకు లాభం.

**ధనుస్సు:** అనాథాశ్రమాలకు ఇతోధికంగా ఆర్థిక చేయూతనిస్తారు. వాహన యోగం.

**మకరం:** వృథా కాలక్షేపం చేస్తారు. చోర భయం పొంచి వుంది. చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** స్థిరాస్థి కలిసొస్తుంది. భూ వివాదాలు తీరుతాయి.

**మీనం:** సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
64.10కోట్లు
మరణాలు-66.18 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 501
మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 22
మృతులు -0

# అన్ని ప్రాంతాల అభివృద్ధికే వికేంద్రీకరణ




ర్యాలీ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

## ఎంఎల్ఎ బియ్యపు మధుసూదనరెడ్డి

## శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో భారీ ర్యాలీ

**శ్రీకాళహస్తి,నవంబరు 16 ప్రభాతవార్త:** సామాజిక న్యాయం, ప్రాంతాలసమానాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందుచూపుతో వికేంద్రీకరణను చేపడితే దుష్ట చతుష్టయం ప్రజలను తప్పు దారి పట్టించేందుకు పడుతున్న శ్రమను జనం గమనిస్తున్నారని రాబోవు ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కకుండా చేస్తారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. బుధవారం పుణ్యక్షేత్రమైన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో భారీ ఎత్తున వికేంద్రీకరణకు మద్దతుగా ర్యాలి,సభను నిర్వహించారు. కొత్త తరహాలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నారదపుష్కరణిలో పార్టీ జెండాలను కట్టి విశేషసంఖ్యలో మహిళల్ని సమీకరించారు. విద్యార్థులతో నిండింది. ఈ సందర్భంగా శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ సీమ అభివృద్ధికి, కోస్తాంధ్ర రాయలసీమ రాజకీయ నాయకులు శ్రీబాగ్ నివాసంలో సమావేశమై రాయలసీమకు హైకోర్టుతో సహా ప్రజా వనరులను పునఃపంపిణి చేయటానికి అంగీకరించారని ఈ ఒప్పందానికి 85 సంవత్సరాలు పూర్తి అయ్యింది. అయితే ఇప్పటి వరకు పరిపాలించిన రాజకీయ పార్టీలు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి యువనాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తుంటే ప్రతి పక్షాలు అడ్డుకోవటానికి ప్రయత్నించటం దురదృష్టకరమన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించిన రాజకీయ పక్షాలు తీసుకున్న నిర్ణయాలతో ప్రాంతీయ అసమాతలు చోటు చేసుకొని ఒక్క ప్రాంతం తప్ప మిగిలిన ప్రాంతాలు వెనుకబడ్డాయన్నారు. ఇక విభజన రాష్ట్రాన్ని పరిపాలించిన నాయకుడు కూడా గతంలో చేసిన తప్పిదాలే ఐదేళ్లు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసారని ధ్వజమెత్తారు.

**సీమను అభివృద్ధి చేయటం ఇష్టం లేదా?**

స్వాతంత్ర్యానంతరం పరిపాలించిన రాజకీయ పార్టీలు, రాయలసీమ నుంచి వెళ్ళిన నాయకులు కూడా రాయలసీమ అభివృద్దిని కాంక్షించలేకపోయారని దృష్టి పెట్టలేదన్నది జగమెరిగిన సత్యం. నేడు కర్నూల్‌లో హైకోర్టు ఏర్పాటు చేయటం వల్ల మెరుగైన ప్రజాసేవ,మౌళిక సదుపాయాలు మెరుగుపరచటం ద్వారా ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఎంఎల్ఏ వివరించారు. ముఖ్యమంత్రి మహోన్నతాశయంతో హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పనులు 93శాతం పూర్తయ్యాయి. రాయలసీమలోని కరువు పీడిత ప్రాంతాలకు లబ్ధి చేకూర్చేలా 2023 నాటికి పూర్తి చేయటానికి సన్నాహాలు చేస్తున్నారన్నారు. కడప స్టీల్ ప్లాంట్ 2024 మార్చి నాటికి పూర్తిగా ఏర్పాట్లు అయ్యి ప్రారంభం అవుతుందని అలాంటి అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాల చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆయనతోపాటు పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, బిసి నాయకుడు లోకేష్‌యాదవ్,పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా 'ఎస్వీవేద విజ్ఞానపీఠం'

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సనాతనధర్మాన్ని దేశవ్యాప్తంగా మరింత విస్తృతంగా ప్రచారం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం వేదాలను పరిరక్షించేందుకు వేదవిజ్ఞానపీఠం నిర్వహిస్తోంది. టిటిడి కార్యకలాపాల్లో వేదపరిరక్షణ ఒకటి. సమాజహితం కోసం వేదవిజ్ఞానాన్ని అందరికీ అందించేందుకు అనేక చర్యలు చేపడుతోంది. శేషాచలంకొండల్లో సప్తగిరుల్లో ఆహ్లాదరకరమైన వాతావరణంలో ప్రకృతి ఒడిలో తిరుమలలో ధర్మగిరిలో వేద విద్యను అందిస్తోంది. ఈ వేదవిజ్ఞాన పాఠశాలలో వేదం, ఆగమం, స్మార్థం, దివ్య ప్రబంధ కోర్సులను ఇప్పటి వరకు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. రానున్న విద్యా సంవత్సరం నుంచి ఉన్నతకోర్సులైన శాస్త్రాలు, దర్శనాలు, వేదాంగాలు, ధర్మ శాస్త్రం, పురాణేతిహాసాలతో బాటు పరిశోధనలకు పెద్దపీట వేస్తూ నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా ఎస్వీవేదవిజ్ఞానపీఠం అడుగులేస్తోంది. 1884లో తిరుమలలో టిటిడి వేదపాఠశాలను స్థాపించింది. 132 సంవత్సరాల సుదీర్ఘచరిత్ర ఉన్న పాఠశాలగా ఇది గుర్తింపు పొందింది. 1992లో తిరుమలలో వేదపాఠశాలను నిర్మించిన టిటిడి, ఇక్కడ 7 వేదశాఖలు,5 అగమ శాఖలు, 4 స్మార్థశాఖలు, ఒక దివ్యప్రబంధశాఖ మొత్తం 17శాఖలు ఉన్నాయి. మొత్తం 535మంది విద్యార్థులు, 48మంది అధ్యాపకులు ఉన్నారు. 12 సంవత్సరాల కాలపరిమితి గల వేదశాఖల్లో ప్రవేశానికి 10నుంచి 12ఏళ్ల మధ్యవయస్సు ఉండి. ఐదవతరగతి ఉత్తీర్ణులై, ఉపనయనం పూర్తయిన వారు 8ఏళ్ళ కాలపరిమితిగల ఆగమ, స్మార్థ, దివ్యప్రబంధ కోర్సుల్లో ప్రవేశానికి 12 నుంచి 14 ఏళ్ళలోపు వయసుండి ఏడోతరగతి ఉత్తీర్ణులైన, ఉపనయనం పూర్తయిన విద్యార్థులు అర్హులు. ప్రవేశం పొందిన విద్యార్థులకు భోజనం, వసతి, వస్త్రాలు, పుస్తకాలు ఉచితంగా అందజేస్తారు. అన్ని శాఖల విద్యార్థులకు సంస్కృతం బోధిస్తారు. వేద విద్యార్థులకు కోర్సు ప్రారంభంలో 3లక్షలు రూపాయలు ఆగమ, స్మార్థ, దివ్యప్రబంధం విద్యార్థులకు ఒకలక్ష డిపాజిట్ చేస్తారు. వేదపాఠశాలలో విద్యార్థుల దృష్టి అంతటా అభ్యసనపైనే ఉండేలా రోజువారీ సమయాన్నిపెంచారు. నేర్చుకున్న పాఠ్యాంశాలను సాధన చేసేందుకు ఉదయం, మధ్యాహ్నం కలిపి నాలుగు గంటలు సమయం పెంచారు. శారీరక, మానిసక వికాసం కోసం ప్రతి రోజూ క్రీడలు నిర్వహిస్తున్నారు. టిటిడిలో ఖ్యాతి చెందిన అర్చకులందరూ ఈ వేదపాఠశాలలో విద్యనభ్యసించిన వారే. సుందరవరద భట్టాచార్య, ఎన్ఎకె శ్రీనివాసాచార్య, పెద్దజీయర్‌స్వామి తదితరులు ఉన్నారు. పలువురు విద్యార్థులు దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాలు, మఠాల్లో ఉపాధి అవకాశాలుపొందారు. పలువురు విద్యార్థులు విదేశాల్లోని ఆలయాల్లోనూఅర్చకులుగా స్థిరపడ్డారు.

## పద్మావతిఅమ్మవారికి రూ.6.70లక్షల విలువైన వెండి వస్తువులు విరాళం



**తిరుమల, నవంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయానికి కూడా దాతలు తమవంతుగా అవసరమైన వస్తువులు విరాళాల రూపంలో అందజేస్తున్నారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన అమిత్‌అగర్వాల్ 6.70లక్షల రూపాయలు విలువైన 11 కిలోల బరువుగల 20 వెండి టంబర్లను విరాళమిచ్చారు. ఈ విరాళాలను బుధవారం ఉదయం పద్మావతి అమ్మవారి ఆలయంలో దాత అమిత్ అగర్వాల్ ఆలయ ఎఇఓ ప్రభాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు తాళ్ళ ప్రసాద్, దాము, ఆలయ అర్చకులు బాబుస్వామికి అందజేశారు. అమ్మవారికి నిర్వహించే పలు సేవల్లో వీటిని వినియోగిస్తామని ఆలయ అధికారులు తెలిపారు.

## రాజకీయాలల్లో మచ్చలేని నేత కోట్ల విజయభాస్కరరెడ్డి

### టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు



కోడుమూరులో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

**కర్నూలు, నవంబరు 16 ప్రభాతవార్త బ్యూరో :** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మూడు రోజులు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం కర్నూలుకు చేరుకున్న బాబుకు ఓర్వకల్ ఎయిర్పోట్‌లో కర్నూలు, నంద్యాల జిల్లాల టిడిపి అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరు వెంకటరెడ్డి జిల్లా నాయకులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, కోట్ల సుజాతమ్మ,గౌరు చరితరెడ్డి, టిజి భరత్, బిసి జనార్ధన్‌రెడ్డి, జయనాగేశ్వరరెడ్డి, కేయి ప్రభాకర్, ఎన్ ఎండి ఫరూక్,తిక్కారెడ్డి, ధర్మారం సుబ్బారెడ్డి, నాగేశ్వరరావుయాదవ్, మల్లెలరాజశేఖర్ తదితరులు ఘనస్వాగతం పలికారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు కర్నూలు, కోడుమూరు, పత్తికోండ నియోజకవర్గాల్లో బాబు పర్యటించారు. ఈ సందర్భంగా కోడుమూరులోని మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజభాస్కర్‌రెడ్డికి విగ్రహానికి పులమాల వేసి నివాళ్ళు అర్పించారు. ప్రజలను ఉద్దేశించిన బాబు మట్లాడుతూ రాజకీయాలలో మచ్చలేని నాయకుడు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాడని ధ్వజమెత్తారు. రోడ్లపై గుంతలను పూడ్చలేనోళ్ల మూడు రాజదానులు కడతారా తమ్ముళ్ల అంటూ ఎద్దేవా చేశారు.

కోట్ల ప్రభుత్వ హయంలో తాను ఒక సారీ మంత్రిగా మరోసారి ప్రతి పక్ష నేతగా పని చేశానని గుర్తు చేసుకున్నారు. నీతికి నిజాయతీకి మారుపేరైనా కోట్లతో జగన్‌మోహన్‌రెడ్డికి పోలికా ఎమైనా ఉందా అన్నారు. వ్యక్తిత్వంలో నక్కకూ నాగలోకానికి ఉన్న తేడా ఉందా లేదా తమ్ముళ్ల అంటూ బాబు వ్యంగ్యంగా మాట్లాడారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో ఎక్కడా చూసిన ఇసుక, మద్యం, మట్టి దందా, రౌడియిజంతో రాజ్యమేలుతుందన్నారు. ప్రభుత్వ అవినీతి అక్రమాలపై నిలదీసే వారిపై అక్రమ కేసులు పెడుతూ భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. టిడిపి పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజలను బయటకు రాకుండా ప్రభుత్వం పట్ల విమర్శ చేయకుండా భయభ్రాంతులు సృష్టిస్తుందన్నారు. పోలీసుల తీరులో మార్పు రాక పోతే వారిని వదిలేది లేదని హెచ్చరించారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను దోచుకుతింటున్నారన్నారు. వివిధ రకాల పేర్లతో పన్నులు పెంచి ప్రజలను బాదుతున్నారని ఆరోపించారు. మూడున్నర ఏళ్లలో చేసింది ఏది లేదని, జగన్‌రెడ్డి పుణ్యమాంటూ రాష్ట్రంలో చేతి వృత్తులు, చేనేత రంగం, కుల వృత్తులు కుదేళ్ల అయ్యాయన్నారు. అమ్మవడి అంటూ నాన్నకు బుడ్డీ ఇచ్చాడని ఒక్క సారి అంటూ జనంలోకి వచ్చి అందరినీ నట్టేట ముంచాడని, ఈ పాలనను అంతమోందిస్తే తప్ప రాబోయే రోజుల్లో రాష్ట్రం భవిష్యత్ ఉండదన్నారు. మరోసారి వైఎస్సార్సీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అదోగతి పాలౌడమే గాక మరో శ్రీలంకగా మారడం ఖాయమని చంద్రబాబు నాయుడు చెప్పారు.

## శ్రీవారి సేవలో కేంద్రమంత్రి షెకావత్

**తిరుమల, నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం కేంద్రజలవనరుల శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ దర్శించుకున్నారు. తిరుపతిలో జరిగిన వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన షెకావత్ బుధవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు స్వామివారి తీర్థప్రసాదాలు, 2023 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలు బహుకరించారు. కేంద్రమంత్రి వెంట రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు, ఎంపిలు మిథున్‌రెడ్డి, రెడ్డెప్ప, టిటిడి మాజీ బోర్డుసభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఉన్నారు.

## చంద్రశేఖరరెడ్డి నియామక ఉత్తర్వులపై స్టేకు హైకోర్టు నిరాకరణ

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి ఉద్యోగుల సంక్షేమంపై సలహాదారులు ఎన్,చంద్రశేఖరరెడ్డి నియామకంపై స్టే ఇవ్వడానికి రాష్ట్ర హైకోర్టు నిరాకరించింది. సలహాదారులుగా ఎవరిని నియమించుకోవాల న్నది పూర్తిగా ప్రభుత్వం ఇష్టమని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయంలో ఇతరుల జోక్యానికి తావులేదని తెల్చిచెప్పింది.

కడప జిల్లాకు చెందిన విశ్రాంత ఉద్యోగి ఎస్ మునయ్య చంద్రశేఖరరెడ్డి నియామకాన్ని నిలిపివేయాలని కోరుతూ హైకోర్టులో ఫిల్ దాఖలుచేసారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు చంద్రశేఖరరెడ్డి నియామక ఉత్తర్వులు అమలును నిలిపివేసేందుకు అంగీకరించలేదు. అంతే కాకుండా ఆయన నియామకంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. అందులో భాగంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాధారణ పరిపాలనశాఖ(జీఏడీ) ముఖ్యకార్యదర్శితో పాటు చంద్రశేఖరరెడ్డికి నోటీసులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను జనవరి 23కి వాయిదా వేసింది.

## యాగంటి, విశాఖ తరహాలోనే రేపు తిరుపతిలో కార్తీకదీపోత్సవం

### సామూహిక లక్ష్మీనీరాజనానికి ఏర్పాట్లు



**తిరుమల, నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రమైన కార్తీకమాసంలో సామూహిక కార్తీకదీపోత్సవాలు నిర్వహించడంలో భాగంగా శుక్రవారం సాయంత్రం తిరుపతిలో కార్యక్రమం చేపడుతున్నారు. టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలోని మైదానంలో 1800మంది భక్తులు కూర్చునేందుకు వీలుగా దీపోత్సవానికి విచ్చేసే మహిళలకు తులసి మొక్కలు అందించనున్నారు. అలాగే అష్టలక్ష్మీవైభవం నృత్యరూపకం, సామూహిక లక్ష్మీనీరాజనం (దీపాలు వెలిగించడం), నక్షత్ర హారతి, మంగళహారతి నిర్వహించనున్నారు. శుక్రవారం సాయంత్రం కార్తీకదీపోత్సవ ఏర్పాట్లుపై బుధవారం తిరుపతి జెఇఓ సదాభార్గవి, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, ఉద్యానవన విభాగం డిడి శ్రీనివాసులు, విజిఓ మనోహర్ తదితరులుతో కలసి పరిశీలించారు.

## కేంద్ర మంత్రి షెకావత్‌కు గౌరవ డాక్టరేట్



**తిరుపతిరూరల్, నవంబరు 16 ప్రభాతవార్త:** కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో వ్యవసాయ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు చర్చా గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. దేశంలోని 74 వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 11వ స్థానంలో నిలవడంలో విశ్వవిద్యాలయ అధికారులు కృషి, శాస్త్రవేత్తలు, అధ్యాపకుల పాత్ర కీలకమన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో సాగయ్యే వివిధ పంటల్లో నూతన వంగడాలు రూపొందించడం, నూతన సాంకేతికతను అందించడం, దేశ ఆహార భద్రతను సాధించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సేవలు దేశానికి ఎంతో అవసరం అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, శాస్త్రవేత్తలబృందం చేసిన కృషి ఫలితంగా మన దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాదించడమే కాకుండా ఆహార ధాన్యాలు, వివిధ పంటల ఉత్పత్తులను ఎగుమతి చేసుకోగలుగుతుందన్నారు. వ్యవసాయ రంగంలో మనం సాధించిన ప్రగతి, ప్రపంచ దేశాలు ఆహార ఉత్పత్తుల కోసం మన దేశం వైపు చూసేలా చేస్తుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించేలా చేయడంలో వ్యవసాయ రంగం పాత్ర చాలా ముఖ్యమైందన్నారు. దీని కోసం దేశ వాతావరణ మండలాలు దోహదం చేస్తాయని కేంద్ర మంత్రి షెకావత్ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయరంగ అభివృద్ధిలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ముఖ్యభూమిక పోషిస్తుందన్నారు. విశ్వవిద్యాలయం విడుదల చేసిన బి.పి.టి-5204 (సాంబ మషూరి) స్వర్ణ విజేత, వేరుశనగ రకాలైన కె-6, ధరణి వంటి రకాలు దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయని, దేశీయంగా సాగుచేసే వరి విస్తీర్ణంలో సుమారు 50 శాతం ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రూపొందించిన రకాలు కావడం విశేషం అన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావటానికి ప్రభుత్వం వైయస్సార్ రైతు భరోసాకేంద్రాలను ఏర్పాటు చేసిందని, వ్యవసాయ అనుబంధ రంగాలకు సేవలకు కేంద్రబిందువుగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 10,778 రైతు భరోసా కేంద్రాలకు వ్యవసాయ విశ్వవిద్యాలయం సాంకేతిక సహకారం అందించడంతో పాటు వ్యవసాయ విద్యార్థులకు అవగాహన, రైతాంగ అభివృద్ధికి తోడ్పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య రంగావర్శిటి ఉప కులపతి డాక్టర్ ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి, రాజంపేట ఎం.పి. పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు, ఎం.పి.లు రెడ్డెప్ప, గురుమూర్తి, పశువైద్య వర్శిటి ఉప కులపతి డాక్టర్ పద్మనాభరెడ్డి, పాలకమండలి సభ్యులు మురళీనాథరెడ్డి, వెంకటరామ్ మునిరెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ గుత్తా రామారావు, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ సుధాకర్, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్.పి.వాసంతి తదితరులు పాల్గొన్నారు.

## దర్శనాల క్యూలైన్లో ఎస్‌పిఎఫ్ ఎస్ఐ చేతివాటం

### దర్శన టిక్కెట్ లేకుండానే ఆలయంలోనికి అనుమతి

**తిరుమల, నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తులు ఏడుకొండల వెంకన్న దర్శనానికి కిలోమీటర్లబారులు తీరి...గంటలు గంటలు నిరీక్షించి దర్శనం చేసుకుంటుండగా, కొంతమంది అడ్డదారుల్లో చేతివాటం చూపి యధేచ్ఛగా భక్తులను క్యూలైన్లలో అనుమతించేస్తున్నారు. ఇలాంటి ఆరోపణల కేసుల్లో తరచూ ఎస్‌పిఎఫ్ సిబ్బంది పట్టుబడుతున్నారు. తాజాగా మంగళవారం ఉదయం కల్యాణోత్సవ దర్శనాలకు భక్తులను అనుమతించే సుపథమ్ ప్రవేశ మార్గం క్యూలైన్లో నిన్నఉదయం విదుల్లో ఉన్న ఎస్‌పిఎఫ్ ఎస్ఐ ఒకరు కొందరి భక్తులను అక్రమంగా అడ్డదారిలో ఆలయంలోనికి అనుమతించాడు. అంతేగాక కల్యాణోత్సవం సేవలో ప్రత్యేకంగా ముందు కూర్చోబెడతానిని చెప్పాడు. ఇందుకుగాను కొంత నగదు భక్తుల నుంచి తీసుకున్నట్లు సిసి కెమెరాల్లో గుర్తించారు. దీనిపై వెంటనే ఆలయ విజిలెన్స్‌వింగ్ వర్గాలు అక్కడకు చేరుకుని అక్రమంగా భక్తులను ఆలయంలోనికి పంపిన ఎస్‌పిఎఫ్ ఎస్ఐని అదుపులోకి తీసుకున్నారు. కొంతమందితో కలసి తరచూ కొంతకాలంగా ఈ దందాను నడిపిస్తున్నాడనేది విజిలెన్స్ సమాచారం. టిక్కెట్లు లేకుండానే భక్తుల నుంచి కొంతనగదు తీసుకుని వైకుంఠమ్ క్యూలైన్లో పంపుతున్నాడు. దీన్నిగుర్తించిన విజిలెన్స్ అధికారులు భక్తులనుంచి నగదు తీసుకుంటుండగా అక్కడికక్కడే పట్టుకున్నారు. అతనిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. తదుపరి చర్యలకు తిరుమల 2టౌన్ పోలీసులకుఅప్పగించారు. వేలాది రూపాయలు జీతం తీసుకుంటూ దేవుని చెంత అడ్డదారులు తొక్కడంపై ఎస్‌పిఎఫ్ పనితీరుపై ఆలయవర్గాల్లో, భక్తుల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలోనూ ఇతనిపై అక్రమాల ఆరోపణలు ఉన్నట్లు విజిలెన్స్‌వింగ్ నిఘా పెట్టింది. ఈ విషయంగా విజిలెన్స్‌సెక్యూరిటీ ఉన్నతాధికారులు మరింత క్షుణ్ణంగా విచారణ సాగిస్తుండటంతో మరింత సమాచారం ఆలస్యమవుతోంది.

## రాష్ట్రంలో అందుబాటులోకి మరో 10 మద్యం బ్రాండ్లు

**విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం కొత్తగామరో 10 మద్యం బ్రాండ్లు అందుబాటులోకి తీసుకుని రానున్నది.,ఈ మేరకు ఏపీఎస్‌బీసీఎల్ అనుమతులను మంజూరు చేసింది. అందుబాటులోకి తీసుకుని వచ్చిన ఈ బ్రాండ్లుకు ఇప్పటి వరకు అందుబాటులో వున్న బ్రాండ్లుకన్నా అదనంగా రూ.20కి అమ్మే అవకాశం కల్పించింది. లభించిన సమాచారాన్ని అనుసరించి ప్రస్తుతం కొన్ని కేటగిరిల బీరు ధర రూ.200గా ఉంది. ఇప్పుడు కొత్తగా అనుమతి పొందిన బ్రాండ్ల బీరు ధర రూ.220గా ఉంది. కొన్ని కేటగిరిల్లో క్వార్టర్ మద్యం దర రూ.110గా ఉంటే, ఇప్పుడు కొత్తగా అనుమతి పొందిన బ్రాండ్ల మద్యం క్వార్టర్ ధర రూ.130గా ఉంది. తమిళనాడుకు చెందిన ఎస్ఎన్‌జే షుగర్స్‌అండ్ ప్రొడక్ట్ లిమిటెడ్ సంస్థతో పాటు,మరి కొన్ని మద్యం సరఫరా కంపెనీలకు సంబంధించిన ఈ కొత్త బ్రాండ్లుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది.

## ఎపి ప్రభుత్వానికి ఎన్‌జిటి చెన్నై బెంచ్ రూ.5కోట్ల జరిమానా

### మడ అడవుల విధ్వంసంపై, పునరుద్ధరణ అవకాశాలపై కమిటీ ఏర్పాటు



**విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో మడ అడువులను విధ్వంసం చేసారని అభియోగిస్తూ ఎపి ప్రభుత్వానికి జాతీయ హరిత ట్రెబ్యునల్(ఎన్‌జీటీ) చెన్నై బెంచి రూ.5 కోట్ల జరిమానా విధించింది. కాకినాడ శివారుల్లోని దమ్మాలపేటలోని పలు సర్వే నెంబర్లులో ఉన్న మడ అడవులను ఏపీ ప్రభుత్వంపై ఎన్‌జీటీలో ఫిర్యాదు దాఖలైంది. సీఆర్‌జెడ్ నిబంధనలు,పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని ఉల్లంఘించిందంటూ విశాఖ నగరానికి చెందిన జనసేన నాయకుడు బొలిశెట్టి సత్యనారాయణ, రాజమహేంద్రవరానికి చెందిన డి,పాల్ ఎన్‌జీటీలో కేసు వేసారు. ఈ ఫిర్యాదులను విచారించిన ట్రెబ్యునల్ పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో అడవులను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టింది.

సీఆర్‌జెడ్-1ఏ పరిధలోనికి వచ్చే ఈ ప్రాంతంలో ఇళ్ల స్థలాల ప్రాజెక్టు చేపట్టొదని ఆదేశించింది, ఇక్కడ మడ అడవుల ఉనికి, సంరక్షణపై ప్రభావం పడేలా భూవినియోగ మార్పిడి కోసం అధికార యంత్రాంగాన్ని ప్రయత్నించవద్దని ఎన్‌జీటీ తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఇప్పటికే అక్కడ జరిగిన విధ్వంసానికి మధ్యంతర పరిహారం కింద ఆరునెలల్లోగా రూ.5కోట్లు చెల్లించాలని ఆదేశించింది. లేని పక్షంలో కోస్టల్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఆ సొమ్ము వసూలు చేయాలని సూచించింది. ఆ మొత్తాన్ని మడ అడవుల పెంపకం, సంరక్షణ కోసం వెచ్చించాలని ఆదేశాల్లో పేర్కొంది. అడవుల విధ్వంసం ఎంత వరకు జరిగిందన్న అంశంపైన, ఆ ప్రాంతంలో అడవులను పునరుద్ధరించేందుకు ఎంత మొత్తం అవసరమనే దానిపై అధ్యయనం కోసం ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీని నియమిస్తూ ఎన్‌జిటీ ఎన్‌జీటీ కోరం సభ్యులు జస్టిస్ కె,రామకృష్ణన్,ఎక్స్‌పర్ట్ సభ్యుడు కొర్లపాటి సత్యగోపాల ఆదేశాలిచ్చారు.

## రాష్ట్రస్థాయి స్కే స్పోర్ట్స్‌లో కెజిబివి ప్రతిభ



**ఎ కొండూరు, నవంబరు 16, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి స్కే స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ పోటీలు ఈ నెల 6న అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం నిర్వహించగా ఈ పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం ఎ కొండూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి)కి చెందిన 22 మంది విద్యార్థినులు వివిధ విభాగాల్లో రాణించి విజేతలుగా నిలిచారని స్థానిక కెజిబివి ప్రిన్సిపాల్ ఎస్‌కె మీరున్నిసాబేగం బుధవారం ప్రెస్‌మీట్‌లో తెలిపారు. ఎ.శైలజ, టి.నాగపద్మ, బి.బాలశ్రీ, వి.షర్మిల, జి.రేష్మా, జె.త్రివేణి గోల్డ్ మెడల్స్ సాధించగా మరికొందరు విద్యార్థినులు 7 సిల్వర్, కొందరు క్రీడాకారులు 10 బ్రాంజ్ మెడల్స్ సాధించారని, మొత్తం 23మంది విద్యార్థినులు (క్రీడాకారులు) మెడల్స్ కైవశం చేసుకుఆన్నరు. వీరిలో గోల్డ్‌మెడల్స్ సాధించిన క్రీడాకారులు డిసెంబర్ నెలలో జమ్ముకాశ్మీర్‌లో జరిగే నేషనల్స్‌కు సెలెక్ట్ అయినట్లుగా రాష్ట్రస్థాయి స్కే స్పోర్ట్స్ అసోసియేషన్ ఎన్‌టిఆర్ జిల్లా సెక్రటరీ డి.సత్యమాస్టర్ తెలిపారు. కెజిబివి ప్రిన్సిపాల్ మీరున్నిసా బేగం మాట్లాడుతూ స్థానిక విద్యాలయం విద్యార్థినులు పథకాలు సాధించడం గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా క్రీడాకారులను మాస్టర్ సత్య, కె.మమతను ప్రిన్సిపాల్ మీరున్నిసా అభినందించారు. చదువుతో పాటు ఆత్మరక్షణ కోసం ఈ క్రీడ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

వార్త

మానవత్వం విజయం పొందాలంటే,
సాత్వికశక్తి అవసరం.
-బాబా సాహెబ్

# మళ్లీ బరిలోకి ట్రంప్!

అమెరికా చట్టసభల్లో పార్టీలప్రాబల్యాలు మారుతున్నాయి. రెండేరెండుపార్టీలు ఎవరికి వారుపట్టుకోసం పోరాడుతున్నారు. డెమొక్రాట్ అభ్యర్థిగా జోబైడెన్ పాలన పగ్గాలుచేపట్టిన తర్వాత ఈనెలలో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో సెనేట్‌లో తన పట్టును నిరూపించుకోగలిగారు. ప్రతినిధుల సభలో పోటాపోటీగా వచ్చినా స్వల్ప మెజార్టీతో ప్రతినిధుల సభపై రిపబ్లికన్లు పట్టును నిరూపించుకోవడంతో ఒక్కసారిగా అగ్రరాజ్యం సమీకరణాలు మారిపోయాయి. దీనికితోడు బైడెన్‌కు ముందు అధ్యక్షుడుగా కొనసాగిన డొనాల్డ్ ట్రంప్ మళ్లీతాను అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించడంతో సమీకరణాలు కూడా ఒక్కొక్కటిగా మారుతున్నాయి. 435 మంది సభ్యులున్న ప్రతినిధులసభలో రిపబ్లికన్లు ఇపుడు 218 స్థానాలు దక్కించుకోగలిగారు. కేవలం ఒకే ఒక్కస్థానం మెజార్టీతో రిపబ్లికన్లు ఇపుడు బైడెన్‌కు చెక్‌పెట్టే పని మొదలుపెట్టారని తెలుస్తోంది. చివరిస్థానంలో ఎన్నికైన మెక్‌కార్తీ మాట్లాడుతూ అమెరికా ప్రజలు కొత్త దిశగా మారుతున్నారని, రిపబ్లికన్ల ప్రతినిధులసభ ఆ దిశగానే ముందుకు తీసుకు వెళుతుందని చేసిన వ్యాఖ్యలు రానున్న ఎన్నికల్లో విజయం దిశగా తాము పనిచేస్తామని సంకేతాలిచ్చినట్లయింది. దీనికితోడు ట్రంప్ హయాంలోనే అమెరికా పార్లమెంటు భవనంపై దాడి ఆయన్ను అప్రతిష్టపాలుచేసింది. అంతేకాకుండా వీధుల్లోకి వెళ్లాలని, నిరసనలు, ర్యాలీలు చేయాలని పిలుపునిచ్చినట్లుగా అప్పట్లో భారీ ఎత్తున జరిగిన ప్రచారం ట్రంప్ వ్యక్తిగత ప్రతిష్టను కూడా కొంత దెబ్బతీసిందనే చెప్పాలి. వీటన్నింటినీ అధిగమించి ముందుకువెళ్లినా ట్రంప్ హయాంలో కొవిడ్ నిర్వహణ పర్యవేక్షణపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. వీటికితోడు ఉత్తరకొరియా అధ్యక్షునితో చర్చలు, చైనాతో మరింత దిగజారిన సంబంధాలతో అమెరికా విదేశాంగవిధానాన్ని కూడా ప్రజలకు అంతగా నచ్చలేదు. ఈనేపథ్యంలోనే అమెరికా ఫస్ట్, అమెరికన్లు ఫస్ట్ అనే ఏకైక నినాదంతో ఎన్నికైన ట్రంప్ గతఎన్నికల్లో డెమొక్రాట్ల విజృంభణతో ఓటమి అంగీకరించక తప్పలేదు. మధ్యంతర ఎన్నికల్లో సహజంగానే అధికార పార్టీపై వ్యతిరేకత ఎక్కువ వస్తుంది. అందరూ అనుకున్నట్లుగానే ద్రవ్యోల్బణం పెరుగుదల డెమొక్రాట్లకువ్యతిరేకతను పెంచుతుందని భావించారు. అందుకు విరుద్ధంగా ఒకే ఒక్కస్థానం మెజార్టీతోప్రతినిధుల సభ చేజారినా సెనేట్‌లో మాత్రం పట్టును పెంచుకోగలిగింది. ఈనేపథ్యంలోనే ట్రంప్ మళ్లీ అధ్యక్ష ఎన్నికల బరిలోకి వచ్చినా ఆయనకు పోటీగా రిపబ్లికన్ల నుంచే ఎక్కువమంది ఉన్నారు. ట్రంప్ తాను బరిలో ఉన్నానని ప్రకటించడంతోపాటు అందుకు సంబంధించిప్రత్యర్థులపై వ్యతిరేక ప్రచారానికి అజెండాను కూడా సిద్ధంచేసుకుంటున్నారు. ఉక్రెయిన్‌పట్ల అమెరికా వైఖరి, బైడెన్ కుటుంబసభ్యులకు విదేశాల్లో ఉన్న వ్యాపారాలతోపాటు తన ప్రసంగంలోప్రధానంగా ద్రవ్యోల్బణం, వలసల విధానం, వాతావరణ మార్పులు, నేరాల్లో పెరుగుదల వంటి వాటిని ప్రయోగిస్తారని అంచనా. మెక్సికోతో సరిహద్దు గోడ నిర్మాణం, ఉత్తరకొరియాతో అనుసరిస్తున్న వైఖరిని కూడా ఆయన ప్రధానంగా ఇటీవలి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ట్రంప్ అధ్యక్ష ఎన్నికలబరిలో సిద్ధమేనని చెప్పినా ప్రతినిధుల సభలో స్వల్పమెజార్టీ సాధించడానికి ట్రంప్‌వర్గానికి చెందిన రిపబ్లికన్ల తీరే కారణమని కూడా పార్టీపరంగా వ్యతిరేకత కనిపిస్తోంది. ఈసారి ఎన్నికల్లో సరైనవ్యక్తిని రంగంలోకి దించాలని చూస్తూ మొదటి వ్యక్తిగా ఫ్లోరిడా గవర్నర్ రాన్‌డిశాంటిస్‌ను సూచిస్తున్నారు. మధ్యంతర ఎన్నికల్లో ఆయన భారీ మెజార్టీతో ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈసారి ట్రంప్‌కు పోటీగా రిపబ్లికన్లనుంచి డిశాంటిస్‌తోపాటు మాజీ ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్, టెక్సాన్ సెనేటర్ టెడ్‌క్రజ్, వర్జీనియా గవర్నర్ గ్లెన్ యంగ్‌కిన్, మాజీ విదేశాంగమంత్రి మైక్‌పాంపియో, మాజీ సౌత్‌కరో లినా గవర్నర్ నిక్కీ హ్యాలీలు కూడా అధ్యక్ష ఎన్నికలవైపు దృష్టిసారించడంతో ఇపుడు రిపబ్లికన్ అభ్యర్థిగా ట్రంప్ తన అభ్యర్థిత్వాన్నినిలుపుకోడానికి అంతర్గతంగానే పరీక్షలను ఎదుర్కొనాల్సి ఉంటుంది. 1884లో గ్రోవర్ క్లీవ్‌లాండ్ ఎన్నికయ్యారు. తర్వాత 1888లో పరాజయం చవిచూసి తిరిగి1892లో మళ్లీ అధ్యక్షుడుగా ఎన్నికయినట్లు ట్రంప్ గుర్తుచేస్తున్నారు. ఈసారి అధ్యక్ష ఎన్నికలకు రెండేళ్లముందుగానే రంగం సిద్ధంచేసుకుంటున్న ట్రంప్ ముఖ్యంగా ప్రజల్లోకి వెళ్లాలంటే జనాకర్షకహామీలు కూడా అవసరం అనిచెప్పాల్సిందే. ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు అజెండాతోపాటే అమెరికా ఫస్ట్, అమెరికన్లు ఫస్ట్ నినాదం గతంలో ఎంత మేరకు అమలైందన్న వాదనను పరిగణనలోనికి తీసుకోవాలి. ఆనాడు ట్రంప్ చేసిన ఈ ప్రచారం కార్పొరేట్ సంస్థలన్నింటికీ ఎంతమాత్రం రుచించలేదు. సరికదా తీవ్ర వ్యతిరేకతను వెల్లడించాయి. నైపుణ్యం ఉన్నవారిని తీసుకోవడంలో తప్పేముందని, తద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థకు వారిసేవలు ఎంతో ప్రయోజనకరం అవుతాయని తీవ్ర నిరసన తెలిపిన కార్పొరేట్ రంగంప్రభావంతోనే ట్రంప్‌ఓటమి చవిచూసారని ఒకవిధంగా చెప్పాలి. స్థానిక నినాదం పనిచేసినా ఎన్నికైన తర్వాత ట్రంప్ అనుసరించిన విదేశాంగ విధానం, అఫ్ఘానిస్థాన్ నుంచి సేనలను ఉపసంహరించాలన్న నిర్ణయం కూడా మరోసారి ఇస్లామిస్ట్ తీవ్రవాదం పట్ల అంటీముట్టనట్లు వ్యవహరించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. రక్షణ వ్యయాన్ని నియంత్రించుకునే లక్ష్యంతోనే ట్రంప్ హయాంలోకొన్ని కఠిననిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని ఆనాడుశ్వేతసౌధం స్పష్టంచేసినా ప్రత్యేకించి కరోనా కట్టడి వైఫల్యమేట్రంప్‌ను వెంటాడి ఓడించిందని చెప్పకతప్పదు. ఈసారిట్రంప్ తన అధ్యక్ష ఎన్నికల అజెండాపట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని గత ఓటమి స్పష్టం చేస్తున్నదని రిపబ్లికన్లు గుర్తించాల్సిన అవసరం కూడా ఎంతో ఉంది.

కోపావేశంలో ఉన్న శక్తిమంతుని కన్నా, మౌనంగా ఉన్న చిన్నారి హృదయం ఇచ్చే శాపం తీవ్రమైనది.



ఎలిజబెత్ బారెట్ బ్రౌనింగ్

యాచన వల్ల మానవుడు అల్పుడవుతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసి వచ్చింది.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు

### రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు

రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొందరురోడ్లపై ఇష్టానుసారంగా ఆరబోస్తున్నారు. పగలు, రాత్రి వేళల్లో రోజుల తరబడి అలాగే ఉంచుతున్నారు. పంటను ఆరబెట్టడానికి అడ్డగోలుగా పోయడంవల్ల వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయి. ధాన్యం కుప్పలను తప్పించబోయి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవలే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఇలాజరిగాయి. ప్రయాణికులకు, ప్రజలకు తీవ్రగాయాలైన సందర్భాలు ఉన్నాయి. అందువల్ల అన్నదాతలు పంటను తమ వ్యవసాయ కల్లాల్లోనే ఆరబెట్టుకోవాలి. లేదంటే ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలవద్ద ఆర బోసుకోవాలి. ఎవరికీ ఇబ్బంది కలగకుండా పంటను అమ్ముకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### జి20 దేశాల అధ్యక్ష స్థానంలో భారత్

జి20 దేశాల సమూహానికి నూతన అధ్యక్ష స్థానం భారత్ చేపట్టింది. ఇండోనేషియాలో ప్రస్తుతం ముగిసిన సమావేశంలో ప్రధాని మోడీకి బాధ్యతలు అప్పగించారు. ఏడాది పాటునిర్వహించాల్సిన ఈబాధ్యతలో చివరగావచ్చే యేడాది సెప్టెంబరులో సమావేశాలు జరిపాక బ్రెజిల్ అధ్యక్ష స్థానాన్నిపొందుతుంది. ఇదిమనదేశానికి బాధ్యతతో కూడిన గౌరవం. ప్రపంచంలో60శాతంమంది ప్రజలకు, 80 శాతం స్థూల ఉత్పత్తికి ప్రాతినిధ్యం వహించే 20 సంపన్న, వర్ధమాన దేశాల సమాహారమే జి20. ఈ ప్రభావవంతమైన దేశాలుఉమ్మడిగా ప్రపంచ ఆర్థికస్థితి, వాణిజ్యం, పర్యావరణం సంబంధిత విషయాలపై చర్చిస్తాయి. ప్రస్తుతం ఆర్థిక మందగమనం, రష్యా, ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం, తదితర కారణాలతో ప్రపంచం అశాంతి, అభద్రతల వాతావరణంలో ఉంది. సంపన్న దేశాల మధ్య సయోధ్య కొరవడి వాణిజ్య బంధాలు బలహీనమయ్యాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### కల్తీలకు అడ్డుకట్ట వేయాలి

ప్రస్తుతం మార్కెట్‌లో దొరుకుతున్న నిత్యావసర వస్తువుల ఆహార పదార్థాల కల్తీ నకిలీ సరుకులకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలి. ముఖ్యంగా ఆహార పదార్థాలు కృత్రిమంగా తయారీ జరుగుతుండడం విచారకరం. ప్లాస్టిక్ బియ్యం, ప్లాస్టిక్ గుడ్లు, కృత్రిమ మాంసం, నల్లబియ్యం తదితర కృత్రిమ నిత్యావసర ఆహార పదార్థాల కల్తీలకు అడ్డుకట్ట వేయాలి. లేదంటే ప్రజల ఆరోగ్యం పై వీటి ప్రభావం పడుతుంది. ఆహార పదార్థాలు సహజంగా ఉంటేనే బాగుంటుంది.

-డి. చాంద్‌బాషా, కర్నూలు

### ప్రజలపై మోపిన భారం మాటేమిటి?

తొంభైఎనిమిది శాతం వాగ్దానాలు అమలు చేశామని ముఖ్యమంత్రి పదేపదే వల్లిస్తున్నారు. నిజానికి ప్రజలకు చేసిన ఏ ఒక్క వాగ్దానమూ సమగ్రంగా అమలుచేయలేదు సరికదా. ప్రజలపై పలురకాల పన్నులువిధించి మోయలేని భారం మోపారు. ఇసుక, మద్యం, డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్, విద్యుత్, బస్ ఛార్జీలు, ఇంటి పన్నులతోసహా అన్నీ పెంచేశారు. ఈ పన్నుల భారం పక్క రాష్ట్రాల కంటే చాలా అధికంగా ఉంది. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. యువతకు ఉద్యోగాలు లేవు. రోడ్ల పరిస్థితి దయనీయం. మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు పెరిగిపోయాయి. రుణాల ఊబిలో చిక్కుకొని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పాలన అంతా వివాదాస్పద, ప్రజావ్యతిరేక నిర్ణయాలతో కోర్టుల చుట్టూ తిరగడంతో పుణ్యకాలం అయిపోయింది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ముఖ్యమంత్రి చొరవ చూపాలి!

గత మూడున్నర సంవత్సరాలుగా రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు ముందుకు సాగనిపరిస్థితి ఉంది. వర్షాలు సమృద్ధిగా కురిసినా, నీటిని పంట పొలాలకు మళ్లించడానికి జలాశయాలు, పంట కాలువలు లేక వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతోంది. రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే. వివిధ కారణాలతో పెట్టుబడులుపెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదు. ఈనేపథ్యంలో ఉపాధిలేక గ్రామాలకు గ్రామాలు వలసలు పోతున్నారు. రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా రాయలసీమకు రావాల్సిన నిధులు కేంద్రం ఇవ్వడం లేదు. అభివృద్ధి కానరాక ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ముఖ్యమంత్రి చొరవ తీసుకొని కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టి వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### గణాంకాలు వెల్లడించాలి

విశాఖఉత్తర నియోజకవర్గపార్టీ సమీక్షలో ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఒకలక్ష మూడువేల కుటుంబాల్లో 80వేల కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరినట్లు గణాంకాలు వెల్లడించారు. నిజానికి ఇలా గత ప్రభుత్వంలో కూడా పేద కుటుంబాల వారులబ్ధిపొందారు. అయితే గతంలో లేని విధంగా ప్రభుత్వ పన్నుల బాదుడు మాత్రం మొత్తం లక్షా మూడువేల కుటుంబాలపైన పడింది. ముఖ్యమంత్రి గారు ఆ గణాంకాలు కూడా వెల్లడిస్తే ప్రజలకు వాస్తవాలు తెలిసేవి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సత్వర న్యాయానికి ఇక మంచిరోజులొచ్చేనా?

**చిన్నచిన్న కేసుల్లోనూ ఏళ్లతరబడి స్టేల వల్ల అత్యున్నత న్యాయస్థానం అంతిమంగా కక్షిదారుకి ఏమి చెప్పదలచుకున్నదో? కోర్టుకెక్కి తప్పు చేశానని బాధ పడటమొక్కటే కక్షిదారుని వంతయింది. అందుచే అన్నదమ్ముల ఆస్తి విభజన వ్యాజ్యాలయితే ఏళ్లు గడిచినా పరిష్కారాలు ఉండవు. అందుకేనేమో 'ఓడిన వాడు కోర్టులో ఏడిస్తే, నెగ్గినవాడు బయట ఏడుస్తాడు' అనే నానుడి ఉండనే ఉంది. తండ్రి చనిపోయే నాటికి ఆస్తి ఎవరి స్వాధీనంలో ఉంటే వారే తాత్కాలికమైన కోర్టుల జాప్యం వలన ప్రయోజనం పొందుతారు. ఇది అందరికీ అవగతం అయ్యే విషయం. ఈ లెక్కన కోర్టుకెక్కితే సత్వర న్యాయం ఎండమావేకదా!**

వరిగొండ కాశీ విశ్వేశ్వర రావు

ఈసారి రెండేళ్లపాటు ఉద్యోగ నిర్వహణలో ఉండే ప్రధాన న్యాయమూర్తి సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయపీఠాన్ని అధిష్టించడం భారత ప్రజల అదృష్టమనే చెప్పాలి. గత రెండేళ్ల కాలంలో తరచూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తుల పదవీకాలం పూర్తికావడం, ఆ వెనువెంటనే కొత్త న్యాయమూర్తి పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగేది. చాలా రోజుల తర్వాత ఆంధ్రప్రదేశ్‌కి చెందిన నూతలపాటి వెంకటరమణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవిచేపట్టి ఒక యేడాది నాలుగు నెలల కాలం మాత్రమే ఆ బాధ్యతలు నిర్వహించారు. ఆయన కాలంలో ఎంతో కాలంగా ఖాళీగా ఉన్న హైకోర్టు జడ్జిల నియామకాన్ని ప్రధాన బాధ్యతగా ముమ్మరంగా చేపట్టారు. చివరికి పదవీ విరమణ చేస్తూ చివరిరోజున కొన్ని కీలక తీర్పులు వెలువరించారు. సుప్రీంకోర్టులో వాదప్రతివాదనలను ప్రసారం చేసేందుకు అనుమతినిచ్చారు. చివరిరోజు కొన్నికీలక కేసుల ప్రసారం కూడా భారత ప్రజలు వీక్షించారు. ఆయన తర్వాత ఆ ఉన్నత స్థానాన్ని అలంకరించిన జస్టిస్ యూ.యు. లలిత్ కేవలం రెండున్నర నెలలపాటు అధికారంలో ఉన్నారు. న్యాయవ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ఆయనకు పెద్దగా సమయం లేకపోవడం గమనార్హం. కానీ 50వ ప్రధాన న్యాయమూర్తిగా అధిరోహించిన డి.వై. చంద్రచూడ్ (ధనుంజయ్ యశ్వంత్ చంద్రచూడ్)కి మాత్రం పని చేసేందుకు తగినంత సమయం ఉంది. వీరు 44 ఏళ్ల క్రితం తన తండ్రి అధిష్టించిన సుప్రీంకోర్టులో మహోన్నత స్థానాన్ని తన విశేష ప్రతిభతో అలంకరిస్తున్నారు. ఈ సమయంలో న్యాయవ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇప్పటికే పలుమార్లు న్యాయవ్యవస్థ అనేక కుదుపులకు గురైంది. అయినా ప్రతి సందర్భంలోనూ తనకు తానుగా నిలదొక్కుకుంది. తన అస్తిత్వాన్ని నిలబెట్టుకుంది. ఏళ్లతరబడి కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నకేసుల విషయంలో వచ్చిన ప్రతి ప్రధాన న్యాయమూర్తి సత్వర న్యాయం కోసం ప్రణాళికలు వేస్తూనే ఉన్నారు. అయినా అడుగు ముందుకు పడడంలేదు. లోక్ అదాలత్‌ల నిర్వహణ ద్వారా ఎన్నోకేసులు రాజీ అవుతున్నట్లు ప్రకటించినా, చాలా కేసుల్లో సామాన్యుడికి న్యాయం అందని ద్రాక్షగా మాదిరిగానే ఉంది. శ్రీ చంద్రచూడ్ మాత్రం తన పనితీరు ద్వారానే సామాన్యుడికి న్యాయం చేకూర్చడం తన ప్రథమ కర్తవ్యమని ప్రమాణస్వీకారం సందర్భంగా తన మనోగతాన్ని తెలియచేశారు. ఒక ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ తాను మాటల ద్వారా కాకుండా పనిద్వారా మాత్రమే ప్రజలకు విశ్వాసం కల్పిస్తామన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, రిజిస్ట్రీని ప్రభావవంతంగా సంస్కరిస్తానన్నారు. ఇకపై కోర్టు కార్యకలాపాల విషయంలో న్యాయవాదులు, కక్షిదారులకు ఒత్తిడి లేకుండా చూస్తామన్నారు. ఆధునిక స్వేచ్ఛా భావాలున్న న్యాయమూర్తిగా ఆయనకు పేరుంది. చట్టానికి మానవీయ కోణం తీసుకొచ్చిన న్యాయమూర్తిగా తాను గుర్తుండిపోవాలన్నది తన ఆకాంక్షయని ఆయనే స్వయంగా స్పష్టం చేసినందున ఇకపై ఆ దిశగా అడుగులు పడతా



యని ఆశిద్దాం. న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కక్షిదారులకు అనువుగా ఉండే టెక్నాలజీని న్యాయవ్యవస్థలో ప్రవేశపెట్టాలని ఆయన సంకల్పం చెప్పుకున్నారు. కనుక న్యాయవ్యవస్థలో అలాంటి మార్పులు వస్తాయని భావిద్దాం. న్యాయస్థానాల్లో తగినంత మంది న్యాయమూర్తులు లేకుండా, ఖాళీ భర్తీ చేయకుండా సామాన్యునికి సత్వర న్యాయం సాధ్యంకాదు. ఎవరెన్ని చెప్పినా న్యాయస్థానాల్లో ప్రభుత్వ లిటిగేషన్‌లు ఎక్కువయిపోయి సామాన్యుడి కేసుల పరిష్కారానికి అవకాశం దక్కని సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వాటినన్నిటినీ క్రోడీకరించుకొని ఏళ్లతరబడి పేర్కొని పోయిన న్యాయ వివాదాలను పరిష్కరించి తగ్గించగలిగినప్పుడే న్యాయస్థానాలకు, న్యాయ ప్రక్రియకు, న్యాయ పరిష్కారానికి ఓ పరమార్థం చేకూరుతుంది. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లయినా న్యాయస్థానాల్లో వలసవాద విధానాలను అంటిపెట్టుకోవడం మంచిది కాదన్న ఆయన వాదన సరైనదే. కానీ పిల్లిమెడలో గంట ఎవరు కడతారు. ఎలా అన్నదే ఇక్కడి సమస్య. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టాలన్న విషయంపై ఇప్పటికీ న్యాయస్థానాలు, న్యాయవాదుల సంఘాల మధ్య ఒక ఏకాభిప్రాయం కుదరలేదు. అత్యున్నత న్యాయపీఠాన్ని అధిష్టించిన ప్రతి ప్రధాన న్యాయమూర్తికి తొలి ప్రాధాన్యతగా పెండింగ్ కేసుల పరిష్కారంలో చేపట్టాల్సిన అంశాలపైనే దృష్టి పెడతారు. వారి పదవీ కాలం పెద్దదా? చిన్నదా! అన్న సందిగ్ధత లేకుండా కొన్ని చర్యలు తీసుకుంటూనే ఉంటారు. అయినా కక్షిదారులకు సంతృప్తి కలిగించే ముగింపు దొరకడం లేదు. వివిధ రాష్ట్ర హైకోర్టుల్లో ఎన్నో కేసులపై సుదీర్ఘకాలంగా స్టేలు ఉండిపోయాయి. ఆ మధ్య ఇలాంటి స్టేల విషయంలో నిర్ణీతకాల పరిమితి నిచ్చి స్టేలు ఎత్తివేయడం అనే ప్రక్రియకు అంకురార్పణ జరిగినా ఎందుకో ఫుల్‌స్టాప్ పడింది. అతి చిన్నచిన్న కేసుల విషయంలో కూడా సంవత్సరాల తరబడి స్టేలు కొనసాగితే, వాస్తవానికి న్యాయం పొందాల్సిన కక్షిదారుడు ఇక్కడే నిస్పృహకులోనవుతాడు. ఇక్కడ ఒక ఉదాహరణ చెప్పాలి. తన ఎకరా పొలానికి కౌలుదారుడు కౌలుసొమ్ము సరిగాకట్టని పరిస్థితుల్లో ఆ భూ యజమాని కౌలుదారునిపై వ్యాజ్యం వేస్తే మక్తా బకాయిల నేపథ్యంలో కింది కోర్టులన్నీ పొలం ఖాళీ చేయమంటే కౌలుదారుడు మాత్రంహైకోర్టుకెళ్లి స్టే తెచ్చుకున్నాడు. ఇది జరిగి ఏడేళ్లయింది. న్యాయం కోసం ఛాతక పక్షిలా ఆ భూయజమాని ఎదురు చూస్తున్నాడు. ఇక్కడ ఎవరు నెగ్గినట్లు? ఎవరు ఓడినట్లు? న్యాయంకోసం కోర్టుకెక్కి ఆ భూయజమాని ఏమి సాధించినట్లు? ఇంట్లో కూర్చుని ఏడవడం తప్ప. ఇలాంటి చిన్న చిన్న కేసుల్లోనూ ఏళ్లతరబడి స్టేల వల్ల అత్యున్నత న్యాయస్థానం అంతిమంగా కక్షిదారుకి ఏమి చెప్పదలచుకున్నదో? కోర్టుకెక్కి తప్పు చేశానని బాధ పడటమొక్కటే కక్షిదారుని వంతయింది. అందుచే అన్నదమ్ముల ఆస్తి విభజన వ్యాజ్యాలయితే ఏళ్లు గడిచినా పరిష్కారాలు ఉండవు. అందుకేనేమో 'ఓడిన వాడు కోర్టులో ఏడిస్తే, నెగ్గిన వాడు బయట ఏడుస్తాడు' అనే నానుడి ఉండనే ఉంది. తండ్రి చనిపోయే నాటికి ఆస్తి ఎవరి స్వాధీనంలో ఉంటే వారే తాత్కాలికమైన కోర్టుల జాప్యం వలన ప్రయోజనం పొందుతారు. ఇదిఅందరికీ అవగతం అయ్యే విషయం. ఈ లెక్కన కోర్టుకెక్కితే సత్వర న్యాయం ఎండమావేకదా! ●

# పెరుగుతున్న జనాభాను నియంత్రించలేమా?

ఎం.దామోదర్

ప్రపంచంలోని ఏ దేశప్రగతికైనా, పతనానికైనా సహజ వనరులతోపాటు మానవ వనరుల పాత్ర గణనీయంగా ఉంటుంది. ప్రపంచ జనాభా ఎనిమిది వందల కోట్లకు చేరినట్లు ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ప్రపంచ దేశాలన్నీ జనాభా సమస్యను అధిగమించడానికి విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు సమితి ఆదేశాలతో సభ్యదేశాలు నిర్వహిస్తున్నాయి. ప్రపంచాన్ని, మన దేశాన్ని ప్రస్తుతం పట్టి పీడిస్తున్న జటిలమైన సమస్య అధికజనాభా. దీని వలన తలెత్తే దుష్పరిణామాలు ఆహార పదార్థాల కొరత, స్థలం కొరత, పేదరికం, ఉపాధి, ఉద్యోగలేమి సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి పాలకులు చేస్తున్న కృషి సఫలీకృతం కావాలంటే జనస్థిరీకరణ, నియంత్రణ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందనేది వాస్తవం. ప్రపంచంలోని ఏదేశ ప్రగతికైనా, పతనానికైనా జనాభా అతిప్రధాన కారణంగా నిలుస్తుంది. అవసరమైన స్థాయిలో పెరిగేజనం ఆదేశ అభివృద్ధికి దోహదపడుతుంది. మరణాల రేటు తగ్గుతూ అడ్డుఅదుపు లేకుండా జననాల రేటుపెరగడాన్ని 'జనాభా విస్ఫోటనం'గా మారడటంతో అది ప్రగతికిఆటంకంగా మారి అధోగతికి దారితీస్తుంది. అప్పటివరకు సాధించిన ఆర్థికాభివృద్ధిని హరించి అనర్థాలకు దారితీసి సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలను సృష్టిస్తూ పతనానికి కారణమవుతుంది. అందుకనే ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు జనాభానియంత్రణ చర్యలు చేపట్టాల్సి ఉంది. కానీ ప్రపంచమంతటా స్వార్థమే స్వైరవిహారం చేస్తుంది. వేర్వేరు రూపాల్లో మ్యాన్‌పవర్‌ను వాడుకోవాలని ఒకవైపు మూఢనమ్మకాలు, ఆచారాల పేరుతో ప్రాంతం, కులాలు, మతాలు, జాతులు, వర్ణాలు ఆధిపత్య భావజాలంతో అక్షరాస్యులు, నిరక్షరాస్యులనే బేధం లేకుండా ప్రాంతాల నుండి ప్రపంచం వరకు ప్రాంతీయ నాయకుల నుండిప్రపంచ నేతల వరకు బహిరంగంగా ద్వంద్వ విధానాలు అవలంభిస్తున్నారు. చిన్న, పెద్ద దేశాలు జనాభా పెరుగుదలను అడ్డుకోలేకపోతున్నాయి. జనాభా పెరుగుదల విపత్తును నియంత్రించడానికి ఐక్యరాజ్యసమితితో కలిసి ప్రపంచ దేశాలు సామాజిక బాధ్యతతో వ్యక్తులఉండి ప్రపంచం యావత్తు జనాభా నియంత్రణ అమలుకు పూనుకోవాలి. కాదు కూడదంటే పునరుత్పాదన లేని సహజసిద్ధ వనరులను ధ్వంసం చేస్తూ జనాభాను పెంచుకుంటూపోతే మనం తీసుకున్న గోతిలోమనమే పడి చావడం ఖాయం అని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఇలా ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న జనాభాను నియంత్రిస్తూ, మానవ వనరులను పాలకులు సద్వినియోగం చేసుకుంటూ ప్రజల్లో చైతన్యం అవగాహనతో ఆర్థికాభివృద్ధికి బాటలువేయాలి. ఇందులో పాలకులు, పాలితుల సమిష్టి కృషి ఎంతోఅవసరం అనివార్యమని భావించాలి. జనాభా పరంగా భారతదేశం ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉంది. కొద్ది కాలంలోనే మొదటిస్థానం చేరనుంది. మనదేశంలో స్వాతంత్ర్యానికి ముందు జనాభా లెక్కల సేకరణ తొలిసారిగా 1872లో లార్డ్ మేయో చేసినప్పటికీ పూర్తిస్థాయిలో 1881 లార్డ్‌రిప్పన్ కాలంలోచేశారు. ఆ తరువాత మనస్వతంత్ర దేశంలో 1948లో జనాభా లెక్కల సేకరణ చట్టం అమలులోకి వచ్చింది. అనంతరం 1951లో తొలిసారిగా జనాభా గణనప్రారంభించారు. అలా పదేళ్లకోసారి జనాభా లెక్కలు సేకరిస్తారు. ఈ విధంగా1951నుండి 2011 మధ్యఏడుసార్లు జనగణనచేశారు. 2020లో జనాభాగణన జరగాల్సి ఉండగా కరోనావలనవాయిదా పడింది. కేంద్రహోంశాఖ ఆధ్వర్యంలో జరుగుతుంది. డిజిటల్ విధానంలో చేయాలని చూస్తుంది. మనదేశ జనాభా నియంత్రణకు వ్యక్తిగతంగా, సామాజికంగా సమిష్టిబాధ్యతగా కుల, మత, వర్గ, లింగ వివక్షలుమాని నియంత్రణను నిర్బంధంగా అమలు జరపాలి. జనాభా పెరుగుదలను ఆపితీరాలి. ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా నిలబడాలంటే ఇద్దరు పిల్లలకు మించి ఉండరాదనే చట్టం తెచ్చారు. అది పంచాయతీ నుండి పార్లమెంట్ ప్రజాప్రతినిధుల వరకు ఒకరికన్నా మించితే పదవి అర్హత ఉండకుండా చట్టాన్ని సవరించి కఠినంగా అమలు చేస్తే భావితరాలకు మేలు జరుగు తుంది. శాస్త్రీయంగా సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందిన మనం భూగ్రహంనుండి ఇతర గ్రహాలపై ఉపగ్రహాలపై నివా సానికి పరిశోధనలు జరపడం అభినందనీయమే. కానీ ఒకవేళ సాధ్యపడినా అది ధనవంతులకే నివాస అవకాశాలుదొరకవచ్చు. జనాభా అంటే ఒక ప్రదేశంలో నివసించే జనసంఖ్యను జనాభా అంటారు. అదేవిధంగా ఒకదేశంలో ప్రతి చదరపు కిలోమీటరుకు నివసించే జనసంఖ్యను జనసాంద్రత అంటారు. మరణాల రేటును ప్రతివెయ్యి మందికిపుట్టేవారి, మరణించేవారి సంఖ్య ఆధారంగా లెక్కిస్తారు. సంతాన ఉత్పత్తి రేటు సగటున ఒకస్త్రీ (15-49 ఏళ్లమధ్య వయస్సు) తన పునరుత్పత్తి కాలంలో జన్మించే పిల్లలసంఖ్యను పరిగణనలోకి తీసుకుంటారు. శిశు మరణాల రేటును పుట్టిననాటి నుండి తొలిజన్మదినం చూడకుండా దేశంలోని ప్రతి వెయ్యి జననాలకు మరణించే శిశువుల సంఖ్యతో లెక్కిస్తారు. జీవన ప్రమాణం అంటే సగటు వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవిస్తాడో తెలపడం, లింగ నిష్పత్తిని దేశంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు, స్త్రీల సంఖ్యతో అంచనా వేస్తారు. యుఎన్‌పిఎఫ్-ఎస్‌ఓడబ్ల్యూపి 2022 నివేదిక ప్రకారం మొత్తం మనదేశ జనాభా 140.66 కోట్లు. ఈ మొత్తం జనాభా లో 0-14 ఏళ్ల వయస్సు మధ్య జనాభా 25 శాతం, 10-19 ఏళ్లవారు 18 శాతం, 10-24 ఏళ్లవారు 27 శాతం, 15-64 ఏళ్ల వారు 68 శాతం, 65 సంవత్సరాలు దాటిన వారు ఏడు శాతం ఉన్నారు. సంతాన ఉత్పత్తి రేటు 2.1 శాతంగా ఉంది. పురుషుల సగటు జీవితం 69 ఏళ్లు. స్త్రీల సగటు జీవిత కాలం 72 ఏళ్లుగాఉంది. జనాభా నియంత్రణ పాటిస్తూ సహజ వనరు లను అవసరాల మేరకువాడుకుంటూ మూఢనమ్మకాలను వీడి, కుల, మతాలకు అతీతంగా మానవులు వనరుగా మారాలే తప్ప, భూమికి భారంగా మారరాదు. ●

# సరిహద్దు సైనికుల సేవలు అనుపమానం

రామకిష్టయ్య సంగనభట్ల

భారతదేశ ప్రజలు అనుక్షణం ప్రశాంత జీవనం గడుపుతూ సంతోషంగా ఉన్నారంటే కారణం భారత సైనికులు ఇరవై నాలుగు గంటలు సరిహద్దుల్లో దేశానికి కాపలా కాస్తూ ఎడారి ఎండల్ని, మంచుకొండల మంచును, నిరంతరం కురిసే వర్షాలను లెక్కచేయకుండా దేశ రక్షణలో ప్రాణత్యాగానికైనా సిద్ధపడి ఉండడం వల్ల మాత్రమే. కోట్లాది భారతీయుల కోసం తమ కుటుంబాలకు దూరంగా మంచుకొండల్లో, ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వర్తిస్తూ దేశాన్ని కంటికిరెప్పలా కాపలా కాస్తూ, కేవలం దేశరక్షణకే పరిమితం కాకుండా వరదలు, భూకంపాల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల రక్షణలోనూ ముందుంటున్న సైనికుల రుణాన్ని ఏవిధంగా తీర్చుకోవడం సాధ్యం. దేశానికి అన్నం పెట్టేది రైతన్న అయితే, దేశాన్ని కాపాడేది సైనికుడు. అందులోనూ త్యాగానికి ప్రతీక సైనికుడు. అందుకే 'జై జవాన్ ఆ తరువాత జై కిసాన్' అని దేశ మలి ప్రధాని లాల్ బహదూర్ లాంటి పెద్దలు అన్నారు. దేశ సేవకోసం ఎంతో మంది సైనికులు, సరిహద్దులో విధులు నిర్వర్తిస్తున్నారు. సైనికులలో మూడు బృందాలుండేవి. మద్రాస్ శాపర్స్, బెంగాల్ శాపర్స్, బాంబే శాపర్స్ ఉండగా 1932 నవంబర్ 18న వీటిని విలీనం చేశారు. అప్పటి నుంచి వీరిఅత్యున్నత సేవలు చరిత్రలో భాగమయ్యాయి. అటు యుద్ధ సమయంలోనూ, ఇటు శాంతి సమయాలలోనూ వీరి సేవలు అసమానంగా సాగుతూ వస్తున్నాయి. భారతీయ సైన్యం చరిత్ర కొన్ని వేల సంవత్సరాలకు పైబడిందే. మహాభారత కాలాల్లో కురుక్షేత్ర సంగ్రామంలో లక్షలాది మంది యుద్ధంలో పాల్గొన్నారు. రథాలు, గుర్రాలు, ఏనుగులపై యుద్ధం సాగించడమే కాకుండా నేలపై నుంచి కూడా యుద్ధం చేశారు. అప్పట్లో విశ్వశాంతి, ధర్మ పరిరక్షణల కోసం అనేక యుద్ధాలు జరిగాయి. క్రమక్రమంగా రాజ్యవిస్తరణ కాంక్షతో, నాగరికత పెరిగే కొద్దీ వాయవ్య దిశగా హిందూకుష్ పర్వతాల ద్వారా చొరబాట్లు పెరిగాయి. ఎన్నో శతాబ్దాల పాటు అక్కడ పర్యవేక్షణ లేదు. ఆ తరువాత చొరబాట్లకు అనేక మార్గాలు ఏర్పడ్డాయి. వీటిని ఎదుర్కొనేందుకు ఆయా ప్రదేశాల రాజ్యాధినేతలు యుద్ధాలు చేయాల్సి వచ్చేది. స్వదేశీ తెగల్లోని సైన్యం ప్రధాన ఆయుధాలు విల్లు, బాణాలు. ఆనాటి యుద్ధకారణాలు పరిమితంగా ఉండేవి. మనుగడ, చొరబాట్లకు సంబంధించినవే ఎక్కువ. భారతీయరాజకీయ చరిత్రలో చెప్పుకోదగ్గ తొలి చొరబాటు క్రీ.పూ.327లో అలెగ్జాండర్ ఆధ్వర్యంలో గ్రీకులది. ప్రాచీన భారతీయ సాహిత్యంలో రాజకీయాల్లో యుద్ధాల ప్రస్తావనలు ప్రముఖంగా కనిపిస్తాయి. చంద్రగుప్త మౌర్యుల కాలంలోని సైన్యం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. ఆనాటి సైనిక చరిత్రకు అర్థశాస్త్రం ప్రామాణికం లాంటిది. కళింగ రాజుల కాలంలో యుద్ధభూమిలోకి ఏనుగులు వచ్చాయి. ఇవి 17వ శతాబ్ది దాకా సాగాయి. మౌర్యులకాలంలో శాంతిస్థాపన జరిగినది. గుప్తుల



కాలంలో మనదేశానికి ప్రపంచ గుర్తింపు లభించినది. ఈ విధంగా రాజ్యాల రక్షణకోసం సైన్యం, సైనిక అవసరాలు కలిగాయి. స్వాతంత్ర్యం సాధించుకున్నాక, స్వతంత్ర రాజ్యమైన కాశ్మీర్ మహారాజు ఇటు భారతదేశంలో లేదా అటు పాకిస్థాన్‌లో విలీనానికి అంగీకరించలేదు. ఈ కారణంగా పాకిస్థాన్ కొంత మంది చొరబాటుదారులను కాశ్మీరుకుపంపి ఊళ్లను ఆక్రమించుకోసాగింది. మరికొద్ది రోజులను తనసైన్యాన్ని పంపి కాశ్మీరును ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మహారాజు భారత ప్రభుత్వాన్ని శరణుకోరి భారతదేశంలో కాశ్మీర్‌ను విలీనం చేయడానికి అంగీకరించి ఒప్పందం చేశాడు. అప్పుడు భారత ప్రభుత్వం జనరల్ తిమ్మయ్య నేతృత్వంలో సైన్యాన్ని పంపి పాకిస్థాన్ సైన్యాన్ని కాశ్మీర్ నుండి వెళ్లగొట్టే చర్యలు చేపట్టింది. ఆ సమ యంలో ఐక్యరాజ్యసమితి రెండు దేశాల మధ్య శాంతి చర్చలు ప్రారంభించి సరిహద్దురేఖను నిర్ణయించడంతో వివాదానికి తెరపడింది. తర్వాత బ్రిటిష్, ఫ్రెంచ్ సైన్యాలు భారతదేశాన్ని విడిచివెళ్లినా, పోర్చుగీసు సైన్యం విడిచి వెళ్లక గోవా, డామన్ డయ్యులను తన ఆధీనంలో ఉంచుకుంది. పోర్చుగీస్ అధికారులు చర్చలకు అంగీకరించకపోవడంతో భారతప్రభుత్వం ఆపరేషన్ విజయ్‌పేరుతో సైన్యాన్నిపంపింది. భారత సైన్యాన్ని తట్టుకోలేక పోర్చుగల్ దేశం భారతదేశంలో సంధికి ఒప్పుకొని అన్ని ప్రాంతాలను విడిచి వెళ్లేందుకు అంగీకరించింది. చైనాతో 1962లో జరిగిన యుద్ధంలో సైన్యం అంతులేని సాహసాలు ప్రదర్శించారు. కాశ్మీర్ ప్రజలు పాకిస్థాన్‌కు మద్దతు ఇస్తారుఅన్న అపోహలతో 1965లో పాకిస్థాన్‌అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ తన సైన్యాన్ని పంపికాశ్మీర్‌ను కొంతమేరకు ఆక్రమించుకున్నాడు. రెండవ ప్రపంచయుద్ధం తర్వాత ఈయుద్ధంలోనేఅత్యధికంగా యుద్ధ ట్యాంకులను ఉపయోగించారు. భారత ఆర్మీ హోరాహోరీగా పోరాడి అందుబాటులోఉన్న యుద్ధ ట్యాంకులన్నీవినియోగించి పాక్‌సైన్యానికి తానేమిటో చూపెట్టింది. భారత్ 128 ట్యాంకులను నష్టపోయింది. 150పాక్ ట్యాంకులను ధ్వంసం చేసి 152 ట్యాంకులను చేజిక్కించుకొంది. 1971లో తూర్పు పాకిస్థాన్‌లో జరిగిన తిరుగుబాటుతో దాదాపు కోటి మంది శరణార్థులు భారతదేశానికి రావడంతో భారత్-పాక్ యుద్ధం మొదలైంది. తూర్పు పాకిస్థాన్‌కు పశ్చిమ పాకిస్థాన్ నుండి విమోచన కల్పించడం భారత్‌కు అన్ని విధాలా శ్రేయస్కరమైంది. తన బలగాలన్నిటినీ పశ్చిమ పాకిస్థాన్ వైపే గురిపెట్టగలిగింది. భారత సైన్యం జనరల్ ఆరోరా నేతృత్వంలో పాక్ సైన్యాన్ని లాహోర్ వరకు తరిమికొట్టి 90వేల యుద్ధ ఖైదీలను పట్టుకొంది. పాక్ ఓటమిని అంగీకరించడంతో ఈ యుద్ధం ముగిసింది. 1999లో పాకిస్థాన్ తన సైన్యాన్ని పంపి తీవ్రవాదులతో కలిసి ఆ ప్రాంతాలు ఆక్రమించుకుంది. నెమ్మదిగా కీలకమైన బటాలిక్, ద్రాస్, టైగర్ హిల్‌లను ఆక్రమించుకోవడంతో భారత్ రెండు లక్షల మంది సైన్యాన్ని సిద్ధం చేసింది. కార్గిల్ యుద్ధం జరుగుతున్న ప్రాంతాలకున్న పరిమితుల వల్ల 30వేల మంది మాత్రమే పాల్గొన్నారు. సైన్యం అనేక కీలక పర్వతాలలో, చెక్ పోస్టుల వద్ద ఉన్న తీవ్రవాదులను సమర్థవంతంగా ఎదుర్కొని రెండు నెలల్లో అన్నింటినీ స్వాధీనం చేసుకుంది. ఇలా భారత సరిహద్దులలో సైన్యం అంతులేని ధైర్య సాహసాలు ప్రదర్శిస్తూ, సకల త్యాగాలకు సిద్ధపడి, ప్రాణాలను పణంగా పెట్టి అనుక్షణం అప్రమత్తులై దేశరక్షణ చేస్తున్నారు. ●

## ఇక ఎల్‌పిజి సిలిండర్లకు
# క్యూఆర్ కోడ్



**న్యూఢిల్లీ, నవంబరు 17:** డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గ్యాస్ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా ప్రత్యేక చర్యలకు ఉపక్రమించింది. ఇందుకోసం ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను తీసుకువచ్చినట్లు కేంద్రం ప్రకటించింది. ఈ క్యూఆర్ కోడ్ కారణంగా గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్, గ్యాస్ సిలిండర్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేయొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. క్యూఆర్ కోడ్‌ని స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేయడం ద్వారా సదరు సిలిండర్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందవచ్చు. ఈ కోడ్ సిలిండర్‌కి ఆధార్ కార్డులా పనిచేస్తుందని, డొమెస్టిక్ సిలిండర్ల నియంత్రణకు ఇది దోహదపడుతుందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. ఇది విప్లవాత్మకమైన మార్పు అని పేర్కొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో 20వేలు ఎల్‌పిజి సిలిండర్లకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారు. రానున్న మూడు నెలల్లో అన్ని 14.2 కేజీల డొమెస్టిక్ ఎల్‌పిజి సిలిండర్లు క్యూఆర్ కోడ్‌తో వస్తాయని, అన్ని పాత సిలిండర్లపై ప్రత్యేక స్టిక్కర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌తో గ్యాస్ సిలిండర్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయొచ్చు. స్కాన్ చేసిన తర్వాత స్క్రీన్‌పై సిలిండర్‌కు సంబంధించిన పూర్తి సమాచారం కనిపిస్తుంది. సిలిండర్ పంపిణీదారు ఎవరు, ఎక్కడి నుంచి సరఫరా అయ్యిందో కూడా అందులో కనిపిస్తుంది. సిలిండర్ ఎప్పుడు, ఎక్కడ విడుదలైంది. దాని డెలివరీ బాయ్ ఎవరో కూడా కస్టమర్‌కు తెలుస్తుంది. ప్లాంట్ నుంచి ఇంటికి చేరే మొత్తం ప్రయాణాన్ని స్క్రీన్‌పై చూడొచ్చు. గ్యాస్ సిలిండర్ బరువు, గడువు తేదీ వంటి పూర్తి వివరాలను కూడా మీరు స్క్రీన్‌పై చూడవచ్చు.

**క్యూఆర్ కోడ్ ప్రయోజనాలు:** గ్యాస్ సిలిండర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్ సహాయంతో వినియోగదారుడు సిలిండర్ ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చు. సిలిండర్ బరువు, గడువు తేదీ వంటి వివరాలను కూడా తెలుసుకోవచ్చు.

ఈ సిలిండర్ ఎక్కడ ఫిల్ చేశారో కూడా తెలుసుకోవచ్చు. వినియోగదారులు చాలా సార్లు తమ గ్యాస్ సిలిండర్ పంపిణీదారుని గుర్తించడంలో ఇబ్బంది పడుతుంటారు. అలాంటి సందర్భంలో క్యూఆర్ కోడ్ ద్వారా తమ సిలిండర్ పంపిణీదారు ఎవరో తెలుసుకునే అవకాశం ఉంటుంది. క్యూఆర్ కోడ్ ద్వారా గ్యాస్ సిలిండర్ భద్రతా పరీక్షలు జరిగాయా? లేదా? అనే వివరాలు కూడా తెలుపుతుంది. క్యూఆర్ కోడ్ సహాయంతో గ్యాస్ సిలిండర్ల దొంగతనం, హోర్డింగ్‌ను నిరోధించవచ్చు.

# పన్నుల పెంపు, ప్రభుత్వ వ్యయంలో కోత
# రుణాలు తగ్గించేందుకు ప్రణాళికలు
## బ్రిటన్ ప్రధాని, ఆర్థిక మంత్రుల
# కొత్త బడ్జెట్



**లండన్, నవంబరు 17:** బ్రిటన్ ఆర్థిక మంత్రి జెరెమీ హంట్ పన్నులను పెంచారు. ప్రభుత్వ వ్యయంపై కఠిన ఆంక్షలు విధించి క్రమబద్ధీకరణకు, హేతుబద్ధతకు పెద్దపీటవేస్తూ బ్రిటన్‌లో కొత్తబడ్జెట్‌ను రూపొందించారు. బ్రిటన్‌పార్లమెంటులో హంట్‌మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే మాంద్యంలో ఉందని, వీటిని అధిగమించేందుకు కఠిన కార్యాచరణ తప్పదని పేర్కొన్నారు. గతప్రధాని లిజ్‌ట్రస్ హయాంలో గాడితప్పిన ఆర్థిక క్రమశిక్షణను ట్రాక్‌లోకి తీసుకురావాల్సి ఉందని ఆయన అన్నారు. వచ్చే ఏడాది మరింత కఠినంగా ఉంటుందని, ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఆర్థిక మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు కొన్ని ఆంక్షలు, పరిమితులు కూడా మనకు అవసరమని అందువల్లనే ప్రభుత్వ వ్యయాన్ని క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రెజరీ వద్ద నగదులభ్యత తక్కువగా ఉందని, భారీస్థాయిలో డిమాండ్ ఉందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో విధించిన 45 బిలియన్ పౌండ్ల పన్నులకోతపై ఇప్పటికే యూటర్న్ తీసుకన్న సంగతి తెలిసిందే. వీటికితోడు మరింతగా వ్యయం క్రమబద్ధీకరించాలని హంట్ చెపుతున్నారు. ఆర్థికవేత్తగా మంచిపేరున్న ప్రధానిరిషిసునక్ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న మూడు వారాల్లోనే దేశ ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించేందుకు కసరత్తులు ముమ్మరంచేసారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఇంధన ధరలు పెరిగిపోవడంతో దేశ ప్రజల్లో ఆర్థిక భారం ఎక్కువవుతున్నదన్న విమర్శలు ఇప్పటికీ చెలరేగుతున్నాయి. ఈ మాంద్యంగా ఏర్పడి చివరకు ఆర్థికవృద్ధిని దెబ్బతీస్తుందని విమర్శలు చెలరేగాయి. సునక్ ఇప్పటికే దీర్ఘకాలిక ప్రణాళికతో దేశంలో ఆర్థిక సుస్థిరత అవసరం అవసరమని ఆయన అన్నారు. ప్రభుత్వ వ్యయంలో 30 బిలియన్‌పౌండ్ల కోతను విధించవచ్చని, పన్నులవరకూ 24 బిలియన్ పౌండ్లమేర పెంచే అవకాశం ఉందని బ్రిటన్‌మీడియా వెల్లడిస్తోంది. ఇంధన కంపెనీల విండ్‌ఫాల్ లాభాలపై పన్నులు పెంచేయోచన కూడా ఉంది. విద్యుత్ బిల్లులు, సహజవాయు కొరతను అధిగమించేందుకు ఈచర్యలు తప్పవనే భావిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ద్రవ్యోల్బణం 41 ఏళ్ల గరిష్టానికి చేరింది. అక్టోబరులో 1.1శాతంగా ఉంది. సంక్షేమ లబ్దిదారులు, పింఛన్‌దారులు కూడా వారికి ఎక్కువ మొత్తం అందుతుందన్న ఆశల్లో ఉన్నారు. అల్పాదాయ కుటుంబాలు స్కూళ్లలో ఉచితభోజన పథకం విస్తరించాలని కోరుతున్నారు. అయితే వనరులు ఇపుడు పరిమితంగా ఉన్నాయి. బడ్జెట్‌లోటు 40 బిలియన్ పౌండ్లవరకూ నమోదవుతోంది. ప్రభుత్వ నిధుల సమన్వయంచేసుకుంటూ ఆర్థిక సుస్థిరతవైపు తీసుకెళ్లేందుకు సునాక్ యోచిస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న జీవన వ్యయాన్ని కట్టడిచేయాల్సిన అవసరం ఉందని, ప్రజలవద్ద సొమ్ములు లేకపోయినా ఖర్చులు మాత్రం పెరుగుతున్నాయని పార్లమెంటులో ప్రతినిదులు వివరించారు. ఇక ఉక్రెయిన్ యుద్ధం ప్రభావం, కోవిడ్ అనంతర పరిణామాలతో ఆర్థికవ్యవస్థ బీటలు వారింది. వీటికితోడు యూరోపియన్ కూటమినుంచి బ్రిటన్ బైటకు రావడం బ్రిటన్ ఆర్థిక వ్యవస్థపై మరింత భారం పెంచిందన్న అభిప్రాయాలున్నాయి. ఆర్థికవృద్ధి మూడోత్రైమాసికంలో 0.2శాతం క్షీణించిందని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ అంచనావేసింది. మరోరెండేళ్లపాటు ఈ మాంద్యం తప్పదన్న అంచనాలు కూడా ఉన్నాయి. ట్రస్ ప్రకటించిన పన్నులకోతకు ఇపుడు ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని ఆర్థికనిపుణులు విమర్శిస్తున్నారు. ప్రధానిగా సునక్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ట్రస్ విధానాల్లో ఎక్కువశాతం రివర్స్‌చేసారు. రానున్న 15 ఏళ్లలో ప్రభుత్వ రుణాలను తగ్గించడంతోపాటు చెల్లింపులను కూడా తగ్గించాలని అంటే ప్రభుత్వ వ్యయాన్ని క్రమబద్ధీకరించుకోవాలని వారు పేర్కొంటున్నారు. బ్రిటన్‌ప్రభుత్వరుణం 2007లో 36శాతం ఉంటే ప్రస్తుతం ఆర్థిక ఉత్పత్తి అంటే ఆర్థికవృద్ధితో సమానంగా పెరుగుతోంది. 83శాతానికి చేరింది. కొవిడ్‌ఫరిణామాలు, ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం వంటి వాటితో బ్రిటన్ జిడిపిలో ప్రభుత్వ రుణం 98శాతానికిపెరిగిపోయింది. 1963తో పోలిస్తే అత్యంత గరిష్టస్థాయికి చేరింది. రెండోప్రపంచయుద్ధం చీకటిరోజులనుంచి ఇప్పటికీ బ్రిటన్ కోలుకుంటూనే ఉంది. బ్రిటన్‌లోని ఐదో వంతు ప్రజానీకంపై ఇంధనం, ఆహారుత్పత్తులు, హౌసింగ్ ధరలు పెరుగుతున్న తరుణంలో ప్రభుత్వ వ్యయాన్ని భారీగా తగ్గించడం కూడా విపరీతపరిణామాలు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# జ్ఞానవాపి పిటిషన్‌పై విచారణ



## ఆమోదించిన ఫాస్ట్‌ట్రాక్ కోర్టు

**లక్నో, నవంబరు 17:** వారణాసిలోని జ్ఞానవాపి మసీదు సముదాయం లోపల బయల్పడిన శివలింగానికి పూజలు, ప్రార్థనలు చేసుకోవడానికి అనుమతించాలని దాఖలైన పిటిషన్ స్థానిక కోర్టులో విచారణకు రానున్నది. జ్ఞానవాపి మసీదు సముదాయంలోకి ముస్లింలను అనుమతించకూడదని, ఆ ప్రాంతాన్ని హిందువులకు అప్పగించాలని కూడా ఆ పిటిషన్‌లో కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్ విచారించదగినదేనని గురువారం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు తెలిపింది. కాగా, జ్ఞానవాపి వివాదానికి సంబంధించిన ప్రధాన పిటిషన్‌పై వారణాసిలోకి మరో కోర్టులో విచారణ కొనసాగుతున్నది. దశాబ్దాల కాలం నుంచి మందిర్, మసీదు వివాదం కొనసాగుతున్నది. ఇదిలా ఉండగా.. దిగువ కోర్టు ఆదేశాల మేరకు ఈ యేడాది మొదట్లో నిర్వహించిన విడియో సర్వేలో జ్ఞానవాపి మసీదు సముదాయంలోని ఓ బావిలో శివలింగం బయటపడిన విషయం విదితమే. మసీదు సముదాయంలో బయటపడిన శివలింగం ప్రాశస్త్యాన్ని, దాని ప్రాచీనతను నిర్ధారించడానికి శాస్త్రీయమైన పరిశోధన నిర్వహించిన అవసం ఎంతైనా ఉందని హిందు మహిళలు దాఖలు చేసిన పిటిషన్‌లో కోర్టుకు విన్నవించారు. అయితే హిందూ మహిళలు తొలుత దాఖలు చేసిన పిటిషన్‌లో జ్ఞానవాపి మసీదు సముదాయంలో ఉన్న ఆ పవిత్ర స్థలంలో యేడాది పొడవునా ప్రార్థనలు, పూజలు జరుపుకునేందుకు అనుమతించాలని కోరారు. ఆ మసీదు సముదాయంలో ఓ శివలింగమే కాకుండా ఇంకా హిందూ దేవీ దేవతల పురాతన విగ్రహాలు ఉన్నాయని ఆ హిందూ మహిళా పిటిషన్‌దారులు పేర్కొన్నారు. అయితే శివలింగానికి దాని పురాతనను నిర్ధారించడానికి శాస్త్రీయ పరిశోధనను మసీదు కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. హిందూ మహిళలు దాఖలు చేసిన పిటిషన్ కేవలం మసీదు సముదాయంలోని మందిరంలో పూజలు, ప్రార్థనలకు సంబంధించే తప్ప మొత్తం జ్ఞానవాపి నిర్మాణానికి సంబంధం లేదన్నారు. హిందువులు శివలింగమని చెపుతున్న ఆ నిర్మాణం వాస్తవానికి మతపరమైన కర్మకాండలు జరుపుకునేందుకు ఉద్దేశించిన ఫౌంటేయిన్ అని మసీదు కమిటీ వాదిస్తున్నది. అయితే హిందువుల తరఫున దాఖలైన పిటిషన్‌కు అసలు చట్టబద్ధతే లేదని వాదిస్తూ మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను వారణాసిలోని కోర్టు సీనియర్‌మోస్ట్ న్యాయమూర్తి తోసిపుచ్చారు.

# ఆలయ ఆకారంలో ఉన్న బర్త్‌డే కేక్‌ను కట్ చేసిన కమల్‌నాథ్
## ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి



**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఆలయం ఆకారంలో ఉన్న బర్త్‌డే కేక్‌ను కట్ చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్‌పై బిజెపి నేతలు విరుచుకు పడుతున్నారు. ఇది హిందువులను అవమానించడం తప్ప మరోటి కాదని బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమల్‌నాథ్ కట్ చేసిన కేకు ఆలయం ఆకారంలో ఉండటంతో పాటు పైన హనుమంతుడి బొమ్మ, కాషాయ జెండా ఉంది. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కమల్‌నాథ్ తన సొంత పట్టణమైన చింద్వారాలో మూడు రోజుల పర్యటన సందర్భంగా ఈ ఘటన జరిగింది. మద్దతుదారులు కమల్‌నాథ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన ఇంటి వద్ద వేడుకలు నిర్వహించారు. వైరల్ అయిన వీడియోపై ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ మతపరమైన చిహ్నాలతో కూడిన కేక్‌ను కట్ చేయడం ద్వారా కమల్‌నాథ్ వారి మనోభావాలను దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమల్‌నాథ్, ఆయన పార్టీ వారు నిజమైన భక్తులు కాదని, వారికి దేవుడితో ఎలాంటి సంబంధమూ లేదని అన్నారు. ఒకప్పుడు రామమందిర నిర్మాణాన్ని వ్యతిరేకించిన పార్టీకి ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్నారని విమర్శించారు. అయితే అది ఎన్నికల్లో తమకు ప్రతికూలంగా మారుతుందని గ్రహించి హనుమంతుడి భక్తుడిగా మారిపోయారని ఎద్దేవా చేశారు.

# అరుణాచల్‌లోని దోన్యీపోలో ఎయిర్‌పోర్టు సిద్ధం
## నేడు ప్రారంభించనున్న ప్రధాని



**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఈశాన్యభారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రభుత్వం 690 ఎకరాల్లో రూ.640 కోట్లతోనిర్మించిన దోన్యీపోలో ఎయిర్‌పోర్టును ప్రధాని నరేంద్రమోడీ శనివారంప్రారంభిస్తున్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌ను దేశంలోని ఇతరప్రాంతాలకు కనెక్ట్‌చేసే లక్ష్యంతోనే ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరిగింది. ఇకపై వాణిజ్యం, పర్యాటక రంగపరంగా అరుణాచల్‌ప్రదేశ్ మరింత అభివృద్ధిలోకి వస్తుందని పిఎంఒ ప్రకటించింది. అంతేకాకుండాతన లోక్‌సభా నియోజకవర్గం వారణాసిలో కాశీ తమిల్ సంగమం పేరిట నెలరోజుల పాటు జరిగే దైవ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఎలాంటి వాతావరణంలో అయినా పగటిపూట కార్యకలాపాలకు ఈ ఎయిర్‌పోర్టు అనువుగా ఉంటుందని, అరుణాచల్‌ప్రదేశ్ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగానే ఈ ఎయిర్‌పోర్టుకు పేరుపెట్టినట్లు తెలిపారు. పురాతన సాంప్రదాయం దోన్యి అంటే సూర్యుడు, పోలో అంటే చంద్రుడు అని అక్కడి భాషల్లో చెపుతారు. ఇద్దరిపేర్లతోకలిపి ఈ ఎయిర్‌పోర్టుకు దోన్యీపోలో ఎయిర్ పోర్టుగా నామకరనంచేసినట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. పునరుత్పత్తి విద్యుత్ ఆధారంగానే ఎయిర్‌పోర్టు టెర్మినల్ భవనం పనిచేస్తుంది. ఇందన ఆదా ప్రణాళికలు అమలుచేస్తున్నట్లు పిఎంఒ వివరించింది. అంతేకాకుండా 600 మెగావాట్ల కామెంగ్ హైడ్రోపవర్‌స్టేషన్‌ను కూడా ప్రధాని జాతికి అంకితచేయనున్నారు. 8450 కోట్ల వ్యయంతో ఈప్రాజెక్టునుప ఊర్తిచేసారు. పశ్చిమ కామెంగ్‌జిల్లాలో 80 కిలోమీటర్లమేర ఈ ప్రాజెక్టుపరిధిలోకి వస్తుంది. అరుణాచల్ ప్రదేశ్ ఈ ప్రాజెక్టుతో విద్యుత్ మిగులు రాష్ట్రంగా మారిపోతుంది. అంతేకాకుండా హరితవిద్యుత్‌అమలు ప్రణాళికలో దేశ లక్ష్యాలకు ఈ ప్రాజెక్టు అండగా నిలుస్తుందని పిఎంఒ వెల్లడించింది. తమిళనాడుతో పవిత్ర వారణాసి నగరానికి ఉన్న సంబంధాలను స్పష్టంచేస్తూ నెలరోజులపాటు ఈకార్యక్రమం జరుగుతుందని ఈకార్యక్రమంలోనే పరిశోధకులు, విద్యార్థులు, మేధావులు, వాణిజ్యవేత్తలు, చేతివృత్తులవారు, కళాకారులు ఈ రెండుప్రాంతాలనుంచి వచ్చి పాల్గొంటారని పిఎంఒ వివరించింది. తమిళ నాడు నుంచి 2500 మందివరకూ ప్రతి నిదులు కాశీకి వస్తారు. వీరంతా వివిధ సదస్సుల్లో పాల్గొంటారు. వివిధ పీఠాలను సందర్శించి స్థానిక ప్రజలతో ముఖాముఃఖ జరుపు తారు. చేతివృత్తులు, ఒకేజిల్లా ఒకే ఉత్పత్తి పథకం కింద రూపొందించిన ఉత్పత్తులు, పుస్తకాలు, డాక్యుమెంటరీలు, ఆహార శాలలు, కళావేదికలు పర్యాటక ప్రాంతాల వివరాలు వంటివి ఈ సదస్సుల్లో వివరిస్తారు.


# నగల దుకాణాల్లో చోరీ కేసు
## కేంద్రమంత్రికి అరెస్ట్ వారంట్ జారీ

**న్యూఢిల్లీ, నవంబరు 17:** పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దువార్‌లో 13యేళ్ల క్రితం రెండు నగల దుకాణాల్లో చోరీలకు సంబంధించి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిషిత్ ప్రమాణిక్‌పై కోర్టు అరెస్ట్ వారెంట్ జారీచేసింది. ఈ కేసు విచారణ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు చేపట్టింది. మంత్రితో పాటు మరో నిందితుడిపై కూడా నవంబరు 11న అరెస్ట్ వారెంట్ జారీఅయింది. అయితే నిషిత్ ప్రమాణిక్ న్యాయవాది దులాల్ ఘోష్ వారి తదుపరి చట్టపరమైన చర్యను వెల్లడించలేదు. కోల్‌కతా హైకోర్టు ఆదేశాల మేరకు నార్త్ 24 పరగణాస్ జిల్లాలోని ప్రత్యేక ఎంపి/ఎమ్మెల్యే కోర్టు నుంచి అలీపుర్‌దూర్ కోర్టుకు ఈ కేసును బదలీ చేసినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జహర్ మజుందార్ పిటిఐకి తెలిపారు. కాగా నిషిత్ ప్రమాణిక్ ఉత్తర బెంగాల్‌లోని బంగ్లాదేశ్ సరిహద్దుకు సమీపంలో ఉన్న దిన్హటా పట్టణంలో నివాసి. 2019లో తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికైన ఈయన 2019 ఫిబ్రవరిలో బిజెపిలో చేరారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆయనను బహిష్కరించింది. ఈ కేసులపై సంప్రదించగా, అలీపుర్దూర్ పోలీసు సూపరింటెండెంట్ వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

# 26న దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆందోళనలు
## డిసెంబరు ఒకటినుంచి 11వరకూ కిసాన్ ర్యాలీలు

**న్యూఢిల్లీ, నవంబరు 17:** కేంద్రం రైతులకుఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చేస్తున్న జాప్యానికి నిరసనంగా సంయుక్త కిసాన్‌మోర్చా ఈనెల 26వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని రాజ్‌భవన్‌ల ముందు నిరసన ప్రదర్శనలునిర్వహించాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంచిందని ఎస్కేఎం ఆరోపిస్తోంది. రైతుసంఘాల సమాఖ్యగా ఆవిర్భవించిన ఎస్కేఎం కొత్త వ్యవసాయ చట్టాలను రద్దుచేసినతర్వాత స్పష్టమైన హామీలిచ్చిందనివాటిని నెరవేర్చడంలో ఇప్పటికీ జాప్యం జరుగుతోందని ఆరోపించారు. డిసెంబరు ఎనిమిదవ తేదీ భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయిస్తామని ఎస్కేఎం ప్రకటించింది. ఈనెల 19వ తేదీ ఫతేదివస్ లేదా విజయోత్సవ దినంగా పరిగణిస్తారని, కేంద్రం ఆరోజే కొత్త వ్యవసాయ చట్టాలను రద్దుచేస్తామని ప్రకటించిందని, రైతుల నిరవధిక ఉద్యమంతోనే కేంద్రంప్రకటించినందున 19వ తేదీని విజయోత్సవదినంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమాఖ్యనేత దర్శన్‌పాల్ వెల్లడించారు. లోక్‌సభ, రాజ్యసభ ఎంపిలు, అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాల వద్దకు రైతుల ర్యాలీలునిర్వహిస్తారని, వచ్చేనెల 1నుంచి 11వ తేదీవరకూ ఈ ర్యాలీలు కొనసాగుతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తమకు లిఖితపూర్వకంగా ఇచిచన హామీలను కూడా కావాలనే పెండింగ్‌లో ఉంచిందని ప్రభుత్వ హామీ మేరకే డిసెంబరు 9వ తేదీన ఉద్యమాన్ని నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకూ కనీసమద్దతుధరపై కమిటీని ఏర్పాటు చేయడం కానీ లేదా రైతులు, రైతునేతలపై నమోదుచేసిన అక్రమకేసులనెత్తివేయడం జరగలేదని ఆయన ఆరోపించారు. కనీసమద్దతు ధరకు చట్ట బద్ధత కల్పించాలని ప్రభుత్వం అంగీకరించాలన్నారు.

# రిపబ్లికన్ల పట్టుపెరగడంతో భవిష్యత్తుపై నాన్సీపెలోసి వ్యూహాలు
### తన నిర్ణయాలను వెల్లడించనున్న ప్రతినిధులసభ స్పీకర్



**వాషింగ్టన్, నవంబరు 17:** అమెరికా చట్టసభల స్పీకర్ నాన్సీ పెలోసీ తన రాజకీయభవిష్యత్తుకు కసరత్తులు చేస్తున్నారు. ప్రతినిధులసభపై గ్రాండ్ ఓల్డ్‌పార్టీ రిపబ్లికన్లు పట్టుసాధించడం, డెమొక్రాట్లకు స్వల్పంగా ఆధిక్యత తగ్గడంతో నాన్సీ పెలోసీ మరోసారి స్పీకర్ అయ్యే అవకాశం ఉంటుందా లేక పక్కకు తప్పుకుంటారా అన్నది ఇపుడు చర్చనీయాంశం కావడంతో నాన్సీ ఇపుడు తన వ్యూహాలకు పదునుపెట్టారు. డెమొక్రాట్ నేతగా నాన్సీ పెలోసీని రిపబ్లికన్లు కొనసాగేందుకు సుముఖత వ్యక్తంచేస్తారా లేదా అన్నదే ఇపుడు తేలాల్సి ఉంది. తనభర్తపై పాశవికంగా జరిగిన దాడి తర్వాత జరిగిన మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు స్వల్ప ఆధిక్యత సాధించడంతో నాన్సీ పెలోసీ స్పీకర్ పదవి కొనసాగుతుందా లేదా అన్నది అంతుబట్టకుండా ఉంది. చట్టసభల్లో రిపబ్లికన్ల పట్టుపెరగడంతో మరో సారి నాన్సీ పెలోసీ కొనసాగుతారా లేక పక్కకువెళతారా అన్నది ఇపుడు అంతుబట్టకుండా ఉంది. ఆమె తన సన్నిహితులకు, శ్రేయోభిలాషులకు తన భవిష్యత్తుకార్యాచరణను వెల్లడించనున్నట్లు పెలోసీ ప్రతినిధి డ్రూ హ్యామ్మిల్ తెలిపారు. చట్టసభల్లో సమీకరణలు మారిన తర్వాత ఆమెకు సన్నిహితులు, బంధువులు, మద్దతుదారులనుంచి అనేక ఫోన్‌కాల్స్ వచ్చినట్లు హామ్మిల్ తెలిపారు. కాలిఫోర్నియానుంచి ఎన్నికైన డెమొక్రాట్ అభ్యర్థిగా నాన్సీ పెలోసీ అమెరికా చరిత్రలోనే చట్టసభలకు మొట్టమొదటి మహిళా స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అంతేకాకుండా డెమొక్రాట్‌పార్టీలో వచ్చేనెలలో జరిగే ఎన్నికలను సైతం ప్రభావితంచేస్తుందని నిపుణుల అంచనా. ప్రతినిధులసభలో మైనార్టీపార్టీగా నిర్వహించేపాత్రపైనా పార్టీలో చర్చజరగనున్నది. 1987లో చట్టసభకు ఎన్నికైన స్పీకర్ పెలోసీపై రిపబ్లికన్లు తరచూ చులకనచేయడం కూడా కొనసాగింది.

## 64.17 కోట్లకుపెరిగిన ప్రపంచ వైరస్ బాధితులు
## 66.20 కోట్లకు చేరుకున్న మృతులు

**జెనీవా, నవంబరు 17:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గురువారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 64.17 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.20 లక్షలమందిచనిపోయారు. మరో 35,951 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.11కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.63 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.53 లక్షలమందిచనిపోయారు. మరో 7621 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.06 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.85 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.59 లక్షలమంది చనిపోయారు. మరో 7933 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.66 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.94 లక్షలమంది చనిపోయారు. మరో 9323 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 62.36 లక్షలమంది ఇప్పటికీ మృత్యుతుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.46 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.34 లక్షలమందిచనిపోయారు. మరో 10,108 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,41,882 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 2,57,984 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,23,616 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాకేసులుంటే వారిలో 21,916 మందిచనిపోయారు.

# సావర్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలు సమర్థించను: ఉద్ధవ్



**ముంబై, నవంబరు 17:** విడి సావర్కర్ అంటే తమకు అపార గౌరవం ఉందని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే అన్నారు. అలాంటి వ్యక్తిపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సమర్థించబోనని తెలిపారు. అదే సమయంలో బిజెపిపైనా విమర్శలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడైన సావర్కర్‌కు కేంద్రం ఎందుకు భారత రత్న ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ‘భారత్ జోడోయాత్ర’ లో భాగంగా వాసిం జిల్లాలో నిర్వహించిన ఓ సభలో రాహుల్ గాంధీ సావర్కర్‌పై విమర్శలు చేశారు. భారతీయ జనతా పార్టీకీ, ఆరెస్సెస్‌కు ఆయనో చిహ్నమని పేర్కొన్నారు. అండమాన్ జైల్లో 2-3యేళ్ల పాటు ఉన్న సావర్కర్, క్షమాభిక్ష కోరుతూ బ్రిటిష్ వారికి అర్జీలు పెట్టుకున్నారని అన్నారు. సావర్కర్ గొప్ప ధైర్యసాహసాలు కలిగిన వ్యక్తి అంటూ ఆయనే వేరే పేరుతో పుస్తకాలు రాశారని పేర్కొన్నారు. బ్రిటిషర్ల నుంచి పింఛన్ తీసుకుంటూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేశారంటూ రాహుల్ విమర్శలు గుప్పించారు. దీనిపై బిజెపి మండిపడింది. చరిత్రను రాహుల్ గాంధీ వక్రీకరిస్తున్నారంటూ మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఫడణవీస్ తప్పుబట్టారు. అలాంటి వ్యక్తితో కలిసి కొందరు యాత్రల్లో పాల్గొంటున్నారని శివసేనను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. బాల్ థాక్రే ఆశయాలకు వ్యతిరేకంగా ఉద్ధవ్ పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ వ్యవహారంపై ఉద్ధవ్ థాక్రే స్పందించారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలను తప్పుబట్టారు. సావర్కర్‌పై ఆయన వ్యాఖ్యలను అంగీకరించబోనని చెప్పారు. సావర్కర్‌పై ఆయన వ్యాఖ్యలను అంగీకరించబోనని చెప్పారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 626, ఇద్దరు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,67,311

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 626 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,67,311కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,41,29,590మంది కోలుకోగా 7175 మంది దేశంలోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారు 5,30,546కు చేరినట్లు చెప్పారు.

# కువైట్‌లో ఏడుగురికి సామూహిక మరణశిక్ష

**కువైట్‌సిటీ, నవంబరు 17:** మరణశిక్షల అమలుపైప్రపంచవ్యాప్తంగా భిన్నస్వరాలు వినిపిస్తున్న తరుణంలో కొన్నిదేశాలు ఇప్పటికీ తమ చట్టాలప్రకారం వాటిని అమలుచేస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో అత్యంత అరుదుగా సంభవించే సామూహిక మరణశిక్షలను కువైట్ తాజాగా అమలుచేసింది. హత్యలతోపాటు వివిధ కేసుల్లో దోషులుగా తేలిన ఏడుగురు ఖైదీలకు కువైట్‌కేంద్ర కారాగారంలో మరణశిక్షను అమలుచేసింది. సామూహిక మరణశిక్షను విధించినవారిలోముగ్గురు కువైట్‌కు చెందిన పురుషులు. ఒక కువైట్‌మహిళ ఉన్నారు. వీరితోపాటు సిరియా, పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరుపురుషులు, ఇథియోపియాకు చెందిన మరో మహిళ ఉన్నట్లు అధికారిక మీడియా కునా వెల్లడించింది. అయితే ఏ విధానంలో వారికి మరణశిక్ష అమలుచేసారనే అంశంపై స్పష్టత రాలేదు. సాధారణంగా అక్కడ ఉరితీసే పద్ధతిని పాటిస్తారు. మరణశిక్ష పడిన దోషులను సైనికులతో కాల్చిచంపే విధాన ఒకూడా సౌదీ అమలుచేస్తోంది. కువైట్‌లోమరణదండన అరుదనే చెప్పాలి. 2017నుంచి ఇప్పటివరకూ ఒక్క మరణశిక్ష కూడా అమలుకాలేదు. ఆ ఏడాది ఒకేసారి ఏడుగురికి మరణశిక్ష పడింది. అందులో కువైట్‌లో అధికారంలో ఉన్నవారి కుటుంబసభ్యుడు కూడా ఉన్నారు. అంతకుముందు 2013లో ముగ్గురికి మరణశిక్షను అమలుచేసారు. అయితే కువైట్‌లో సామూహిక మరణ శిక్షలను అమలుచేయడాన్ని యూరోపియన్ యూనియన్ తప్పుపట్టింది. ఈ చర్యలవల్ల వీసాలేకుండా యూరోపియన్ యూనియన్‌లో పర్యటించేవారి జాబితాలో కువైట్‌పేరు కోల్పోయే ప్రమాదం ఉందని స్పష్టంచేసింది. ఈ విధానంపై యూరోపియన్ పార్లమెంట్ ఓటింగ్‌నిర్వహించే ఒకరోజు ముందే సామూహిక మరణశిక్షలు అమలుచేయడంతో యూరోపియన్ యూనియన్ ఈచర్యలపై తీవ్ర నిరసన వ్యక్తంచేసింది.

# లాసెట్ వెబ్‌ఆప్షన్లు వాయిదా?

## కాలేజీలకు ఇప్పటికీ అనుమతి ఇవ్వని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేటి(శుక్రవారం-18వ తేదీ) ప్రారంభం కావల్సిన లాసెట్ వెబ్‌ఆప్షన్ల ప్రక్రియ వాయిదా పడనుంది. రాష్ట్రంలో ఉన్న లా కాలేజీలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గురు వారం రాత్రి వరకు అనుమతి ఇవ్వలేదు. దీంతో నేటి నుంచి ప్రారంభం కావల్సిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ వాయిదా పడింది, రాష్ట్రవ్యాప్తంగా 3సంవత్సరాల లా కోర్సుతోపాటు.. 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సు, పీజీ లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన లాసెట్, పీజీ లాసెట్-2022 కౌన్సెలింగ్ ఈ నెల 2 నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. లాసెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 2 నుంచి 12 వరకు ఆన్ లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. స్పెషల్ కేటగిరీకి చెందిన వారికి ఈ నెల 14 నుంచి 16 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించారు. గురువారం అర్హత కలిగిన అభ్యర్థుల లిస్టును ప్రకటించాల్సి ఉన్నప్పటికీ.. లా కాలే జీలకు బీసీఐ అనుమతులు రాకపోవడంతో అధికారులు జాబితాను ప్రకటించలేదు. బీసీఐ రాష్ట్రంలోని లా కాలే జీలకు అనుమతులు ఇవ్వకపోవడంతో నేడు(శుక్రవారం), రేపు(శనివారం) వెబ్‌ఆప్షన్లకు ఇచ్చిన అవకాశాన్ని రద్దు చేశారు. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ వాయిదా పడటంతో సీట్ల కేటాయింపు.. తరువాత కాలేజీల్లో చేరడం ఆలస్యం కానున్న నేపథ్యంలో ముందుగా ప్రకటించినట్టు ఈ నెల 28 నుంచి ప్రారంభం కావల్సిన తరగతులు కాస్త ఆలస్యంగా ప్రారంభం కానున్నాయి. అయితే వెబ్‌ఆప్షన్లు ఎప్పటి నుంచి ప్రారంభం అవుతాయనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. వెబ్ ఆప్షన్లపై స్పష్టత వస్తే.. క్లాసుల ప్రారంభంపై కూడా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గత యేడాది 3 సంవత్సరాల లా కోర్సులో 23 కాలేజీల్లో 4,049 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 3,597 సీట్లు కన్వీనర్ కోటా సీట్లు ఉన్నాయి. 5 సంవత్సరాల ఇంటిగ్రెటేడ్ లా కోర్సులో 18 కాలేజీల్లో 1,818 సీట్లు ఉండగా.. వాటిలో 1,484 కన్వీనర్ కోటా సీట్లు. ఇక పీజీ లాకోర్సుకు సంబంధించి 15 కాలేజీల్లో 758 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 674 సీట్లు కన్వీనర్ కోటా సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# నకిలీ చేనేత వస్త్రాలు విక్రయిస్తున్న సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌పై ఇడి అధికారుల దాడి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), నవంబరు 17, ప్రభాతవార్త :** చేనేత వస్త్రాల పేరిట మోసాలకు పాల్పడుతున్న షాపింగ్‌మాల్‌పై అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్తపేటలో చోటుచేసుకుంది. నకిలీ హ్యాండ్లూమ్ వస్త్రాలు విక్రయిస్తున్నారనే ఫిర్యాదు మేరకు గురువారం కొత్తపేటలోని సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌లో హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో చేనేత కార్మికులు తయారుచేసిన చీరలు కాకుండా యంత్రాలపై తయారుచేసిన చీరలను షాపింగ్‌మాల్‌లో విక్రయిస్తున్నట్లు అధికారులు బట్టబయలు చేశారు. నకిలీ హ్యాండ్లూమ్ వస్రాలు విక్రయిస్తున్నారని సంబదిత షాప్ యజమానులపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

భారత ప్రభుత్వ చేనేత పరిరక్షణ చట్టం ప్రకారం 11 ఐటమ్స్ చేనేత వారికి రిజర్వ్ చేసినట్లు తెలిపారు. రిజర్వ్ చేసిన చేనేత వస్త్రాలంటూ మరమగ్గలపై టెక్స్ టైల్స్ ఇండస్ట్రి వారు తప్పుగా ప్రింట్ చేసి ఇటువంటి షాపింగ్‌మాల్‌ల్లో వినియోగదారులకి చేనేత వస్త్రాల పేరుతో విక్రయిస్తున్నారని వివరించారు. వినియోగదారులను మోసం చేస్తున్న ఇటువంటి షాపింగ్‌మాల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తెలంగాణ అధికారి ఎం.వెంకటేష్ తెలిపారు. మొదటిసారి జరిగినందుకు సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు. మళ్లీ ఇటువంటి పనులు చేసి వినియోగదారులను మోసం చేస్తూ విక్రయాలు చేస్తే చట్టపరమైన చర్యలలో భాగంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



ఈ తనిఖీలలో చెన్నై రిజనల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి మనోహర్, హైదరాబాద్ అసిటెంట్ డైరెక్టర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జెయరాం, హైదరాబాద్ జిల్లా హ్యాండ్లూమ్ ఏడి ఇందిరా, డెవలప్మెంట్ అధికారి సంధ్య, అసిస్టెంట్ డెవలప్మెంట్ అధికారి షకీల్, డెవలప్మెంట్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ వాహనాన్ని వాడలేను.. మీరే తీసుకోండి!

## ఇంటెలిజెన్స్ ఐజికి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** ఇంటెలిజెన్స్ అధికారులు ఇచ్చిన బుల్లెట్‌ప్రూఫ్ వాహనంపై గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ వాహనం తరచూ మరమ్మతులకు గురవుతుం దంటూ ఇటీవల అసహనం వ్యక్తం చేసినా ఆయన..తాజాగా తెలంగాణ ఇంటెలిజెన్స్ ఐజికి లేఖ రాశారు. 'నాకు కేటాయించిన వాహనం తరచూ మరమ్మ తులకు గురవుతునన్నట్లు పలుమార్లు పోలీస్‌శాఖ దృష్టికి తీసుకువచ్చినా తిరిగి అదే వాహనాన్ని కేటాయిస్తున్నారు. 2010 మోడల్‌కు చెందిన వాహనంలో అత్యవసర సమయాల్లో ఎక్కడికీ వెళ్లలేకపోతున్నాను. బుల్లెప్రూఫ్ అయినా మార్గమధ్యలోనే నిలిచిపోతుంది. ఇటీవల కొంతమంది ఎమ్మెల్యేలకు నూతన బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలు కేటాయించారు. ఆ జాబితాలో నా పేరు లేకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. తీవ్రవాదుల నుంచి నాకు ప్రాణహానీ ఉన్న విషయం పోలీసులకు తెలుసు. అయినా నా భద్రత విషయంలో అలసత్యం వహిస్తున్నారు. దీనివల్ల ఉగ్రవాదులు, సంఘ విద్రోహశక్తులు నాపై దాడి చేసేలా అవకాశం కల్పిస్తున్నారు. బుల్లెట్‌ప్రూఫ్ వాహనం మార్చలేకపోతే.. నాకు కేటాయించిన వాహనాన్ని తిరిగి తీసుకోండి. పాతవాహనాన్ని నేను వినియోగించలేను' అని రాజాసింగ్ లేఖలో పేర్కొన్నారు.

# ప్రతి నెలా మొదటి పనిదినాన సస్టెయినింగ్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

## బడి బయట ఉన్న, డ్రాపౌట్ విద్యార్థులను బడిలో చేర్చాలి

## ప్రొసీడింగ్స్ జారీ చేసిన పాఠశాల విద్య డైరెక్టర్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బడిబయట ఉన్న పిల్లలను.. అలాగే డ్రాపౌట్ అయిన పిల్లలను బళ్లో చేర్చడం కోసం పాఠశాల విద్య శాఖ చర్యలు చేపట్టింది. ఇకపై ప్రతి నెలా మొదటి పనిదినాన ఉదయం 7.30 గంటల నుంచి 9 గంటల వరకు ప్రతి పాఠశాలలోని 50 శాతం మంది ఉపాధ్యాయులు సస్టెయినింగ్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొనాలని పాఠశాల విద్య డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. చాలా కాలంగా బడికి రాని పిల్లలతోపాటు.. బడిఈడు పిల్లల్లో బడి బయట ఉన్న వారిని.. అలాగే డ్రాపౌట్ అయిన విద్యార్థులను తిరిగి బడిలో చేర్పించడం కోసం పాఠశాల విద్య శాఖ ప్రొసిడింగ్స్ జారీ చేసింది. ఇందులో భాగంగా పాఠశాలలోని 50 శాతం ఉపాధ్యాయులు ప్రతి నెలా మొదటి పనిదినాన పాఠశాల పనులకు ఇబ్బంది కలగకుండా.. ఉదయం 7.30 గంటల నుంచి 9 గంటల వరకు గ్రామంలోని డ్రాపౌట్స్, బడిబయట ఉన్న పిల్లలు, చాలాకాలంగా బడికి రాని వారి తల్లిదండ్రులను కలవాల్సి ఉంటుంది. వారికి వారి పిల్లలను తిరిగి పాఠశాలకు పంపించేలా అవగాహన కల్పించాల్సి ఉంటుంది. ఇందుకోసం పాఠశాల యాజమాన్య కమిటీలను, గ్రామ ప్రజాప్రతినిధుల సహాయం తీసుకోవాలని ప్రొసిడింగ్స్‌లో సూచించారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను జిల్లా విద్యాధికారులు(డీఈవో).. మండల విద్యాధి కారుల(ఎంఈవో)కు జారీ చేసి వాటిని తప్పకుండా అమలు చేసేలా చూడాలని పాఠశాల విద్య డైరెక్టర్ డీఈవోలను ఆదేశించారు. అలాగే ఈ నెల 19న స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల(ఎస్ఎంసీ)ను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఎంసీలను పకడ్బందీగా నిర్వహించి.. అన్ని సమస్యలపై చర్చించాలని సూచించారు.

# పాతబస్తీలో ఆటోడ్రైవర్ హత్య

**హైదరాబాద్ (చాంద్రాయణగుట్ట), నవంబరు 17, ప్రభాతవార్త:** పాతబస్తీలో ఓ ఆటోడ్రైవర్‌ను గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు కళ్లలో కారంకొట్టి కత్తులతో దారుణంగా హత్యచేసిన సంఘటన గురువారం చాంద్రాయణగుట్ట పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ కె.ఎన్.ప్రసాద్‌వర్మ తెలిపిన ప్రకారం.. పాతబస్తీ భవానీనగర్ ప్రాంతానికి చెందిన ఆటోడ్రైవర్ మహ్మద్ షాకీర్(30) ఉదయం సంతోష్‌నగర్ నుండి బండ్లగూడకు ఆటో టాటా ఏస్ ట్రాలీ ఆటోలో వెళుతుండగా గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు అతనిని వెంబడించి బాబా నగర్ ప్రాంతంలో షాకీర్ కళ్లలో కారంపోసి కత్తులతో దారుణంగా హత్యచేసి పరారయ్యారు. విషయం తెలుసుకున్న చాంద్రాయ ణగుట్ట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రక్తపు మడుగులో మృతి చెందిన షాకీర్‌ను ఉస్మానియా మార్చురీకి తరలించారు. తోటి స్నేహితులతో గొడవలు కారణం గా హత్య చేసినట్లు సమాచారం. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రాయితీ యాసంగి రైతులకు విత్తన భారం

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** విత్తనాలకు సంబంధించిన రాయితీలు లేకపోవడంతో రైతులకు తలకు మించిన భారంగా పరిణమించింది. ప్రస్తుత యాసంగి సీజనులో రాయితీలు లేక అధిక ధరలకు రైతులు విత్తనాలన కొనుగోలు చేయాల్సిన పరిస్థితి తప్పడం లేదు. ప్రధానంగా యాసంగిలో సాగు చేసే కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని అధికారులు పూర్తిగా ఎత్తివేశారు. ఇప్పటికే గత కొన్నేళ్లుగా వివిధ పంటల విత్తనాలకు సబ్సిడీని వ్యవసాయ శాఖ అమలు చేయడం లేదు. గతంలో ఆగ్రోస్ సంస్థ కార్యాలయాల ద్వారా రాయితీపై వేరుశెనగ తదితర విత్తనాలను సబ్సిడీపై రైతులకు సరఫరా చేసేవారు. దీనికి వ్యవసాయ శాఖ 33 శాతం సబ్సిడీని అమలు చేసేది. ఇందువల్ల బహిరంగ మార్కెట్‌లో కిలో విత్తనాలు 95 రూపాయలు ఉంటే సబ్సిడీ పోను రైతులు మిగిలిన 40 రూపాయలను మాత్రమే చెల్లించేవారు. అలాగే సోయాబీన్ విత్తనాలకు సైతం రాయితీని ఎత్తివేయడంతో ఆ పంటను సాగు చేయాలంటే రైతులకు పెను భారంగా తయారైంది. ఇక వచ్చే యాసంగి నుండి మరిన్ని పంటలకు సంబంధించిన విత్తనాల రాయితీని సంబంధిత అధికారులు పూర్తిగా రద్దు చేశారు. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు ఆయా పంటల విత్తనాలను కొనుగోలు చేయాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కరెన్సీనోటుపై అంబేద్కర్ ఫొటో ముద్రించే అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తా

## రాజ్యసభ సభ్యుడు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 17, ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనే కరెన్సీనోటుపై అంబేద్కర్ ఫోటో ముద్రించే అంశంపై ఇతర ఎంపిలతో కలిసి ప్రస్తావిస్తానని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఇండియన్ కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధాన సమితి (ఐసీఏపీ ఎస్ఎస్) జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరుశురామ్ ఆధ్వ ర్యంలో భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిమాండ్ చేస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం జరిగిందంది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటోను ముద్రించక పోవడం బాధాకరమని, పార్లమెంట్‌లో ఈ అంశాన్ని తానే ప్రస్తావిస్తానని అన్నారు.



ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

రాజ్యసభతో పాటు, లోకసభలో కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటో ముద్రించే అంశంపై బిల్లు ప్రవేశపెట్టాలని, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటం పెట్టాలని, ఆ మహనీయుడిని విస్మరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాల ధ్వంసాన్ని ఆపి, విగ్రహాల వద్ద ఐమాక్స్ లైట్లు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని, కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని అసెంబ్లీలో తీర్మాణం చేసి పార్లమెంట్‌కు పంపాలని డిమాండ్‌చేశారు. జేరిపోతుల పరుశురామ్ మాట్లాడుతూ కరెన్సీ నోట్లపై గణపతి, లక్ష్మీదేవి కాదు అంబేద్కర్ ఫోటో ముద్రించాలని అన్నారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ గణపతి, లక్ష్మీదేవి ఫోటోలు ముద్రించాలని లేఖలు రాయడం సిగ్గుటని, వెంటనే ఆ లేఖలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1921లో ఇంపీరియల్ బ్యాంక్ కుప్పకూలిన సందర్భంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రూపాయి పై సమస్య పరిష్కారమార్గం అనే పుస్తకం రాసి హిల్టాన్ హెంగ్ కమిషన్‌కు రాయల్ కమిషన్‌కు ఇవ్వడం వల్ల 1935 ఏప్రిల్ 1న ఆర్‌బిఐ ఏర్పడిందని అన్నారు. అంబేద్కర్ లేకుంటే ఈ దేశంలో ఆర్‌బిఐ లేదని, చరిత్ర తెలుసు కుని మాట్లాడాలని అన్నారు. ఈ కార్య క్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, సమితి ఉపాధ్యక్షుడు బొల్లిస్వామి, పోకల కిరణ్, మల్లిగారి రాజు, గరిమల్లె రాజు, బానోతు రవవి, బట్టు రామచంద్రయ్య, నత్తి మైసన్న, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బదలీల షెడ్యూల్ జారీ చేయాలి

## విద్యామంత్రి సబితకు టిఎజెఎసి వినతి

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులకు సంబంధించిన షెడ్యూల్‌ను జారీ చేయాలని టీచర్స్ అసోసియేషన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీఏజేఏసీ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీఏజేఏసీ నేతలు గురువారం విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో టీఏజేఏసీ ఛైర్మన్ మునగాల మణిపాల్‌రెడ్డి(టిటియు), సెక్రటరీ జనరల్ డి మల్లారెడ్డి(టీయూటీఎఫ్), కో ఛైర్మన్ సి జగదీష్(ఆర్‌యూపీపీటీఎస్) ఉన్నారు. వారితోపాటు జేఏసీ నాయకులు రఘునందన్‌రెడ్డి, నర్సింహులు, పొలంపెల్లి ఆదర్శన్‌రెడ్డి, రమేష్, తుమ్మ లచ్చిరాం ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్లినట్టు మణిపాల్‌రెడ్డి, జగదీష్ తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు లేవని.. 4 సంవత్సరాలుగా బదలీలు కల్పించకపోవడంతో ఉపాధ్యాయులతోపాటు సబ్జెక్టు టీచర్లు లేక విద్యార్థులు నష్ట పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వెంటనే పంచాయతీరాజ్, ప్రభుత్వ, కేజీబీవీ మరియు మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు బదలీలతోపాటు పదోన్నతుల ప్రక్రియను చేపట్టి పూర్తి చేయాలని మంత్రిని కోరారు. ప్రమోషన్లను మాన్యువల్‌గానూ, బదలీలను వెబ్ కౌన్సెలింగ్ పద్దతిలో చేపట్టి పారదర్శకంగా పూర్తి చేయాలని జేఏసీ నాయకులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. జీరో సర్వీస్ ప్రాతిపదికన బదలీలను చేపట్టడంతోపాటు.. బదలీలను 100 ఖాళీలను చూపించాలని కోరారు. 317 జీవో ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను భవిష్యత్తులో వారి సొంత జిల్లాకు వచ్చేవిధ:గా ప్రత్యేకమైన జీవోను ఇచ్చి వారికి న్యాయం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే మంజూరు చేయాలని, ఆగిపోయిన 13 జిల్లాల స్పౌజ్ అప్పీళ్లను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అంతరన జిల్లా బదలీలను చేపట్టి.. పరస్పర బదలీలకు మరోసారి అవకాశం కల్పించాలన్నారు.

ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు 10వేలకు తగ్గకుండా ఉండేవిధంగా జీవో విడుదల చేస్తూ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ముఖ్యమంత్రితో జరిగే సమావేశంలో ఈ సమస్యలపై చర్చించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి చెప్పారని జేఏసీ నేతలు తెలిపారు.

# బంగారు తెలంగాణను బతుకు లేని తెలంగాణగా మార్చారు

- ఓట్ల కోసమే బూటకపు హామీలు
- ప్రజాసంక్షేమం కోసమే పార్టీ పెట్టాం
- వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** బంగారు తెలంగాణను బతుకులేని తెలంగాణగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. గురువారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్, వంకాయగూడెం, కేశవపట్నం, మొలంగూర్ క్రాస్‌రోడ్డులో ప్రజాప్రస్థాన యాత్ర నిర్వహించారు. కేశవపట్నం గ్రామంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్‌కి ఓట్లు వేసినందుకు నరకం చూస్తున్నారని అన్నారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. వైఎస్సాఆర్ హాయాంలో పేదల కోసం 46 లక్షల పక్కా ఇండ్లు నిర్మించారని పేర్కొన్నారు. ఉద్యోగాలు లేవని ఏ ఒక్కరి చనిపోలేదని, ప్రస్తుత తెలంగాణలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. వైఎస్సార్ హాయంలో ఒక్క రైతు ఆత్మహత్య చేసుకోలేదని, కెసిఆర్ హాయాంలో 8 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోనే కనబడే కెసిఆర్ మళ్ళీ ఎన్నికలు వస్తేనే కనిపిస్తాడు అని ఎద్దేవా చేశారు. కెజి టూ పిజి ఉచిత, దళితులకు మూడు ఎకరాల భూమి లాంటి హామీలను విస్మరించారని ఆరోపించారు. తెలంగాణలో మద్యం షాపులు ఎక్కువ అయ్యాయని అన్నారు. ఇంట్లో ఇద్దరు వృద్దులు ఉంటే ఒక్కరికే ఇస్తే ఎలా అని ఆమె ప్రశ్నించారు. రైతు బంధు 5 వేలు ఇచ్చి, 40 వేలు ఇచ్చే సబ్సిడి పథకాలు బంద్ పెట్టాడని, 5 వేలు ఇస్తే కోటీశ్వరులు అవుతారా అని ప్రశ్నించారు. రైతుల సంక్షేమం కెసిఆర్‌కి పట్టదని, కౌలు రైతులను రైతులే కాదు అంటున్నారని చెప్పారు. ఎనిమిదేండ్ల టిఆర్ఎస్ పాలనలో ఏ వర్గాన్ని కూడా ఉద్దరించలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి లక్షల కోట్లు తినేశారని తెలిపారు. రాష్ట్రాన్ని పట్టపగలు పంది కొక్కుళ్ళా తినేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు కళ్ళు మూసుకున్నాయని, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రశ్నించి ఉంటే కెసిఆర్ ఆగడాలు సాగేవి కాదని అన్నారు. ప్రజల పక్షాన నిలచేందుకే పార్టీ పెట్టామన్నారు. రాజన్న రాజ్యం రావాలంటే వైఎస్సాఆర్‌టిపి అధికారంలోకి రావాలని అన్నారు.

# ఇప్పటి వరకూ 3.41 లక్షల ఎకరాల్లో యాసంగి

## అత్యధికంగా 30 శాతంతో వేరుశెనగ

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో ఇప్పటి వరకూ 3,40,790 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. యాసంగి సాధారణ విస్తీర్ణం 47,85,513 ఎకరాలు కాగా, ఇంత వరకూ 7.12 శాతం మేర సాగైనట్లు వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి తాజాగా నివేదించింది. గత ఏడాది ఇదే సమయానికి 6,11,875 ఎకరాల్లో యాసంగి సాగు జరిగింది. ఈ లెక్కన గత ఏడాది కంటే ఈసారి 2,70,000 వేల ఎకరాల్లో తక్కువగా సాగైంది. ఈ యాసంగిలో వరి, జొన్న, మొక్కజొన్న, కంది, పెసర తదితర ఆహార ధాన్యాలు 5.18 శాతం చొప్పున 2,24,306 ఎకరాల్లో సాగయ్యాయి. యాసంగిలో అన్ని పంటల కంటే శెనగలు అత్యధికంగా సాగు చేశారు. ఈ పంట 46.69 శాతం మేర 1,46,240 ఎకరాల్లో వేశారు. అయితే వరి నాట్లు కేవలం 0.14 శాతం మాత్రమే వేశారు. ఈ యాసంగిలో వరి సాధారణ విస్తీర్ణం 33,53,921 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 4,834 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. అలాగే వేరుశెనగ 91 వేల ఎకరాలు, మొక్కజొన్న 50,317 ఎకరాలు, జొన్న 7,550 ఎకరాలు, కంది 159 ఎకరాలు, పెసలు 833 ఎకరాలు, మినుములు 12,662 ఎకరాలు, సన్‌ఫ్లవర్ 905 ఎకరాలు, సోయాబీన్ 3,866 ఎకరాల్లో సాగు చేశారు. కాగా భువనగిరి, మల్కాజిగిరి, భూపాలపల్లి జిల్లాల్లో యాసంగి సాగు ఇంకా ప్రారంభం కాకపోవడం విశేషం.



# గిరిజన శాఖలో ఘనంగా జనజాతీయ గౌరవ దివస్ ఉత్సవాలు

## విశేషంగా ఆకట్టుకున్న గిరిజన వన మూలికల ప్రదర్శన

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో జన జాతీయ గౌరవ దివస్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గిరిజన పరిశోధన సంస్థచే ఏర్పాట్లు చేసిన గిరిజన వన మూలికల ప్రదర్శన సందర్శకులు ప్రధానంగా విద్యార్థినీ విద్యార్థును విశేషంగా ఆకట్టుకుంది. బుధవారం ఏర్పాటు చేసిన ఈ వనమూలికల ప్రదర్శనలో కోయలు, నాయకపోడ్, ఆంధ్‌లు తదితర గిరిజనులు పలు రకాల మూలికలు, గడ్డలు, పూతలు, గింజలు, చెక్కలు, చెట్ల రసాలు ప్రదరిశంచారు. ఆయా మూలికలు ఏయే వ్యాధులను నయం చేస్తాయనే దానిని గూర్చి నిర్వహకులు వివరించారు. పిల్ల తల్లులకు పాలు పడటం దగ్గర నుండి దగ్గు, ఉబ్బసం, బిపి, షుగర్, వాపులు మొదలైన ఎన్నో రకాల వ్యాధులు నయం అయ్యే విలువైన మూలికలు ఈ ప్రదర్శనలో చోటు చేసుకున్నాయి. అలాగే ఈ జాతీయ గౌరవ దివస్ ఉత్సవాల్లో భాగంగా గిరిజన కళారూపాలు, హస్తకళలు కూడా ప్రదర్శించారు. గోండ్, కోయ, నాయక్‌పోడ్, బంజారా పెయింటింగ్‌లు, నాయక్‌పోడ్ మాస్కులు, కోయ దారు శిల్పాలు, బంజారా ఎంబ్రాయిడరీ హస్తకళలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా బొమ్మల ఆధారంగా తెలంగాణలోని కోయ గిరిజనుల గోత్రాలు, వాటి పుట్టుక, చారిత్రక విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమాలను గిరిజన పరిశోధన సంస్థ డైరక్టర్ విట్టా సర్వేశ్వరరెడ్డి, జాయింట్ డైరక్టర్ సముజ్వల, గిరిజన మ్యూజియం సంరక్షకులు డాక్టర్ ద్యావనపల్లి సత్యన్నారాయణ నిర్వహించారు.

# సూపర్ స్టార్ కృష్ణ పేరుతో మెమోరియల్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త :** సూపర్‌స్టార్ కృష్ణ పేరు మీద హైద రాబాద్‌లో మెమోరియల్‌ను ఏర్పాటు చేయాలని కుటుంబసభ్యులు నిర్ణ యించుకున్నారు. కృష్ణ జ్ఞాపకాలను ఎప్పటికీ పదిలంగా ఉండేలా కుటుంబ సభ్యులు అంతా ఈ నిర్ణయానికి వచ్చారు. అయితే దీన్ని హైదరాబాద్‌లో ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయంపై చర్చలు జరుగుతున్నాయి. పద్మా లయా స్టూడియోస్‌లోనా, లేక ఆయన సొంత ఫామ్‌హౌస్‌లోనా, మరెక్కడైనా అనేదానిపై తర్జనభర్జనలు చేస్తున్నారు. అయితే అందరికీ అందుబాటులో ఉండేచోట ప్రధానంగా పద్మాలయా స్టూడియోస్‌లో ఏర్పాటుచేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మెమోరియల్‌లో కృష్ణ కాంస్య విగ్ర హంతోపాటు, ఆయన నటించిన 350 చిత్రాలకు సంబంధించిన వివరాలు, రీల్స్, ముఖ్యమైన ఫొటోలు, మెమోంటోలను ఇందులో ఉంచాలని ప్రాథమి కంగా నిర్ణయించుకున్నారు. వీటితోపాటు, రాజకీయ రంగంలో రాణించిన కృష్ణ జ్ఞా పకాలు, ముఖ్యసంఘటనలు, వాటి తాలూకా చిత్రాలను కూడా ఈ మెమోరియల్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అభిమానుల సందర్శనార్థం దీన్ని అందరికీ అందుబాటులో ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ మెమోరియల్ హాల్‌లో అభిమానులు ఎంతసేపు అయినా ఉండి వాటిని తిలకించే అవకాశం కల్పించాలని కుటుంబసభ్యులు భావిస్తున్నారు. కాగా ఇప్పటివరకూ ఏ సినీ హీరోకు మెమోరియల్‌ను ఏర్పాటు చేయడం జరగలేదు. నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, శోభన్‌బాబు, కృష్ణంరాజు వంటి వారికి విగ్రహాలను ఉంచడం మినహా ప్రత్యేకించి మెమోరియల్ వంటి వాటిని ఏర్పాటు చేయలేదు. టాలీవుడ్ చరిత్రలో కృష్ణ మెమోరియల్ చిరస్థాయిగా నిలిచిపోతుందని సినీవర్గాలు చెబుతున్నాయి.




# కివీస్‌తో టి20 ఓపెనర్లు వీరే

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో టి20 సిరీస్‌కు భారత్‌జట్టునుంచి సూర్యకుమార్‌యాదవ్ ఓపెనర్‌గా రానున్నాడు. ఇప్పటికే ఆగడ్డపై కాలుపెట్టిన భారత జట్టు ప్రాక్టీస్‌తో బిజీగా ఉంది. టీమిండియామూడు టి20లు, వన్డేలు ఆడుతుంది. కివీస్ టూర్‌కు భారత సీనియర్లు రోహిత్‌శర్మ, కోహ్లీ, కెఎల్‌రాహుల్‌లు వెళ్లలేదు. సిరీస్‌కు హార్థిక్ పాండ్యా, వన్డేసిరీస్‌కు శిఖర్‌ధావన్ నేతృత్వం వహిస్తున్నారు. మరోవైపు రాహుల్‌ద్రవిడ్‌కు రెస్ట్ ఇవ్వడంతో ఎన్‌సిఎ డైరెక్టర్ వివిఎస్ లక్ష్మణ్ మరో సారి హెడ్‌కోచ్‌బాధ్యతలుచేపట్టారు. తొలిసారిభారత టి20 జట్టులో యువ ఆటగాడు శుభ్‌మన్‌గిల్‌కు చోటుదక్కింది. భారత ఓపెనర్లుగా గిల్, సూర్యలు వ్యవహరిస్తారు. 18వ తేదీ వెల్లింగ్టన్‌లో తొలి మ్యాచ్ జరుగుతుంది. గిల్ వన్డేలతోపాటు ఐపిఎల్‌లో కూడా ఓపెనింగ్‌చేసిన అనుభవం ఉంది. సూర్యకూడా ఈ ఏడాది వెస్టిండీస్ సిరీస్‌లో రోహిత్‌జోడిగా బరిలోకి దిగాడు. ఓపెనర్‌గా సూర్య రాణించాడు. భారత్ టి20 జట్టుకు పాండ్యా కెప్టెన్‌గాను, రిషబ్‌పంత్ వైస్‌కెప్టెన్‌గాను ఉంటారు. ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్, దీపక్‌హుడా, సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్, సంజూశాంసన్, వాషింగ్టన్‌సుందర్, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్‌యాదవ్, హర్షల్‌పటేల్, వమ్మద్‌సిరాజ్, భువనేశ్వర్‌కుమార్, అర్షదీప్‌సింగ్, ఉమ్రాన్‌మాలిక్‌లు ఉంటారు.



# విదేశీ కోచ్‌లవల్లే టి20లో వైఫల్యం

## మాజీ క్రికెటర్ జావేద్ మియాందాద్

**ఇస్లామాబాద్:** టి20 ప్రపంచకప్ ఫైనల్‌లో పాకిస్థాన్ ఓటమిని ఆదేశ మాజీ క్రికెటర్లు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ క్రమంలో తమ జట్టుపై మాజీ ఆటగాడు జావేద్ మియాందాద్‌కీలక వ్యాఖ్యలుచేసాడు. విదేశీ కోచ్‌లను పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు నియమించడాన్ని మియాందాద్ తప్పుపట్టాడు. విదేశీ కోచ్‌లవైపు మొగ్గుచూపుతుండటంతోప్రస్తుత ఆటగాళ్ల భవిష్యత్తుపై అనిశ్చితి ఏర్పడుతుందని, ఇది మ్యాచ్‌ఫిక్సింగ్ ఘటనలకు దారితీస్తుందని ఆతడు అన్నాడు. కాగాప్రస్తుతం పాకిస్థాన్ మెంటార్‌గా ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మాత్యూ హెడెన్, బౌలింగ్‌కోచ్‌గా షాన్‌టైట్ వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ సహాయక సిబ్బందిలో భాగమైన వెరోన్ ఫిలాండర్‌గురించి జావేద్‌మాట్లాడుతూ ఆతడు వ్యంగ్యంగా స్పందించాడు. వాళ్లను ఈస్టూడియోకి తసీఉకురండి క్రికెట్‌గురించి ఎంత తెలుసో మాట్లాడాలి అని ఎద్దేవాచేసాడు. గతంలో పాకిస్థాన్‌క్రికెట్‌లో మ్యాచ్‌ఫిక్సింగ్ ఎందుకు తరచుగా జరిగిందనే అంశంపై మియాందాద్ మాటానఅలడుతూ గతంలో పాకిస్థాన్ తరపున ఆడిన క్రికెటర్లను చూడండి వాళ్లు రిటైర్మెంట్ అయ్యాక ఖాళీగా ఉండిపోయారు. నేను నాగురించి మాట్లాడటంలేదు. గతంలో నాకు చాలా ఆఫర్లు వచ్చాయి. కానీ నేనువెళ్లలేదు. చప్రస్తుత ఆటగాళ్ల సంగతి ఏంటీ వాళ్లు ఎక్కడికి వెళ్లినా రాణించలేరు. ఇది ఆటగాళ్లను ఫిక్సింగ్‌కు పాల్పడేలా ప్రేరేపిస్తోందని అన్నాడు. ప్రతి ఒక్కరూ తమ కెరీర్‌కోసం భయపడతారని పాకిస్థాన్ టివి ఇంటర్వ్యూలో మియాందాద్ వెల్లడించాడు.

# మాంచెస్టర్ యునైటెడ్ ద్రోహంచేసింది

## అర్జంటీనా ఫుట్‌బాలర్ రొనాల్డో

**దోహా:** ఖతార్ వేదికగా ఈనెల 20వ తేదీనుంచి ప్రారంభం అవుతున్న ఫిఫా వరల్డ్‌కప్ పోరుకు మొత్తం సిద్ధం అయింది. వరల్డ్‌కప్‌లో పాల్గొంటున్న జట్లన్నీ ఖతార్‌కు చేరాయి. ఎవరు విజేతగా నిలుస్తారన్నదే ఉత్కంఠగా నిలిచింది. పోర్చుగల్ ఫుట్‌బాల్‌స్టార్ క్రిస్టియానో రొనాల్డోకూడా దేశం తరపున వరల్డ్‌కప్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఇటీవలే పియర్స్‌మోర్గాన్ అనే జర్నలిస్టుతో ముచ్చటిస్తూ రొనాల్డో సంచలన వ్యాఖ్యలుచేసాడు. మాంచెస్టర్‌యునైటెడ్‌తోపాటు ఆజట్టు మేనేజర్ నాకు ద్రోహంచేసారంటూ ఆరోపించారు. ఈ విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఇంటర్వ్యూ రెండోభాగంలో రొనాల్డో చనిపోయిన తన కొడుకు గురించి తలచుకుని ఎమోషనల్ అయ్యాడు. రొనాల్డోప్రస్తుతం అర్జంటీనాకు చెందిన మోడల్ జార్జినా రోడ్రిగ్జ్‌తో సహజీవనం చేస్తున్నాడు. వీరికి 2017లోనే ఒక కుమార్తెపుట్టింది. కాగా ఈ ఏడాది ఏప్రిల్‌లో ఈజంటకు కవలలు పుట్టారు. అయితే కవలల్లో అమ్మాయి బతికితే అబ్బాయి మాత్రం చనిపోయాడు. రోనాల్డోను చాలా బాధించింది. తనకు వారసుడు పుట్టిన ఆనందం అంతలోనే ఆవిరయిందన్న బాధ రొనాల్డో వ్యక్తంచేసాడు. పురిట్లోనే తన కొడుకు చనిపోవడం నన్ను ఎంతగానో బాధించిందని ఇంటర్వ్యూలో చెప్పాడు. మానాన్న చనిపోయినరోజు ఎంత బాదపడ్డానో అదేబాధ నాకొడుకు చనిపోయినప్పుడుకూడా అనుభవించానని అన్నాడు.

# ఈముగ్గురికీ ఐపిఎల్ ఫ్రాంచైజీల చెక్!

**ముంబయి:** ఐపిఎల్ సీజన్లలో ఇప్పటివరకూ పాల్గొన్న ఈ ముగ్గురుక్రికెటర్లు రానున్న ఐపిఎల్2023లో ఆడటం కష్టమేనని క్రికెట్ ఫాన్స్ అంచనాలువేస్తున్నాయి. ఇపుడు యువ ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు ఎక్కువ ఫోకస్‌పెట్టాయి. మినీవేలానికి ముందు రిలీజైన ముగ్గురు స్టార్ ఆటగాళ్లు మళ్లీ ఐపిఎల్‌లో కనిపించడం కష్టమేనని తెలుస్తోంది. సిఎస్కేసాధించిన ఎన్నో విజయాల్లోడ్వేన్‌బ్రావో కీలకంగా ఉన్నాడు. తన స్లోబాల్స్‌తోప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెడతాడు. మినీవేలానికిముందు రిలీజ్‌చేస్తున్నట్లు సిఎస్కే వెల్లడించింది. తన కెరీర్‌లో 161 ఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడి 183 వికెట్లుతీసాడు. అయితేబ్రావోకు 39 ఏళ్లు అందుకే సిఎస్కే ఆతడిని వదిలేసింది. ఇక ఫామ్‌తో ఇబ్బందిపడుతున్న ఆసీస్ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ గతంలో కోల్‌కత్తానైట్‌రైడర్స్ తరపున ఆడి విఫలం అయ్యాడు. ఐదు మ్యాచ్‌ల్లో 86 పరుగులేచేసాడు. తొమ్మిదిజట్లకు ఆడిన ఆరోన్‌ఫించ్ కుటుంబంతో గడపాలనే ఆలోచనతో 35ఏళ్ల ఫించ్‌నిర్ణయించుకున్నాడు. అందుకే ఆతడు మళ్లీ రావడంకష్టమే. ఇక గుజరాత్ టైటాన్స్‌జట్టులో ఉన్న జేసన్‌రాయ్‌ది ఒక ప్రత్యేక స్టైల్. టైటాన్స్ ఆతడిని వదిలేసింది. వేలంలో రూ.2 కోట్లకు కొనుగోలుచేసింది. బయోబబుల్‌వల్ల కుటుంబంతో గడపలేకపోయానని, అందువల్ల కుటుంబంతో ఉంటానని చెప్పి గత ఏడాద ఇఐపిఎల్‌నుంచి తప్పుకున్నాడు. 2020లో కూడా ఇలాగే చివరిక్షణంలో ఐపిఎల్ ఆడటంలేదని ప్రకటించాడు. సాకులు చెపుతూ మూడుఐపిఎల్‌సీజన్లలో మూడు మ్యాచ్‌లే ఆడాడు. తాజాగా ఇంగ్లండ్‌జట్టుకూడా ఆతనిపై వేటువేసింది. ఆతని వయసు 32 ఏళ్లే అయినా మళ్లీ ఫామ్ అందుకుని ఐపిఎల్‌లో కూడా వచ్చే ఛాన్స్‌ఉంది. కానీ లీగ్‌నుంచి తప్పుకునే సాకులు చెపుతాడని ఫ్రాంచైజీలు ఆతడిని ఇష్టపడటంలేదు.

# ఐపిఎల్ ఫ్రాంచైజీలవద్ద రూ.167 కోట్ల పర్సువాల్యూ

## వేలంలో కొనుగోళ్లకు ఫ్రాంచైజీల కసరత్తులు




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 వేలానికిముందు ఫ్రాంచైజీలు తమకు అవసరంలేని ఆటగాళ్లను విడుదలచేసాయి. వచ్చేనెల 23వ తేదీ కేరళలోజరిగే వేలానికి ఫ్రాంచైజీలు సిద్ధం అవుతున్నాయి. దీనితో ప్రతిఫ్రాంచైజీవద్ద పర్సుమనీ పెరిగింది. సన్‌రైజర్స్‌వద్ద ఇపుడు ఏకంగా 42.25 కోట్ల నగదు ఉంది. ఆజట్టు ఇంకా 13 మందిని వేలంలో కొనుగోలుచేసుకోవచ్చు. సన్‌రైజర్స్‌వద్ద పెద్దమొత్తం ఉండటంతో బెన్‌స్టోక్స్, శామ్‌కర్రన్‌లాంటి కీలక ఆటగాళ్లను కొనుగోలుచేసేందుకు ఆజట్టు ఆసక్తిగా ఉంది. పంజాబ్‌కింగ్స్ మయాంక్ అగర్వాల్‌తోసహా మొత్తం తొమ్మిదిమందినిరిలీజ్‌చేసింది. ప్రస్తుతం సంస్థవద్ద 32.20 కోట్ల సొమ్ములున్నాయి. లక్నో సూపర్‌జెయింట్స్‌వద్ద రూ.23.25 కోట్లనగదు ఉండగా ఆఫ్రాంచైజీ పదిమంది ఆటగాళ్లను తీసుకునే వీలుంది. ముంబై ఇండియన్స్ వద్ద రూ.20.55 కోట్ల పర్స్ ఉంది. ఆఫ్రాంచైజీ తొమ్మిది మంది ఆటగాళ్లను వేలంలో కొనుగోలుచేస్తుంది. ఇక ఢిల్లీ కేపిటల్స్‌వద్ద రూ.19.45 కోట్ల పర్సుమనీ ఉంటే ట్రేడింగ్‌లో శార్దూల్‌ఠాకూర్‌ను కోల్‌కత్తాకు విక్రయించింది. ఈ ఫ్రాంచైజీ ఐదుగురిని కొనుగోలుచేయగలదని అంచనా. గుజరాత్ టైటాన్స్‌వద్ద రూ.19.25 కోట్లసొమ్ములున్నాయి. 2022 సీజన్‌లో ఛాంపియన్స్‌గా నిలిచిన ఈ ఫ్రాంచాఐజీ ఏడుగురుప్లేయర్లను వేలంలో కొనుగోలుచేస్తుందని అంచనా. రాజస్థాన్ రాయల్స్‌వద్ద రూ.13.20 కోట్ల సొమ్ములుంటే తొమ్మిది మందిని కొనుగోలుచేసే వీలుంది. రాయల్‌చాలెంజర్స్ బెంగళూరువద్ద రూ.8.75కోట్లవరకూ ఉన్న నిధులతో ఏడుగురిని కొనుగోలుచేస్తుందని అంచనాలున్నాయి. ఇక కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ట్రేడ్‌ద్వారా ముగ్గురు ఆటగాళ్లను సొంతంచేసుకున్నప్పటికీ ఆ ఫ్రాంచైజీ ఏకంగా 16 మంది ఆటగాళ్లను రిలీజ్‌చేసింది. ప్రస్తుతం ఆఫ్రాంచైజీ వద్ద రూ.7.05 కోట్లవరకూ సొమ్ములున్నాయి.

# 16 మందిని రిలీజ్ చేసిన కెకెఆర్ ఫ్రాంచైజీ

## శక్తివంతమైన టీమ్‌కోసం కసరత్తులు

**ముంబై:** ఐపిఎల్2023 వేలానికి ముందు ఫ్రాంచైజీలు అన్ని కోణాల నుంచి పరిశీలనచేసి ఆటగాళ్లను వదిలేస్తున్నాయి. కొన్ని సంస్థలయితే భారీసంఖ్యలోనే ఆటగాళ్లను వదిలేసాయి. ఫామ్‌లేమికొంత, సాకులు చెపుతూ గుడ్‌బై చెప్పేవారిని సాగనంపుతున్నాయి. అంతేకాకుండా టి20 టోర్నీలో పట్టుసాధించిన వారికి ఎక్కువప్రాధాన్యం ఇస్తున్నాయి. గతంలో భారీధరకు కొనుగోలుచేసిన వారినిసైతం వదిలేస్తున్నాయి. అదే కోవలోమినీవేలానికిముందు కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్టు ఏకంగా 16మందిని విడుదలచేసింది. భవిష్యత్తు కోసం జట్టునుసిద్ధంచేస్తున్నట్లు గత ఏడాదే సంకేతాలు పంపించింది. అదేబాటలో నడిచి కఠిన నిర్ణయం అమలుచేసింది. కెకెఆర్ తర్వాత ఎక్కువ మందిని రిలీజ్ చేసిన జట్టు ముంబయి ఇండియన్స్. వెటరన్ కీరన్ పోలార్డ్‌ను కూడా విడు దలచేసినజట్టు మొత్తంగా 13 మందిని విడుదలచేసింది. కెప్టెన్‌కేన్ విలియమ్సన్, నికోలస్ పూరన్‌సహా సన్‌రైజర్స్ జట్టు 12 మందిని వది లేసింది. పంజాబ్‌కింగ్స్, రాజస్థాన్‌రాయల్స్‌జట్లు చెరో తొమ్మిదిమంది క్రికెటర్లను వదిలేసాయి. చెన్నైజట్టులో ఎనిమిది మంది, లక్నోజట్టులో ఏడుగురు, గుజరాత్ జట్టు ఆరుగురు, ఢిల్లీకేపిటల్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుజట్టు చెరో ఐదుగురు ఆటగాళ్లను వదిలించుకున్నాయి.

# వాణిజ్యం

# ఇన్వెస్టర్లకు ఇకపై సెబి కొత్త రూల్స్

**ముంబై, నవంబరు 16:** స్టాక్ మార్కెట్లో లిస్టయిన దేశీయ కంపెనీలకు సెబి కొత్త రూల్స్ ప్రవేశపెడుతోంది. ఇందులో భాగంగా మార్కెట్ విలువ ప్రకారం టాప్-250 కంపెనీలు త్వరలో దేశంలోని ప్రధాన మీడియాలో వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. కంపెనీలకు సంబంధించి ఏదైనా పుకార్లపై సదరు సంస్థలు తప్పనిసరిగా తిరస్కరించాలి. లేదా ధృవీకరించాల్సి ఉంటుంది. సెబి లిస్టింగ్ నిబంధనల సమీక్షలో ఇటీవల ఈ ప్రతిపాదనను సూచించింది. ఆరు నెలల క్రితం జియో-ఫేస్‌బుక్ ఒప్పందంపై ఫైనాన్షియల్ టైమ్స్‌లో వార్తలు వచ్చిన తర్వాత స్పష్టత ఇవ్వనందున రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఇద్దరు కంపెనీ అధికారులపై సెబి పెనాల్టీ విధించింది. ఆ తర్వాత సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్ పెనాలీపై స్టే విధించింది. ఇన్వెస్టర్లకు లిస్టెడ్ కంపెనీలు మీడియా వార్తలపై ధృవీకరణ అవసరాన్ని సెబి నొక్కి చెబుతోంది. టాప్ 250 కంపెనీలకు ఈ కొత్త అవసరాలు కాకుండా, మరిన్ని ఇతర మార్పులను ప్రతిపాదించింది. ఇది కంపెనీల మెటీరియల్ ఈవెంట్‌లను బహిర్గతం చేయడాన్ని నిర్ణయిస్తుంది. అయితే వీటికి టర్నోవర్, నికర విలువ, పన్ను తర్వాత లాభనష్టాల కలయికను బెంచ్‌మార్క్‌గా పరిగణించవచ్చని తెలుస్తోంది. సెబి ప్రకారం మెటీరియలిటీ పాలసీ పరిధిని కూడా విస్తరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం కంపెనీలు మెటీరియల్ ఈవెంట్‌లను 24 గంటల్లోగా వెల్లడించాలి. అయితే ప్రస్తుత డిజిటల్ యుగంలో వేగంగా సమాచారం అందించాల్సిన అవసరం ఉన్నందున ఈ కాలాన్ని 12 గంటలకు తగ్గించాలని సెబి పేర్కొంది. బోర్డు సమావేశాల సమాచారానికి దీనిని 30 నిమిషాలుగా ఉండాలని ప్రతిపాదించింది. ఇలా రేటింగ్స్, ఓటింగ్ హక్కులకు సంబంధించిన అన్ని మార్పులను కంపెనీలు ఎప్పటికప్పుడు వెల్లడించాల్సి ఉంటుంది. దీనిపై నవంబరు 27లోగా తమ అభిప్రాయాన్ని సమర్పించాలని రెగ్యులేటర్ వాటాదారులను రెగ్యులేటరీ, చట్టబద్ధమైన, ఎన్‌ఫోర్స్‌మెంట్ లేదా న్యాయపరమైన అధికారం ద్వారా ఆర్డర్‌లు లేదా చర్యలను తప్పక వెల్లడించాలని కంపెనీలకు మార్గదర్శకాలు నిర్దేశించబడతాయి. కొన్ని కమ్యూనికేషన్ల గోప్యస్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని మార్గదర్శకాలురూపొందించబడతాయని సెబి పేర్కొంది.



# ఉద్యోగుల తొలగింపు లేదు..

**ముంబై, నవంబరు 16:** ఇటీవలి కాలంలో ఐటి ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. ఎప్పుడు ఉద్యోగాలు పోతాయో తెలియని పరిస్థితుల్లో వారు కాలం గడుపుతున్నారు. జీతాల పెంపు పక్కన పెడితే, అసలు కంపెనీలు వేరియబుల్ పే పూర్తిగా చెల్లిస్తాయా లేదా అనే అనుమానాలు సైతం పెరిగాయి. ఇలాంటి సందర్భంలో భారత ఐటి ఐటి కంపెనీ గుడ్ న్యూస్ చెప్పింది. ప్రస్తుతం సంక్షోభంలో భారత ఐటి మార్కెట్ ఉంది. ఈ క్రమంలో దేశంలోని రెండు ప్రముఖ ఐటి కంపెనీలైన ఎల్అండ్‌టి ఇన్ఫోటెక్, మైండ్‌ట్రీ తమ విలీనాన్ని కొద్ది రోజుల క్రితమే అధికారికంగా ప్రకటించాయి. కంపెనీల విలీనంతో మెరుగైన సేవలు అందించవచ్చని తెలుస్తోంది అయితన రెండు కంపెనీల విలీనంతో వీటి ఉద్యోగుల పరిస్థితి ఏమిటనే ఆందోళనలు కూడా తలెత్తుతున్నాయి. ఎప్పుడైనా కొత్త కంపెనీల కొనుగోలు సమయంలో ఉద్యోగులపై ప్రభావం ఉంటుంది. కొన్ని కంపెనీలు ఉన్న ఉద్యోగులను తొలగిస్తుంటాయి. ఇటీవల ట్విట్టర్ విషయంలోనూ ఇదే జరిగింది. ఈ నేపథ్యంలోనే ఎల్అండ్‌టి గ్రూప్ మైండ్‌ట్రీని పూర్తిగా అనుసంధానం చేసింది. సెబీకి అందించిన వివరాల ప్రకారం, కంపెనీలో మొత్తం 90వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇకపై వీరందరూఏ కలిసి పనిచేయనున్నారు. కంపెనీలు ప్రస్తుతం 750 కంటే ఎక్కువ క్లయింట్‌లకు సేవలు అందిస్తోంది. ఈ విజయవంతమైన విలీనం తర్వాత మార్కెట్ విలువ ప్రకారం కంపెనీ దేశంలోనే 5వ అతిపెద్ద ఐసీ సేవల కంపెనీగా అవతరించనుంది. ఆదాయంపరంగా కంపెనీ ఆరో అతిపెద్ద కంపెనీగా మారనుంది. కస్టమర్‌లకు అనుకూలంగా మా సేవలను గతంలో కంటే వేగంగా పూర్తి చేయడానికి మేము కలిసి పనిచేస్తామని ఎల్‌టిమైండ్‌ట్రీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేబాషిస్ ఛటర్జీ మీడియాకు వెల్లడించారు. మీడియా ఇంటర్వ్యూలో ఉద్యోగుల తొలగింపు అడిగిన ప్రశ్నకు ఛటర్జీ బదులిచ్చారు. విలీనం తర్వాత ఉద్యోగులను తొలగించే ఉద్దేశం లేదని వెల్లడించారు.

# విడిపోతున్న హిందుజా బ్రదర్స్

**లండన్, నవంబరు 16:** బ్రిటన్‌లోని అత్యంత ధనిక కుటుంబం హిందుజా కుటుంబంలో చీలికలు రాబోతున్నాయి. 108 యేళ్ల హిందుజా గ్రూప్ ఆస్తుల విలువ 14 బిలియన్ డాలర్లు. సోదరుల మధ్య చాలా కాలంగా వివాదం నడుస్తోంది. 86 యేళ్ల శ్రీచంద్ హిందుజా తరపు న్యాయవాదులు ఇటీవల లండన్ కోర్టులో మాట్లాడుతూ 2014 ఒప్పందాన్ని రద్దు చేసేందుకు కుటుంబం అంగీకరించిందని తెలిపారు. నవంబర్‌లో కుటుంబాల మధ్య విభజన జరగకపోతే, ఈ విషయం మరోసారి కోర్టుకు చేరుకుంటుంది. వీటిలో డజన్ల కొద్దీ వ్యాపారాలు ఉండగా, మన దేశంలో వ్యాపారం నిర్వహిస్తున్న ఇండస్ ఇండ్ బ్యాంకు కూడా ఒకటి. 2014 జులై2న కుదిరిన ఒప్పందమే హిందుజా కుటుంబం మధ్య చిచ్చుకు మూలంగా ఉంది. కుటుంబానికి చెందిన ప్రతిదీ అందరికీ చెందినదే. 2014 ఒప్పందంపై వివాదం 2019 నుంచి కొనసాగుతోంది. బ్రిటన్‌లోనే కాదు యూరప్‌లోని పలు దేశాల్లో హిందుజా బ్రదర్స్ మధ్య న్యాయపోరాటం జరుగుతోంది. దీంతో కుటుంబానికి నష్టం వాటిల్లుతోంది. స్విట్జర్లాండ్‌లో ఉన్న ఎస్‌పి హిందుజా బ్యాంకు విషయంలో తలెత్తిన వివాదం వల్ల గొడవ మొదలైంది. కుటుంబంలోని ఇతర సభ్యులు కూడా ఈ బ్యాంకుపై తమ నియంత్రణను కోరుకున్నారు. ట్రక్కుల తయారీ నుంచి బ్యాంకింగ్, కెమికల్స్, పవర్, మీడియా, హెల్త్‌కేర్ వరకు హిందుజా గ్రూప్ వ్యాపారాలు 1914 స్థాపించబడి విస్తరించారు. గ్రూప్ కంపెనీలో ఆటో మేజర్ అశోక్ లేలాండ్, ఇండస్ ఇండ్ బ్యాంకు కూడా ఉన్నాయి. మొత్తం 14 బిలియన్ డాలర్ల సంపదతో హిందుజా ఫ్యామిలీ బ్రిటన్‌లో అత్యంత సంపన్న కుటుంబంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా 38 దేశాల్లో 1.5లక్షల కంటే ఎక్కువ మంది ఉద్యోగులున్నారు. హిందుజా గ్రూప్‌లో ప్రతి సోదరుడికి వేర్వేరు వ్యాపారబాధ్యతలు ఉంటాయి. శ్రీచంద్ హిందుజా గ్రూప్ మొత్తానికి ఛైర్మన్. భారత దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన ఇండస్ ఇండ్ బ్యాంకును ప్రారంభించింది ఆయనే. ఈ బృందానికి గోపీచంద్ హిందుజా కో-ఛైర్మన్. హిందుజా ఆటోమోటివ్ లిమిటెడ్, యుకెఛైర్మన్‌గా కూడా ఉన్నారు. మూడవ సోదరుడు ప్రకాష్ ప్రస్తుతం యూరప్‌లోని హిందుజా గ్రూప్‌కు ఛైర్మన్‌గా ఉండగా, అశోక్ భారత దేశంలోని హిందుజా గ్రూప్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు.



శ్రీచంద్, గోపీచంద్ లండన్‌లో నివసిస్తున్నారు. ప్రకాష్ మొనాకోలో నివసిస్తున్నారు. అశోక్ భారత్‌లో నివసిస్తున్నారు. ఫోర్బ్స్ రియల్ టైమ్ నెట్‌వర్త్ ప్రకారం, ప్రపంచంలోని అత్యంత సంపన్నుల జాబితాలో హిందుజా సోదరులు 110వ స్థానంలో ఉన్నారు.


# ఓయో ఐపిఒపై హోటల్స్ సంఘం ఫిర్యాదులు

**ముంబై, నవంబరు 16:** ప్రముఖ హోటల్ అగ్రిగేటర్ ఓయో ఐపిఒకు అనుమతివ్వొద్దని హోటల్స్ సంఘం సెబీని కోరింది. అనైతిక వ్యాపార పద్ధతులకు పాల్పడుతున్నందుకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఓయోకు జరిమానా విధించిన విషయాన్ని గుర్తుచేసింది. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌హెచ్‌ఆర్ఎఐ) సెబీకి లేఖ రాసింది. ఈ ఆరోపణలను ఓయో తోసిపుచ్చింది. అనైతిక వ్యాపార పద్ధతులు అవలంబిస్తున్నాయంటూ ఓయో, మేక్ మై ట్రిప్, గోఇబిబో, సంస్థకు సిసిఐ ఈ యేడాది అక్టోబర్‌లో సిసిఐ రూ.392 కోట్ల పెనాల్టీ విధించిన విషయం విదితమే. ఈ అంశాన్ని ఉదహరిస్తూ ఎఫ్‌హెచ్‌ఆర్ఎఐ సెబీకి లేఖ రాసింది. ఓయో పోటీని అణచివేసే పద్ధతులు, అనైతిక వ్యాపారాలకు పాల్పడుతోందని లేఖలో పేర్కొంది. దీని వల్ల చిన్న హోటళ్లు ఆ పోటీని తట్టుకోలేక చితికి పోతున్నాయని పేర్కొంది. కాబట్టి ఓయో ఐపిఒకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వొద్దని సెబీకి విజ్ఞప్తిచేసింది. బడ్జెట్ సెగ్మెంట్‌హోటళ్లు అంతమైపోవడానికి ఓయోదేబాధ్యత అని, దేశీయ ఆతిథ్యరంగానికి ఇది ఎంతమాత్రం మంచిదికాదని పేర్కొంది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఆరంభ నష్టాల నుంచి కోలుకున్న సూచీలు రికార్డుస్థాయిల వద్ద ముగిసాయి. ఒక దశలో సెన్సెక్స్ 62 వేల మార్కును అధిగమించింది.




చివరికి సెన్సెక్స్ 108 పాయింట్లు పుంజుకుని 61,980 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 6పాయింట్ల లాభంతో 18,409 పాయింట్ల వద్ద నిలిచింది. దాదాపు అన్ని రంగాల షేర్లలోనూ కొనుగోళ్లు కనిపించాయి. ముఖ్యంగా బ్యాంకింగ్ షేర్ల లాభాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. అటు మెటల్ రంగ షేర్లు నష్టపోయాయి. కోటక్ మహీంద్రా బ్యాంకు, కోల్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభపడ్డాయి. మరోవైపు అపోలో హాస్పిటల్స్, అదానీపోర్ట్స్, హిండాల్కో, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్ సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 81.30 రూపాయల వద్ద స్థిరపడింది.

# మేదాంతా లిస్టింగ్ అదుర్స్




**ముంబై, నవంబరు 16:** మేదాంతా బ్రాండ్ పేరుతో హాస్పిటల్స్ చైన్ నిర్వహిస్తున్న గ్రోబల్ హెల్త్ ఐపిఒ బుధవారం స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యింది. తొలిరోజు స్టాక్ ప్రీమియంకు లిస్ట్ అయ్యింది. బిఎస్ఇలో 18.50శాతం ప్రీమియంతో రూ.398.15 వద్ద లిస్ట్ అవగా, ఎన్ఎస్ఇలో 19.35శాతం ప్రీమియంతో రూ.401 ధర వద్ద లిస్టయింది. ఐపిఒలో పాల్గొన్న ఇన్వెస్టర్లకు తొలిరోజే మంచి లాభాలు అందాయి. గ్లోబల్ హెల్త్ ఐపిఒ దాదాపు 10 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఐపిఒ సమయలో ప్రైస్ బ్యాంక్ రూ.319-336గా కంపెనీ నిర్ణయిం చింది. అయితే ఈ హాస్పిటల్ చైన్ స్టాక్ మంచి లిస్టింగ్ గెయిన్స్ ఇన్వెస్టర్లకు అందించింది. కంపెనీ ఐపిఒ ద్వారా ఇన్వెస్టర్లకు 4.67 కోట్ల షేర్లను ఆఫర్ చేయగా, 44.79 కోట్ల షేర్లకు బిడ్లు వచ్చాయి. గ్లోబల్ హెల్త్ ఐపిఒలో రూ.500 కోట్ల ఫ్రెష్‌ఇష్యూ ఉండగా, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో 50,761,000 షేర్లను ఇన్వెస్టర్లకు అందుబాటులో ఉంచింది. కంపెనీ దీని ద్వారా వచ్చిన మొత్తాన్ని రుణాల చెల్లింపులు, అభివృద్ధికి వినియోగించనుంది. గ్లోబల్ హెల్త్ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి 662 కోట్ల రూపాయలను సమీకరించింది. కంపెనీ ఐపిఒలో సింగపూర్ ప్రభుత్వం, నోమురా, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్, ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్, యాక్సిస్ బ్యాంక్ మ్యూచువల్ ఫండ్, హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్ కోటక్ మ్యూచువల్ ఫండ్, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు యాంకర్ ఇన్వెస్టర్ల జాబితాలో ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.